


# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

సంపుటి 17 | సంచిక 242

బుధవారం | 31 జూలై 2024 | విజయవాడ | పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


ఆనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - శిశిర ఋతువు, ఆషాఢమాసం బహుళ ఏకాదశి సా.5.21, రోహిణి మ.12.37, వర్జ్యం ఉ.6.25 తిరిగి సా.6.08 నుంచి 7.42 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం మ.11.39 నుంచి 12.31 వరకు

## ట్రైకార్, జిసిసి, ఐటిడిఎ లు
# మరింత యాక్టివేట్

- గిరిజన ప్రాంతాల్లో రానున్న రోజుల్లో డోలీ మోతలు
- గిరిజన మహిళల సౌకర్యం కోసం మళ్లీ గర్భిణీ వసతి గృహాలు
- వైసీపీ ప్రభుత్వ హయాంలో గిరిజన పథకాలు నిర్వీర్యం
- గిరిజన సంక్షేమ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష

*గిరిజన సంక్షేమ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం నాడు సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. గిరిజన ప్రజలకు విద్యా పథకాలు, వైద్యం, సంక్షేమ పథకాలు అందించడంలో నేడు ఉన్న పరిస్థితులపై సమీక్ష చేపట్టారు. 2014 నుంచి 2019 మధ్య అమల్లో ఉన్న పథకాలను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఈ సందర్భంగా సీఎంకు అధికారులు తెలియజేశారు. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో రానున్న రోజుల్లో డోలీ మోతలు కనిపించకూడదు అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు.*




2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# వల్లకాడుగా వయనాడ్



6 లో

- నిన్న రాత్రికి 123కి చేరిన మృతుల సంఖ్య, 600 మంది గల్లంతు
- ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్ సాయంతో రెస్క్యూ ఆపరేషన్
- భారీ వర్షంతో సహాయక చర్యలకు అంతరాయం
- రెండు రోజులు సంతాప దినాలుగా ప్రకటించిన ప్రభుత్వం

కేరళలో భారీ వర్షాలు విలయాన్ని సృష్టించాయి. ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడడంతో వంద మందికిపైగా విగతజీవులుగా మారగా.. వందలమంది శిథిలాల్లో చిక్కుకుపోయారు. మరికొంత మంది ఆచూకీ లేకుండా పోయింది. 600మందికి పైగా గల్లంతు కావడానికి తోడు శిథిలాల కింద ఉన్న వారి ఆర్తనాదాలతో ఆ ప్రాంతమంతా మరుభూమిలా మారింది. సైన్యం, ఎన్డీఆర్ ఎఫ్ దళాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టగా.. ఎడ తెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలు సహాయక చర్యలకు అంతరాయం కలిగిస్తోంది.

## అడవులు, వన్యప్రాణులపై..
# పవన్ కళ్యాణ్ ఫోకస్

- అక్రమ రవాణాపై ఉక్కుపాదం
- ఉద్యోగులపై దాడి చేస్తే కఠిన చర్యలు
- ఉన్నతాధికారులకు పవన్ ఆదేశాలు



2 లో

రాష్ట్రంలో వన్య ప్రాణులను, జంతువులను వేటాడి, అక్రమ రవాణా చేసేవారిపై ఉపేక్షించవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ, అటవీ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అటవీ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. పల్నాడు జిల్లాలోని విజయపురి సౌత్ రేంజ్ అటవీ పరిధిలో వన్య ప్రాణి అలుగు (పంగోలియన్)ను వేటాడి అక్రమ రవాణా చేసే ముఠాను అదుపులోకి తీసుకొనేటప్పుడు అటవీ శాఖ ఉద్యోగులపై దాడి ఘటనపై మంగళవారం ఉదయం ఆరా తీశారు.

## అంతా ఇంతే!




ఇదంతా 'నకిలీ'లు వైసీపీ పనే అనుకుంటా సార్

## సర్వే రాళ్లు కావవి
# సమాధి రాళ్లు

ఏపీ రాజకీయాల్లో చిత్రమైన వ్యవహారాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఒకవైపు పాలన సాగిస్తూనే మరోవైపు విపక్షం వైసీపీని కట్టడి చేసే విధంగా కూటమి ప్రభుత్వ నేతలు వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం జగన్ ఓడిపోయి.. ప్రతిపక్షంలో ఉన్నా.. ఆయనకు ప్రజల నుంచి వచ్చిన 37.86 శాతం(సభలో చంద్రబాబు చెప్పిన లెక్క) ఓట్లు మాత్రం రాజకీయంగా చర్చకు వస్తోంది. దీంతో ప్రజల్లో సానుభూతిని తగ్గించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.ఈ క్రమంలో ఇప్పటికే విడుదల చేసిన శ్వేతపత్రాల ద్వారా వైసీపీ విధ్వంస పాలన అంటూ.. ప్రచారం చేస్తున్నారు.



2 లో

## ఆరోగ్యశ్రీ లేనట్టేనా?



2 లో

- బకాయిలు ఎందుకు చెల్లించడం లేదు
- ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసే యోచనలో కూటమి ప్రభుత్వం
- షర్మిల విమర్శలు

ప్రజల ఆరోగ్యం పట్ల కూటమి ప్రభుత్వానికి శ్రద్ధ లేదా అని పీసీసీ చీఫ్ షర్మిలా రెడ్డి సందేహం వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ అమలుపై కేంద్రమంత్రి పెమ్మసాని (తెలుగుదేశం పార్టీ) చేసిన వాఖ్యలు తనకు అనుమానాలు కలిగిస్తున్నాయని ఒక ప్రకటనలో తెలిపారు.

# గంజాయిపై ఉక్కుపాదమే



2 లో

- గంజాయిని వ్యాపారంగా మార్చుకున్న నేతలపై దృష్టి
- హెూంమంత్రి అనిత సంచలన వ్యాఖ్యలు
- గంజాయి సాగును అరికట్టేందుకు నార్కొటిక్ టాస్క్‌ఫోర్స్
- గంజాయి గురించి చెబితే రివార్డ్ ఇస్తామన్న సర్కార్

# పవన్‌తో యూఎస్ కాన్సుల్ జనరల్ భేటీ

- అమెరికా అభివృద్ధిలో తెలుగు ప్రజల పాత్రపై ప్రశంసలు
- పెట్టుబడులకు, అభివృద్ధి ప్రాజెక్టులపై నివేదించిన పవన్
- రాష్ట్రంలో రాజకీయ స్థిరత్వంతో కూడిన ప్రభుత్వ పాలన



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ను అమెరికానల్ కాన్సులేట్ జనరల్ మర్యాదపూర్వకంగా కలిశారు. అమెరికా అభివృాద్ధిలో తెలుగు ప్రజల పాత్ర, సులభతరమైన వీసా విధానం, ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల గురించి ఈ సమావేశంలో చర్చించారని జనసేన పార్టీ తెలిపింది.
ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులకు, అభివృాద్ధి ప్రాజెక్టులు చేపట్టేందుకు ఉన్న అవకాశాలను వారికి వివరించారు. రాష్ట్రంలో రాజకీయ స్థిరత్వంతో కూడిన ప్రభుత్వ పాలన ఉందని, పెట్టుబడులను ప్రోత్సహించే సానుకూల దృాఎక్పథం తమ ప్రభుత్వంలో ఉందని పవన్ కల్యాణ్ యూఎస్ కాన్సుల్ జనరల్ దృాఎష్టికి తీసుకెళ్లినట్లుగా తెలుస్తోంది. మారుతున్న సాంకేతికతను అందివృచ్చుకునే నైపుణ్యం కలిగిన యువత రాష్ట్రంలో ఉన్నారని తెలిపారు. వారి ప్రతిభకు తగిన అవకాశాలు అందించడంలోనూ, ఉన్నత విద్యకు అమెరికా వెళ్ళేవారికీ తగిన సహకారం, మార్గనిర్దేశనం అందించాలని వారిని పవన్ కళ్యాణ్ కోరినట్లుగా తెలుస్తోంది. ఈ మేరకు వారు సానుకూలంగా స్పందించారు.
ఈ సమావేశంలో యూ.ఎస్. కాన్సల్ పొలిటికల్, ఎకనామిక్స్ విభాగం చీఫ్ ఫ్రాంక్ టాలుటో, ఆ విభాగం ప్రతినిధులు శ్రీమాలి కారే, సిబప్రసాద్ త్రిపాఠి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెన్నిఫర్ లార్సన్ టీమ్ను సత్కరించారు పవన్. పవన్కు అభినందనలు తెలియచేసి.. జ్ఞాపిక అందచేశారు యూఎస్ కాన్సల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ .
ఏదైనా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడితే.. ఆ ప్రభుత్వంలోని కీలక వ్యక్తుల్ని వివిద దేశాల కాన్సులేట్ జనరల్ ఉన్నతాధికారులు కలుస్తూ ఉంటారు. ఈ క్రమంలో గతంలో పలువురు ఇతర దేశాల కాన్సుల్ జనరళ్లు కూడా పవన్ కల్యాణ్ను మర్యాదపూర్వకంగా కలిశారు.



## ట్రైకార్, జిసిసి, ఐటిడిఎలు
# మరింత యాక్టివేట్

- గిరిజన ప్రాంతాల్లో రానున్న రోజుల్లో డోలీ మోతలు
- గిరిజన మహిళల సౌకర్యం కోసం మళ్లీ గర్భిణీ వసతి గృహాలు
- వైసీపీ ప్రభుత్వ హయాంలో గిరిజన పథకాలు నిర్వీర్యం
- గిరిజన సంక్షేమ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి .... గిరిజన సంక్షేమ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం నాడు సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. గిరిజన ప్రజలకు విద్యా పథకాలు, వైద్యం, సంక్షేమ పథకాలు అందించడంలో నేడు ఉన్న పరిస్థితులపై సమీక్ష చేపట్టారు. 2014 నుంచి 2019 మధ్య అమల్లో ఉన్న పథకాలను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఈ సందర్భంగా సీఎంకు అధికారులు తెలియజేశారు.
రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో రానున్న రోజుల్లో డోలీ మోతలు కనిపించకూడదు అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ వ్యవస్థల విధ్వంసంతో గిరిజన ప్రజల జీవన ప్రమాణాలు దారుణంగా పడిపోయాయని ముఖ్యమంత్రి అన్నారు. అవసరమైన మౌళిక వసతులు కల్పించడం ద్వారా, ఫీడర్ అంబులెన్స్ లను తిరిగి ప్రవేశ పెట్టడం ద్వారా రానున్న రోజుల్లో గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతలు లేకుండా చూడాలని అన్నారు. అలాగే నెలలు నిండిన గర్భిణీల కోసం గతంలో తెలుగు దేశం ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన గర్భిణీ వసతి గృాహాలు మళ్లీ ప్రారంభించాలన్నారు. తద్వారా గిరిజన మహిళలకు మేలు జరుగుతుందని చంద్రబాబు చెప్పారు.గిరిజన సంక్షేమ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈమేరకు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. 2014 నుంచి 2019 మధ్య అమల్లో ఉన్న పథకాలను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని సియం చంద్రబాబు అభిప్రాయపడ్డారు.గిరిజన విద్యార్థుల కోసం తెచ్చిన ఎన్టీఆర్ విద్యోన్నతి,అంబేద్కర్ ఓవర్ సీస్ విద్యానిధి,బెస్ట్ అవెయిలబుల్ స్కూల్స్ పథకాలను నిర్వీర్యం చేశారని అన్నారు. అలాగే గిరిజనులకు వైద్యం కోసం తెచ్చిన ఫీడర్ అంబులెన్స్ లను కూడా లేకుండా చేశారని పేర్కొన్నారు. అరకు కాఫీ అమ్మకాలు, మార్కెటింగ్ పై సిఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాడు అరకు కాఫీ ని ప్రమోట్ చేసేందుకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చామని, కానీ తరువాత వచ్చిన ప్రభుత్వం అరకు కాఫీతో పాటు, గిరిజన ఉత్పత్తుల అమ్మకాలపై దృాఎష్టి పెట్టలేదని అన్నారు. ఈవిషయంలో సమగ్రమైన మార్పులు రావాలని గిరిజన ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ ఉందని.....దాన్ని ఉపయోగించుకుంటే గిరిజనుల జీవితాల్లో మార్పులు తేవచ్చు అని సిఎం అన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఎంతో సారవంతమైన భూములు ఉన్నాయని ఆ ప్రాంతాల్లో పకృా ఎతి సేద్యాన్ని ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. తేనె, హార్టికల్చర్, కాఫీని ప్రొత్సహిస్తే మంచి ఫలితాలు వస్తాయి అని అన్నారు. గంజాయి అనేది గిరిజన ప్రాంతాల్లో ఎక్కడా కనిపించకుండా చూడాలని సిఎం అధికారులను ఆదేశించారు. ట్రైకార్, జిసిసి, ఐటిడిఎలు పూర్తిగా యాక్టివేట్ కావాలని సిఎం అన్నారు. ఈ సంస్థల కార్యకలాపాల వేగం పెంచాలని సూచించారు. వచ్చే నెలలో జరిగే అంతర్జాతీయ గిరిజన దినోత్సవం ఘనంగా నిర్వహించాని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. కేంద్రం గిరిజనుల కోసం అమలు చేసే పథకాల పై కసరత్తు చేసి....రాష్ట్రానికి నిధులు సాధించే ప్రణాళికలతో రావాలని అధికారులను సిఎం ఆదేశించారు. గిరిజనులు సాగుచేస్తున్న భూములు, ఆయా పంటలకు వస్తున్న ఆదాయం, అలాగే గిరిజన ఉత్పత్తుల, ఇతర పనుల ద్వారా తలసరి ఆదాయంపై సమగ్ర వివరాలతో రావాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇప్పటికే పలు శాఖలపై శ్వేతపత్రాలు కూడా విడుదల చేశారు. ఏపీకి సాయం చేసే అంశంపై రెండు దఫాలుగా ఢిల్లీ వెళ్లి అక్కడి పెద్దలతో చర్చలు జరిపారు. ఆ చర్చల ఫలితమే కేంద్ర బడ్జెట్లో ఏపీకి నిధులు కేటాయించడం.ఏపీ అభివృాద్ధికి సాయం చేస్తామంటూ కేంద్రం ప్రకటించడం పట్ల చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఏపీకి పరిశ్రమలు వస్తే అనేక మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని... పరిశ్రమల రాకకోసం ముఖ్యమంత్రి శ్రమిస్తున్నారు. అలాగే అన్ని శాఖలపై సమీక్షలు జరుపుతున్నారు. ఆయా శాఖలలో ఉన్న లోపాలు, వైసీపీ చేసిన దారుణాలపై అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు. తాజాగా గిరిజన శాఖపై సీఎం సమీక్ష జరిపారు.

## అడవులు, వన్యప్రాణులపై..
# పవన్ కళ్యాణ్ ఫోకస్



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో వన్య ప్రాణులను, జంతువులను వేటాడి, అక్రమ రవాణా చేసేవారిపై ఉపేక్షించవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ, అటవీ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అటవీ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. పల్నాడు జిల్లాలోని విజయపురి సౌత్ రేంజ్ అటవీ పరిధిలో వన్య ప్రాణి అలుగు (పంగోలియన్)ను వేటాడి అక్రమ రవాణా చేసే ముఠాను అదువులోకి తీసుకొనేటప్పుడు అటవీ శాఖ ఉద్యోగులపై దాడి ఘటనపై మంగళవారం ఉదయం ఆరా తీశారు. వన్య ప్రాణులను, అటవీ సంపదకు నష్టం కలిగించినా, అక్రమ రవాణా చేసినా, ఉద్యోగులపై దాడులు చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సోమవారం అరణ్య భవన్ లో నిర్వహించిన గ్లోబల్ టైగర్ డే కార్యక్రమంలో తను చదువుకొనే రోజుల్లో ఒంగోలులో అలుగును కొందరు వ్యక్తులు కొట్టి చంపడం జరిగిందనే విషయాన్ని ప్రస్తావించానని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ గారు మరోసారి ప్రస్తావించారు.
విజయపురి సౌత్ అధికారులపై దాడి ఘటనపై పల్నాడు జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోన్లో మాట్లాడారు. ఘటన పూర్వాపరాలను తెలుసుకున్నారు. ఉద్యోగులపై దాడి చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అటవీ ప్రాంత పరిసరాల్లోని ప్రజలకు అటవీ, వన్యప్రాణి సంరక్షణ చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు.

# గంజాయిపై ఉక్కుపాదమే..

- గంజాయిని వ్యాపారంగా మార్చుకున్న నేతలపై దృష్టి
- హోంమంత్రి అనిత సంచలన వ్యాఖ్యలు
- గంజాయి సాగును అరికట్టేందుకు నార్కొటిక్ టాస్క్‌ఫోర్స్
- గంజాయి గురించి చెబితే రివార్డ్ ఇస్తామన్న సర్కార్



అమరావతి ... గంజాయిని అరికట్టే విషయంలో తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. గంజాయి నివారణ మీద ఇప్పటికే సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారని అన్నారు. ఎక్కడ ఏం జరిగిన దాని వెనుక గంజాయి ఉందని చెప్పారు. వినుకొండ ఘటన, అమ్మాయిలపై అఘాయిత్యాల వెనుక కల్తీ మద్యం లేదా గంజాయి ఉన్నట్టు తేలిందన్నారు. ఉత్తరాంధ్రతోని ఐదు జిల్లాల్లో గత ఐదేళ్ల నుంచి గంజాయి సాగు పెరిగిపోయిందన్నారు హోంమంత్రి. నియంత్రణకు గతంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. గత ప్రభుత్వం మొక్కుబడిగా కొన్ని చెక్పోస్టులు పెట్టి తనిఖీలు చేపట్టారని ఆరోపించారు. కొంతమంది రాజకీయ నేతల సహకారంతో ఇదో వ్యాపారంలా సాగిందన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలో గంజాయి సాగు నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకోసం డ్రోన్, శాటిలైట్ టెక్నాలజీని వినియోగిస్తామన్నారు. చెక్పోస్టుల దగ్గర సీసీ కెమెరాలతో పాటు ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ అంశంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు హోంమంత్రి అనిత. ఏపీలో గంజాయిని అరికట్టేందుకు ప్రత్యేక నార్కొటిక్ టాస్కోర్స్ఫ్లు ఏర్పాటు చేస్తామని.. దీనికి ఎస్పీ స్థాయి అధికారిని నియమిస్తామన్నారు. గంజాయిపై ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేస్తామన్నారు.
ఏపీలో గంజాయిని అరికట్టేందుకు ప్రత్యేక టాస్కోర్స్ఫ ఏర్పాటు చేస్తామన్నారు హోంమంత్రి అనిత. దానికి ఎస్పీ స్థాయి అధికారిని నియమిస్తామన్నారు. ఏజెన్సీలో గంజాయి పంట మీద సిసి కెమెరాలతో నిఘా పెట్టామన్నారు. హోం మంత్రి, విద్యా శాఖ మంత్రి, గిరిజన శాఖ మంత్రి, అబ్కారీ మంత్రి కలిసి ఈ ఉపసంఘంగా పనిచేస్తోందన్నారు.గంజాయికి సంబంధించిన వివరాలు ఇచ్చే వారికి బహుమతి ఇస్తామని మంత్రి అనిత ప్రకటించారు. దీనిపై అన్ని జిల్లాలో కూడా ఒక ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. విశాఖలో గంజాయి తీసకునే వారికి అనుకూల ప్రాంతాలను గుర్తించి.. వాటి మీద పోలీసులు దృాఎష్టి పెట్టారన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ తీసుకునే వారిని పరీక్షించి నిర్ధారించే పరికరాలు లేవన్నారు. గత ఐదేళ్లలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యం చేశారని అనిత ఆరోపించారు. మహిళా భద్రత మీద మరింత పటిష్టంగా పని చేస్తున్నామన్నారు. మొత్తానికి వంద రోజుల్లో గంజాయికి చెక్ పెట్టాలని నిర్ణయించిన సర్కార్.. ఆ దిశగా వేగంగా అడుగులు వేస్తోంది.

# ప్రతిపక్ష హోదాపై హైకోర్టుకు జగన్

### స్పీకర్‌కు, స్పీకర్ కార్యదర్శికి లేఖ



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ అసెంబ్లీలో తమకు ప్రతిపక్ష హోదా కల్పించాలని కోరుతూ హైకోర్టునుమాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ ఆశ్రయించిన సంగతి తెలిసిందే. జగన్ పిటిషన్పై ఇవాళ విచారణ చేపట్టిన న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. జగన్ పిటిషన్కు కౌంటర్ దాఖలు చేయాలని స్పీకర్ అయ్యన్న పాత్రుడు, అసెంబ్లీ కార్యదర్శికి నోటీసులు జారీ చేసింది.ప్రతిపక్ష హోదాకు సంబంధించిన రూల్ పొజిషన్ వివరాలను న్యాయస్థానం ముందు పెట్టాలని వెల్లడించింది. ఇక తదుపరి విచారణను 3 వారాలకు వాయిదా వేసింది.
గత ఎన్నికల్లో టీడీపీ కూటమికి 164 స్థానాలు రాగా వైసీపీ 11 స్థానాలకే పరిమితమైంది. అయితే వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వాలని జగన్..స్పీకర్ అయ్యన్న పాత్రుడికి లేఖ రాశారు. ఆనవాయితీ ప్రకారం ముఖ్యమంత్రి తర్వాత ప్రతిపక్ష నేతతో ప్రమాణస్వీకారం చేయాలని కానీ అలా జరగలేదని లేఖలో పేర్కొన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా గుర్తింపు ఇవ్వొద్దని నిర్ణయం తీసుకున్నారా చెప్పాలని డిమాండ్ చేశారు.

# మానవ అక్రమ రవాణాపై ఉక్కుపాదం

- ప్రజాస్వామ్య హక్కుల్ని హరిస్తే చూస్తూ ఊరుకోం
- మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంలో మంత్రి కొల్లు రవీంద్ర



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మానవ అక్రమ రవాణా విషయంలో కూటమి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలోని హిందూ కాలేజీలో నిర్వహించిన మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంలో జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర్ రావుతో కలిసి పాల్గొన్నారు. మానవ అక్రమ రవాణా అనేది అత్యంత తీవ్రమైన నేరం. హక్కుల్ని హరిస్తూ వారి జీవనాన్ని దెబ్బతీయడం క్షమించరానిది. ఇలాంటి పనులు చేసే వారు ఎవరైనా, ఎంతటి వారైనా క్షమించేది లేదు. ప్రత్యేకంగా మహిళల విషయంలో జరుగుతున్న అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీశైలం డ్యాం 10 గేట్లు ఎత్తివేత



శ్రీశైలం : శ్రీశైలం జలాశయానికి భారీగా వరద ప్రవాహం కొనసాగుతోంది. రిజర్వాయర్ 10 గేట్లను దాదావు 10 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం శ్రీశైలం జలాశయానికి ఇన్ ఫ్లో 4,02,960 క్యూసెక్కులుగా ఉండగా.. ఔట్ ఫ్లో 2,50,934 క్యూసెక్కులుగా ఉంది. పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులుగా ఉంది. ప్రస్తుతం 883.50 అడుగులుగా రిజర్వాయర్ నీటి మట్టం ఉంది. పూర్తిస్థాయి నీటి నిల్వ 215.8070 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 207.4103 టీఎంసీలుగా ఉంది. కుడి, ఎడమ జలవిద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తిని చేస్తున్నారు.
**దిగువన చిక్కుకున్న కారు :** శ్రీశైలం జలాశయ మూడు గేట్లను సోమవారమే ఎత్తారు. మిగతా గేట్లను నేడు ఎత్తారు. అలా ఉన్నట్టుండి 4వ గేట్ ఎత్తివేయ్యడంతో వరద ప్రవాహం పెరిగింది. దీంతో దిగువన నది స్నానం చేస్తున్న భక్తులు వెంటనే బయటకు వచ్చారు. ఈ తరుణంలో నదిలోనే ఉండి స్నానం చేస్తున్న దోమ మండలం దాదాపూర్ గ్రామానికి చెందిన యువకులు అయిన మాజీ సర్పంచ్ యూ. కృష్ణ, ఈ. గురుచర్ గౌడ్, ఈశ్వర్ సిద్ధి ( ప్రెసిడెంట్) బి రమేష్ (ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు) నీటి ప్రవాహంలో ఇరుక్కుపోయిన కారును బయటకు తియ్యడానికి నానా విధాలా ప్రయత్నం చేశారు. చివరకు కారును బయటకు తీశారు.

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు
# హైకోర్టులో ఊరట

### వాలంటీర్లపై వ్యాఖ్యల కేసులో స్టే విధించిన ధర్మాసనం

అమరావతి: వాలంటీర్లపై వ్యాఖ్యల కేసులో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్కు హైకోర్టులో ఊరట లభించింది. ఈ కేసును క్వాష్ చేయాలని పవన్ దాఖలు చేసిన పిటిషన్పై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం.. స్టే విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసు మాత్రమే కాకుండా ఇలాంటి మరికొన్ని కేసుల్ని ప్రభుత్వం రివిజన్ చేస్తోందని ఏజీ హైకోర్టుకు తెలిపారు. దీన్ని పరిగణనలోకి తీసుకొని కేసు విచారణపై స్టే విధిస్తూ తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదావేసింది.

# నకిలీ హోలో గ్రామ్ స్టిక్కర్లతో మద్యం సరఫరా

- ఎక్సైజ్ శాఖలో గత ప్రభుత్వ నిర్వాకాలు
- విజిలెన్స్ విచారణలో వెలుగులోకి

అమరావతి: ఎక్సైజ్ శాఖలో గత ప్రభుత్వ నిర్వాకాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. నకిలీ హోలో గ్రామ్ స్టిక్కర్లతో మద్యం సరఫరా జరిగినట్టు అనుమానిస్తున్నారు. డిపోల నుంచి కాకుండా నేరుగా మద్యం ఉత్పత్తి కంపెనీల నుంచే దుకాణాలకు మద్యం బాటిళ్లను తరలించినట్టు తెలుస్తోంది. ఏడాదికి 13.68 లక్షల మద్యం, బీరు బాటిళ్లకు హోలో గ్రామ్ స్టిక్కర్ల టెండర్లలోనూ గోల్ మాల్ చేశారని విజిలెన్స్ విచారణలో వెల్లడైంది. హోలో గ్రామ్ పేరిట భారీ స్థాయిలో స్కామ్ జరిగినట్టు అధికారులు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం బాటిళ్లకు వేసే హోలో గ్రామ్ టెండర్లను కట్టబెట్టినట్టు విచారణలో వెల్లడైంది. ఎక్స్ పీరియన్స్ సర్టిఫికెట్లు లేకుండానే ఆయ కంపెనీలకు బెవరేజెస్ కార్పోరేషన్ మాజీ ఎండీ వాసుదేవ రెడ్డి టెండర్లు ఇచ్చేసినట్టు విచారణలో తేటతెల్లమైంది. జీఎస్టీ లావాదేవీల సమాచారం, గతంలో చేసిన వ్యాపారం వివరాలు లేకుండానే టెండర్లు కట్టబెట్టేసినట్టు విచారణలో స్పష్టమైంది. హోలో గ్రామ్ టెండర్లకు సంబంధించిన కీలక సమాచారం గల్లంతైనట్టు విచారణలో వెల్లడించారు. టెండర్ల ఖరారు ప్రక్రియలో సాంకేతిక కమిటీ నివేదికపై అధీకృాఎత సంతకాలు లేనట్టు విజిలెన్సు అధికారులు గుర్తించారు. సాంకేతిక కమిటీ సమావేశం మినిట్స్ కూడా గల్లంతైనట్టు గుర్తించారు.

## స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను
# ప్రారంభించిన నారా భువనేశ్వరి



కుప్పం... పట్టణంలో ఎన్టీయార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు కుప్పంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ప్రారంభించిన నారా భువనేశ్వరి. అనంతరం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు . కుప్పంలో పేద విద్యార్థుల కోసం మంచి స్కూల్ తో పాటు ఐఏఎస్ కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కుప్పంలో మహిళా సాధికారత కోసం ఎన్టీఆర్ ట్రస్ట్ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. శిక్షణ పొందిన మహిళలకు స్థానిక గార్మెంట్స్ లో ఉద్యోగ అవకాశలు కల్పించేందుకు అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మహిళలు అన్నివిధాలా ఆర్థిక అభివృాద్ధి చెందేలా వారికున్న అవకాశాలను అందేలా చేస్తామని అన్నారు.

# సర్వే రాళ్లు కావవి సమాధి రాళ్లు

### అచ్చెన్న ట్వీటు రచ్చ

అమరావతి బ్యూరో ప్రతినిధి... ఏపీ రాజకీయాల్లో చిత్రమైన వ్యవహారాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఒకవైపు పాలన సాగిస్తూనే మరోవైపు విపక్షం వైసీపీని కట్టడి చేసే విధంగా కూటమి ప్రభుత్వ నేతలు వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం జగన్ ఓడిపోయి.. ప్రతిపక్షంలో ఉన్నా.. ఆయనకు ప్రజల నుంచి వచ్చిన 37.86 శాతం(సభలో చంద్రబాబు చెప్పిన లెక్క) ఓట్లు మాత్రం రాజకీయంగా చర్చకు వస్తోంది. దీంతో ప్రజల్లో సానుభూతిని తగ్గించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.ఈ క్రమంలో ఇప్పటికే విడుదల చేసిన శ్వేతపత్రాల ద్వారా వైసీపీ విధ్వంస పాలన అంటూ.. ప్రచారం చేస్తున్నారు. ఇక, ఇప్పుడు తాజాగా గతంలో వైసీపీ హయాంలో రైతులు, ఇతర భూయజమాలకు సంబంధించి భూములు సర్వే చేసి వేసిన సర్వే రాళ్ల వ్యవహారాన్ని కూడా ప్రజల్లోకి తీసుకువెళ్తున్నారు. అయితే.. ఈ విషయంలో మంత్రి అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారి తీశాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలో వేసిన సర్వే రాళ్లను ఆయన సమాధి రాళ్లతో పోల్చారు.మీ కందరికీ తెలుసుకదా! సమాధులు కట్టిన తర్వాత.. వాటిపై రాళ్లు వేసుకుని.. ఫొటోలు వేసుకుంటారు. ఇప్పుడు ఇలానే.. సర్వే రాళ్లపై జగన్ ఫొటోలు వేయించుకున్నాడు. సర్వేరాళ్లకు-సమాధి రాళ్లకు కూడా తేడా తెలియని ఒక దుర్మార్గుడు చేసిన పాపం ఖరీదు.. 700 కోట్లు అని ఎక్స్ వేదికగా నిప్పులు చెరిగారు. గత వైసీపీ ప్రభుత్వం రైతుల పొలాల్లో సర్వే రాళ్లపై జగన్ ఫొటోలు వేయించిన విషయం తెలిసిందే. దీనిని అప్పటి గనుల శాఖ డైరెక్టర్ వెంకటరెడ్డి సూచించారని.. ఇటీవల కొందరు వైసీపీ నాయకులు చెప్పారు.దీనివల్లే వైసీపీ ఘోరంగా ఓడిపోయిందని చెప్పుకొచ్చారు.

# ఆరోగ్యశ్రీ లేనట్టేనా?

- బకాయిలు ఎందుకు చెల్లించడం లేదు
- ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసే యోచనలో కూటమి ప్రభుత్వం
- షర్మిల విమర్శలు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజల ఆరోగ్యం పట్ల కూటమి ప్రభుత్వానికి శ్రద్ధ లేదా అని పీసీసీ చీఫ్ షర్మిలా రెడ్డి సందేహం వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ అమలుపై కేంద్రమంత్రి పెమ్మసాని ( తెలుగుదేశం పార్టీ) చేసిన వాఖ్యలు తనకు అనుమానాలు కలిగిస్తున్నాయని ఒక ప్రకటనలో తెలిపారు. అయ్యూష్మాన్ భారత్ కార్డులు ప్రతి ఒక్కరూ తీసుకోవాలి అంటే ఇక రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ లేనట్లేనా ? అనే సందేహాన్ని వ్యక్తం చేశారు. అయ్యూష్మాన్ పథకమే ఇక అమలు చేయాలి అనుకుంటున్నారా అని ఆమె ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీ పథకానికి నిధులు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. పెండింగ్ లో ఉన్న బకాయిల చెల్లింవుపై చర్యలు తీసుకోవడం లేదన్నారు. అయ్యూష్మాన్ కింద కేంద్రం ఇచ్చే 5 లక్షలతోనే సరిపెడితే మరి రాష్ట్రం ఏమీ ఇవ్వదా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం 16 వందల కోట్లు బకాయిలు పెడింగ్ లో పెడితే..ఆ ఆసుపత్రులు కేసులను తీసుకోవడం మానేశాయని చెప్పారు. ఇప్పుడు మీ మంత్రుల మాటలు పథకం అమలుకే పొగ పెట్టేలా ఉన్నాయన్నారు. దీనికి చంద్రబాబు, పవన్ కల్యాణ్ వెంటనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆరోగ్యశ్రీ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశ పెట్టిన అద్భుత పథకమని, పేద కుటుంబాలకు వునర్జన్మ ఇచ్చిన పథకమని కొనియాడారు. ఇలాంటి పథకాన్ని నీరుగార్చాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు.

## ఇంటర్ మీడియట్ తర్వాత
# ఐటి రంగంలో విద్య, ఉపాధి

- టెక్బీ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులకు హెచ్ సిఎల్ టెక్ డిజిటల్ సపోర్ట్ విద్యను అందించి ఉద్యోగ అవకాశాలు కల్పన..
- రాష్ట్రంలోని జిల్లాల వారీగా ప్రత్యేకమైన డ్రైవ్‌ల ద్వారా విద్యార్థినీ, విద్యార్థుల ఎంపిక..
- ఇంటర్ మీడియట్‌లో ఒకేషనల్, సిఇసి, హెచ్‌ఇసి, బైపీసీ విద్యార్థులకు అర్హత..
- ఆంధ్ర ప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ సిఇఓ ఎన్. సుర్జీత్ సింగ్..

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఇంటర్ మీడియట్ విద్య పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఐటి సేవలకు తోడ్పడే డిజిటల్ సపోర్ట్ విద్యను ఒక సంవత్సరం కాలం పాటు అందజేయనున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ సిఇఓ ఎన్. సుర్జీత్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు భారత దేశంలో పేరొందిన ఐటి కంపెనీల్లో ఒకటైన హెచ్ సి ఎల్ కంపెనీ డిజిటల్ విద్యను అందించి ఉపాధి కల్పించడం జరుగుతుందని ఉపాధి పొందుతూనే విద్యార్థులు ఉన్నత విద్యను సైతం పొందవచ్చునని అయన తెలిపారు. ఈ ఐటి విద్యను పొందడానికి విద్యార్థులు ఇంటర్ మీడియట్ తత్సమాన కోర్సు ను 2022-23, 2023-24 విద్యా సంవత్సరాల్లో పూర్తి చేసి ఉండాలన్నారు. విద్యార్థినీ విద్యార్థులు తప్పనిసరిగా ఒకేషనల్, సిఇసి, హెచ్ ఇ సి, బైపీసీ గ్రూప్ లలో చదివి ఉండాలన్నారు. ఏడాది కాలం పాటు టెక్బీ ప్రోగ్రాం కు ఎంపిక అయిన అభ్యర్థులు శిక్షణ అనంతరం 75 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తే ఉపాధి పొందుటకు అర్హులుగా నిర్దేశించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మొదట హెచ్ సి ఎల్ కెరీర్ ఆప్టి ట్యూడ్ టెస్ట్ ఉంటుందని, అందులో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఇంటర్ వ్యూ ఉంటుందన్నారు. ఇంటర్ వ్యూ లో ఎంపికైన అభ్యర్థులకు వర్సట్ కమ్యూనికేషన్ టెస్ట్ ఉంటుందన్నారు. ఈ ప్రక్రియల్లో విజయం సాధించిన విద్యార్థులకు నియామక పత్రం అందించడం జరుగుతుందని సిఇఓ చెప్పారు.
అభ్యర్థులకు ఏడాదికాలం పాటు మధురై, చెన్నై నగరాల్లో నెలకొన్న హెచ్ సి ఎల్ కేంద్రాల్లో శిక్షణను అందించడం జరుగుతుందని చెప్పారు. మూడు నెలల పాటు తరగతి గదుల శిక్షణ, మిగిలిన 9 నెలలు ఇంటర్న్ షిప్ ఉంటుందని చెప్పారు. అభ్యర్థులకు నెలకు 10 వేల రూపాయలు స్టైఫండ్ చెల్లిస్తారని చెప్పారు. పూర్తి స్థాయి ఉద్యోగులుగా ఎంపిక అయిన వారికి సంవత్సరానికి రూ. 1.7 లక్షల వేతనం ఉంటుందని పనితీరు ఆధారంగా ప్రతీ సంవత్సరం వేతనంలో పెంపు ఉంటుందని చెప్పారు. హెచ్ సి ఎల్ లో ఉద్యోగం చేస్తూనే శాస్త్ర, అమిటీ, కెఎల్ యూనివర్సిటీలలో ఉన్నత విద్య చేసుకునే అవకాశం సైతం ఉన్నదని చెప్పారు. ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ కోసం .. ను వీక్షించాలని చెప్పారు. 2024 విద్యా సంవత్సరానికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభం అయినదని సిఇఓ చెప్పారు.
ఇతర వివరాలకు 9642973350, 7780323850, 7780754278, 6363095030 ఫోన్ నెంబర్లకు సంప్రదించవచ్చున్నారు. జిల్లాల వారీగా కృాఎష్ణా ఆగష్టు 6న, నెల్లూరు ఆగష్టు 8న, గుంటూరు, ప్రకాశం, చిత్తూర్ లలో ఆగష్టు 9న, కడప ఆగష్టు 10న, కర్నూలు ఆగష్టు 13న, అనంతపురం ఆగష్టు 17న, పశ్చిమ గోదావరి ఆగష్టు 19న, తూర్పు గోదావరి ఆగష్టు 20న, విశాఖ ఆగష్టు 22న, విజయనగరం ఆగష్టు 23న, శ్రీకాకుళం ఆగష్టు 24 తేదీలలో ఐటి కోర్సు లలో ఎంపికకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని సిఇఓ తెలిపారు.
ఇంటర్ తర్వాత ఏడాది శిక్షణ - డిజిటల్ సపోర్టు ఉద్యోగం
ఈ విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు కొర్నాని యామిని, షేక్ అర్షద్, పడవల వినోద్ రాజ్, ఉప్పల వెంకట కావ్య లు మాట్లాడుతూ తాము హెచ్ సి ఎల్ లో ఉద్యోగం చేస్తూనే ఉపాధి పొందడంతో పాటుగా ఉన్నత విద్యను సైతం అభ్యసిస్తూ జీవితంలో రాణించామని చెప్పారు. ఈ కోర్సును పూర్తి చేయడం వలన మెరుగైన ఫలితాలను పొందడంతో పాటుగా ఉన్నత విద్య మరియు ఉన్నత ఉద్యోగం ఎక్కువ వేతనం పొంది జీవితాన్ని సార్థకత చేసుకున్నామని తమ మాటల్లో చెప్పారని ఆంధ్ర ప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ సిఇఓ ఎన్. సుర్జీత్ సింగ్ ఆ ప్రకటనలో చెప్పారు.

# ఆగస్ట్ నెల పెన్షన్ నిధులు విడుదల

### 1వ తేదీ నుండే పెన్షన్లు పంపిణీ చేయాలని ఆదేశాలు



అమరావతి బ్యూరో : పెన్షన్ దారులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఆగస్ట్ నెలకు సంబంధించిన ఆసరా పెన్షన్ నిధులను తాజాగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. మంగళవారం మొత్తం రూ.2,737.41 కోట్లు రిలీజ్ చేసిన సర్కార్.. ఆగస్ట్ 1వ తేదీ నుండే పెన్షన్లు పంపిణీ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు సీఎస్ నీరబ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆగస్ట్ 1వ తేదీ ఉదయం 6 గంటల నుండే పెన్షన్ల పంపిణీ ప్రక్రియ స్టార్ట్ చేయాలని గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. 1వ తేదీనే దాదావు 96 శాతం డిస్ట్రిబ్యూషన్ ప్రాసెస్ కంప్లీట్ చేయాలని, ఒకటో తారీఖు అందుబాటులో లేని వారికి 2వ తేదీన ఇవ్వాలని సూచించారు. కాగా, పెన్షన్ల పంపిణీ ప్రక్రియ నుండి వాలంటీర్లను పక్కన పెట్టిన బాబు సర్కార్.. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా ఆసరా పెన్షన్ల పంపిణీ కొనసాగిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా లబ్ధిదారులకు పెంచిన పెన్షన్లు అందించనున్నారు.

# ఆరోగ్యశ్రీకి ఢోకాలేదు

### షర్మిలకు గట్టి కౌంటర్ ఇచ్చిన పెమ్మసాని

అమరావతి బ్యూరో ప్రతినిధి ... ఆంధ్రప్రదేశ్ లో ఆరోగ్య శ్రీ పథకాన్ని తీసేస్తారని వైసీపీతో పాటు కాంగ్రెస్ కొత్త అనుమానాలు వ్యక్తం చేస్తోంది. దీనికి కారణం కేంద్ర మంత్రి పెమ్మసాని చేసిన వ్యాఖ్యలే. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ఉపయోగించుకోవాలని ఆయన గుంటూరులో పిలువునిచ్చారు. ఆరోగ్యశ్రీ తీసేసి ఆయుష్మాన్ భారత్ ను పెడుతున్నారని విపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి. తాజాగా షర్మిల కూడా ఇదే అంశంపై ట్వీట్ చేశారు ఆరోగ్య శ్రీ పథకం అమలుపై కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చేసిన వ్యాఖ్యలు అనుమానాలు కలిగిస్తున్నాయని.. ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ భారత్ కార్డులు తీసుకోవాలని పెమ్మసాని అంటున్నారని అంటే ఇక ఆరోగ్యశ్రీ లేనట్టేనా అని షర్మిల అనుమానం వ్యక్తం చేశారు. షర్మిల ట్వీట్కు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కూడా స్పందించారు.

ప్రజల్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోగ్యశ్రీకి ఆయుష్మాన్ భారత్ రీప్లేస్ మెంట్ కాదని స్పష్టం చేశారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించేలా.. చర్యలు తీసుకునే ప్రయత్నమేనన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం విజన్ ఏమిటో ప్రజలకు అర్థమవుతుందన్నారు. కాంగ్రెస్ చేస్తున్న రాజకీయ ప్రేరేపిత తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మరన్నారు. పెమ్మసాని వివరణతో ఏపీలో ఆరోగ్యశ్రీకి డోకా లేదని.. స్పష్టమయిందని అంటున్నారు.



# దళితులకు ఆర్థిక భద్రత కల్పించే కార్యక్రమాలు చేపట్టండి

**● సాంఘిక సంక్షేమ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఆర్థికంగా అత్యంత వెనుకబాటులో ఉండే దళిత వర్గాలకు ఆర్థిక భద్రత కల్పించే కార్యక్రమాలు రూపొందించాలని అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. సోషల్ వెల్ఫేర్ శాఖపై ముఖ్యమంత్రి సచివాలయంలో రివ్యూ చేశారు. ఈ సందర్భంగా శాఖ పనితీరు, వివిధ పథకాల అమలుపై అడిగి తెలుసుకున్నారు. 2014 నుంచి 2019 మధ్య తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి, సివిల్ సర్వీస్ శిక్షణ కోసం ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం, బెస్ట్ అవెయిలబుల్ స్కూల్స్, చంద్రన్న పెళ్లికానుక వంటి పథకాల ద్వారా వేల కుటుంబాలకు లబ్ది చేకూరిందని...అయితే తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ పథకాలను నీరుగార్చిందని సిఎం అన్నారు.

బడుగు, బలహీన వర్గాలను ఆర్థికంగా నిలబెట్టేందుకు ఉపయోగపడే, వారిని పేదరికం నుంచి బయటపడేసే పథకాలను రద్దు చేయడం వల్ల ఆ వర్గానికి తీరని నష్టం జరిగిందని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సోషల్ వెల్ఫేర్ శాఖకు కేటాయించిన నిధుల్లో 83 శాతం ఖర్చు చేస్తే....వైసీపీ ప్రభుత్వంలో కేవలం 67 శాతం మాత్రమే నిధులు ఖర్చు చేశారని అధికారులు వివరించారు. రోజువారీ కష్టంపై బతికే, అత్యంత పేదరికంతో ఉండే ఈ వర్గానికి మళ్లీ ఊతంగా నిలవాల్సిన అవసరం ఉందని....వారిని పేదరికం నుంచి బయట పడేసేందుకు అవసరమైన కార్యక్రమాలు రూపొందించాలని సిఎం అన్నారు. విద్య, ఉపాధి అవకాశాల ద్వారా వారి జీవితాల్లో మార్పులు తేవచ్చని సిఎం అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, అధికారులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీని

# 1వ తేదీ ఉ.6గం.లకే ప్రారంభించాలి

**● ఆగస్టు నెలకు 64.82లక్షల పింఛన్లకు రూ.2737.41 కోట్లు విడుదల ● 1వతేదీనే 96శాతం పంపిణీ,2వ తేదీతో నూరు శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలి ● పింఛన్ల పంపిణీ ప్రక్రియలో జిల్లా కలక్టర్లు పాల్గొనాలి ● పింఛన్ల పంపిణీలో అక్రమాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించండి ● గత నెలలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోండి ● ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్**

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: 1వ తేదీన ఉదయం 6గం.లకే ఎన్టిఆర్ భరోసా ఫించన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడంతో పాటు 1వతేదీనే 96శాతం పైగా ఫించన్ల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలక్టర్లకు స్పష్టం చేశారు. ఫించన్ల పంపిణీపై మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగష్టు నెలకు సంబంధించి 64 లక్షల 82 వేల 52 వివిధ రకాల ఫించన్ల పంపిణీకి రూ.2737.41 కోట్లను విడుదల చేయడం జరిగిందని ఈమొత్తాన్నిబుధవారం మధ్యాహ్నం లోగా డ్రా చేసేందుకు ఎల్డియంలతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని కలక్టర్లకు స్పష్టం చేశారు.గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది 1వతేదీ ఇంటింటా వెళ్ళి 96 శాతం పింఛన్లు పంపిణీ పూర్తి చేయాలని,2వతేదీన నూరు శాతం ఫించన్ల పంపిణీని పూర్తి చేయాలని ఆదేశించారు.ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు స్వయంగా పాల్గొనాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు. ఫించన్ల పంపిణీకి సంబంధించి జూలై నెలలో పశ్చిమ గోదావరి,కడప,అనంతపురం జిల్లాల్లో జరిగిన సంఘటనలు పునరావృాఎతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలక్టర్లను ఆదేశించారు.ఆసంఘటనలకు సంబంధించి బాధ్యులపై ఇప్పటికే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు వారిని విధుల నుండి సస్పెండ్ చేసినందున తదవురి క్రమశిక్షణా చర్యలు కూడా తీసుకోవాలని స్పష్టం చేశారు. ఫించన్ల పంపిణీలో అక్రమాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని సిఎస్ స్పష్టం చేశారు. వర్చువల్ గా పాల్గొన్న రాష్ట్ర పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృాఎద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ మాట్లాడుతూ ఫించన్ల పంపిణీకి సంబంధించి అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఇప్పటికే జిల్లా కలక్టర్లకు తగు ఆదేశాలు జారీ చేశామని వివరించారు. జూలై మాసంలో ఫించన్ల పంపిణీకి సంబంధించి సర్వర్ డౌన్ కావడంతో ఆధార్ అధంటికేషన్లో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని వాటిని అధికమించేందుకు యుఐడిఎఐ అధికారుల సమన్వయంతో తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈసమావేశంలో సెర్ప్ సిఇఓ జి.వీరపాండ్యన్,ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి జె.నివాస్, జిల్లా కలక్టర్లు,డిఆర్డిఏ పిడిలు తదితరులు పాల్గొన్నారు.

# 54 లక్షల కుటుంబాలకు లబ్ది



ఏపీ బ్యూరో, సూర్య ప్రధానప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదన మేరకు 2024- 25 ఆర్థిక సంవత్సరానికి గానూ లేబర్ బడ్జెట్ ను 21.50 కోట్ల పనిదినాలకు పెంచడానికి కేంద్ర గ్రామీణాభివృాఎద్ధి శాఖ అంగీకరించిదని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృాఎద్ధి శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ తెలిపారు. పెరిగిన పని దినాల వల్ల ఉపాధి హామీ పథకంలో పని చేసే 54 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూరనుందని అయన చెప్పారు. లేబర్ బడ్జెట్ మొదటి విడతగా 15 కోట్ల పని దినాలు మంజూరు చేయగా అవి జూన్ నెలాఖరుకే పూర్తయ్యినందున అదనవు పని దినాల కోసం ఈ ప్రతిపాదనలు పంపామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఢిల్లీలో ఈ రోజు అంటే మంగళవారం కేంద్ర గ్రామీణాభివృాఎద్ధి శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఈ ప్రతిపాదనను అంగీకరించారని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలియజేస్తూ, ఈ సందర్భంగా గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర ప్రభుత్వానికి కృాఎతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ఇప్పటి వరకు కూలీలకు చెల్లించాల్సిన బకాయిలను సత్వర విడుదలకు సమ్మతించారని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృాఎద్ధి శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ తెలిపారు.



## కృష్ణా డెల్టాలోని

# చివరి ఎకరాకు కూడా నీరందిస్తాం

**● గత ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే కృష్ణా డెల్టాకు నీటి సమస్య**
**● సాగునీటి రంగాన్ని చక్కదిద్దేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధం**
**● కృష్ణా జిల్లా సాగునీటి పారుదల సలహా మండలి సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర**

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: కృాఎష్ణా డెల్టాలోని చివరి ఎకరా ఆయకట్టుకు కూడా సాగునీరిందించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రఅన్నారు. కృాఎష్ణా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సాగునీటి పారుదల సలహా మండలి సమావేశంలో ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, కాగిత కృాఎష్ణ ప్రసాద్, కామినేని శ్రీనివాస్, వర్ల కుమార్ రాజాతో కలిసి పాల్గొన్నారు. జిల్లాలోని రైతాంగానికి ఇబ్బందులు లేకుండా చూసుకునే బాధ్యత నేను తీసుకుంటాను. పట్టిసీమ పంవుల్ని గత ఐదేళ్ల పాటు గాలికి దిలేశారు. గేట్లకు గ్రీజు కూడా వూసే పరిస్థితి లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయో చూశాం. వులిచింతల లాంటి పథకాన్ని అవస్థల్లో పడేశారు. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి కృాఎషి చూసి వర్షాలు కూడా సమృాఎద్ధిగా కురిశాయి. శ్రీశైలం నుండి నీరు విడుదలయ్యాయి. నాగార్జున సాగర్ నిండింది, ఇవన్నీ రైతాంగానికి ఎంతో సంతోషాన్నిచ్చే విషయాలు. త్వరలో జరిగే కేబినెట్ సమావేశంలో కూడా కృాఎష్ణా డెల్టా సమస్యల్ని లేవనెత్తుతానని పేర్కొన్నారు. గత ఐదేళ్లుగా ప్రభుత్వం చేసిన పాపాల కారణంగా జిల్లాలో తాగునీటి కోసం కూడా అవస్థలు పడాల్సి వచ్చింది. వ్యవసాయం దుర్భరంగా తయారైంది.

కాల్వల్లో మట్టి, పూడిక తొలగించకపోవడం, డీ సిల్టింగ్ చేయకపోవడంతో ఇబ్బందులు నెలకొన్నాయి. దాదావు 40 టీఎంసీల నీరు నిల్వ ఉండే వులిచింతలలో కేవలం 0.8 టీఎంసీలున్నాయి. సాగర్, శ్రీశైలంలో నీరు నిల్వ లేకుండా పడేశారు. కృాఎష్ణా డెల్టాలోని చివరి ఎకరాకు కూడా నీరందించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. నీటి నిర్వహణ సరిగా లేకపోవడంతోనే అవస్థలు ఎదురవుతున్నాయి. నీటి సంఘాల ఆధ్వర్యంలో జరిగిన పనులకు కూడా జగన్ రెడ్డి బిల్లులివ్వకుండా ఇబ్బందులకు గురి చేశారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలకు ఆమోదం తెలిపారు. 1. ప్రస్తుతం నాగార్జునసాగర్ నుండి వులిచింతల ప్రాజెక్టుకు 10 టీఎంసీల నీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరాం. 2. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వునర్విభజన 2014 చట్టం ప్రకారం విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన కృాఎష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ కార్యాలయాన్ని విజయవాడకు మార్చాలని ఏకగ్రీవముగా తీర్మానం చేశారు. 3. కృాఎష్ణ డెల్టాలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో లస్కర్లను నియమించేందుకు సమావేశంలో తీర్మానం చేశారు. 4. గన్నవరం నియోజవర్గంలో పోలవరం కుడి కాలవను 37.2 కిలోమీటర్లు, ఏలూరు కాల్వకు అనుసంధానాన్ని గన్నవరం ఎమ్మెల్యే ప్రతిపాదించిన మేరకు రూ.32.10 కోట్లను వెంటనే మంజూరుకు ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తీర్మానించారు. 5. కృాఎష్ణ డెల్టాలో చివరి ఎకరాకు కూడా సాగునీరు అందేలా చూడడమే ప్రభుత్వ లక్ష్యం. పంటలు దెబ్బతినకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఆమేరకు అండగా నిలుస్తామని మంత్రి కొల్లు రవీంద్రహామీ ఇచ్చారు.

## మానవత్వాన్ని చాటుతున్న

# మానవ సేవా సంస్థ



**● తెలుగు రాష్ట్రాలలో కుల, మత, ప్రాంతాలకతీతంగా సేవలు ● ఏళ్ల తరబడి వందలాదిగా ఉచిత వైద్య శిబిరాలు ● మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణకు కృషి సామాజిక సేవా కార్యక్రమాలు**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మానవత్వాన్ని చాటే విధంగా సంస్థ సమాజంలో విశేష కృాఎషి చేస్తుంది. సామాజిక స్ఫూఎహ ఆయనలో సేవా తత్వాన్ని పెంచేందుకు కృాఎషి చేసింది. సొంత లాభం కొంత మానుకొని పొరుగు వారికి తోడ్పడవోయ్ అన్న నినాదానికి కట్టుబడి వంగరి సురేష్ గత 24 తెలుగు ప్రజలకు సేవలు అందిస్తున్నారు. మానవ సేవా సంస్థ ఇంతింతై వటుడింతై అన్నట్లు అన్నట్లు వందల మందితో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో కుల, మతాల, ప్రాంతాలకతీతంగా సేవలందిస్తున్నారు. నిరుపేదలకు ఉచిత వైద్య శిబిరాలు సేవలందిస్తున్నారు. సమాజంలో అసమానతనతలు రూవుమాపడానికి సామాజిక చైతన్య కార్యక్రమాలు, కాలుష్య నియంత్రణకు మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణకు కృాఎషి చేస్తున్నారు. నిరుద్యోగులకు సాఫ్ట్వేర్ రంగంలో ఉచితంగా శిక్షణ ఇస్తూ సేవలందిస్తున్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి పట్టణానికి చెందిన వంగర నాగేశ్వరరావు, సత్యవతిల కుమారుడు సురేష్కుమార్. తండ్రి వ్యవసాయం చేస్తూ, చదివించటంతో సురేష్ ఇంజనీరింగ్ పూర్తిచేసి హైదరాబాద్లో సాఫ్ట్వేర్ ఉద్యోగిగా స్థిరపడ్డారు. ఆయన సతీమణి లత కూడా సాఫ్ట్వేర్ ఉద్యోగే. ఆయన తండ్రి కూడా సేవాభావంతోనే ఉండేవారు. విద్య, వైద్యం విషయాల్లో సాటి వారికి సహాయం అందిస్తూ ఉండేవారు. ఆ వారసత్వాన్ని వుణికివుచ్చుకున్న సురేష్కుమార్ భార్యా పిల్లల సహకారంతో మానవసేవ పేరిట కార్యక్రమాలు చేపడుతున్నారు. మొదట్లో ఒకరిద్దరు డాక్టర్లను కలిసి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడానికి ప్రయత్నించగా వారు అంగీకరించారు. అప్పటినుంచి కొంతమంది వైద్యుల తోడ్పాటుతో ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలు రెండుచోట్లా 1000 వరకూ ఉచిత వైత్యశిబిరాలు ఏర్పాటు చేసి, వేలాదిమందికి సేవలు, మందులూ అందించారు. సురేష్ కుమార్ తన కాలేజీ రోజుల నుంచీ సామాజిక సేవలో ఉన్నారు. 1998లో మొదలైన ఆ ఒరవడిని కొనసాగిస్తూ 2002లో మానవ సేవా సంస్థను ఏర్పాటు చేశారు. మంగళగిరి, కూకట్పల్లి హౌసింగ్బోర్డు కాలనీలోని కార్యాలయాల ద్వారా పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందజేస్తున్నారు. ఇప్పటివరకూ ఆంధ్రాలో 600, తెలంగాణాలో 400ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. 5000 మందికిపైగా ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించారు. 3500 మందికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. 5000 మందికి పైగా ఉచిత విద్యను అందించారు. అల్లోపతి వైద్యంతో పాటు ఆయుర్వేదం, హోమియో వైద్యుల ద్వారా సేవలు అందిస్తున్నారు. దీనికి తన మిత్రుల నుంచి కూడా ప్రోత్సాహం అందుతోందని సురేష్ కుమార్ చెప్పారు.

**పర్యావరణ పరిరక్షణలోనూ ..** పర్యావరణలో పరిరక్షణలో భాగంగా మానవ సేవా సంస్థ ఆధ్వర్యాన 200కుపైగా గ్రామాల్లో 20 వేలకుపైగా మొక్కలు నాటించారు. పాఠశాలలు, కళాశాలల్లో పర్యావరణంపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. మానవాళికి తీవ్ర హాని కల్గించే ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని కోరుతూ అవగాహన కల్పించేలా కరపత్రాలను పంపిణీచేశారు. కొన్ని గ్రామాల్లో ఇంటింటి ప్రచారం జరిపారు. ఇంకా ట్రాఫిక్ నియమాలు పాటించాలనీ, హెల్మెట్ వినియోగం తదితర అంశాలపైన ప్లకార్డులతో ప్రదర్శనలు సైతం నిర్వహించారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ఫుడ్ ప్యాకెట్ల పంపిణీ చేశారు. మరికొందరికి వేలాది రూపాయలు విలువ చేసే మందులను అందజేశారు. 50 వేల వరకూ మాస్కులను పంపిణీ చేశారు. 2000 మందికి ఆర్థిక సహాయం అందించారు.

**ఉచితంగా సాఫ్ట్వేర్ శిక్షణ..** ఈ సమాజంలో మనం ఉన్నందుకు గానూ సమాజంలో ఉన్న తోటి అవసరార్థులకు వీలైనంత సహాయం అందించాలనేది తన తాపత్రయమని సురేష్కుమార్ అంటున్నారు. డిగ్రీ చదివిన విద్యార్థుల కోసం ఉచితంగా సాప్ ఎస్డి సాఫ్ట్వేర్ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ఏటా 5000 మంది విద్యార్థులకు ఈ శిక్షణ ఇస్తున్నాం. బయట ఈ కోర్సు చేయాలంటే రూ.60 వేల నుంచి రూ.లక్ష వరకూ ఖర్చవుతుంది. మేము ఉచితంగా నేర్పిస్తున్నాం. డిగ్రీ పూర్తిచేసిన వారు అర్హులు. ఈ ఏడాది కొత్త బ్యాచ్ సెప్టెంబర్ 28న మొదలై 14 వారాల పాటు కొనసాగుతుంది. వివరాల కోసం మంగళగిరిలోని మా కార్యాలయంలో సంప్రదించవొచ్చు. అని ఆయన వివరించారు. విద్య, వైద్యం, పర్యావరణ అవగాహన అంశాల్లో తనవంతుగా సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తున్న సురేష్ కుమార్ని పలువురు అభినందిస్తున్నారు.

**ఫీచర్స్ లీడ్ ఆర్టికల్ విద్యా వైద్య రంగాల్లో మానవ సేవ..**

సొంత లాభం కొంత మానుకుని పొరుగువాడికి సాయపడవోరు అన్న మహాకవి గురజాడ మాటల స్ఫూర్తితో విద్యా వైద్యరంగాల్లో అవసరమైనవారికి సేవలు అందిస్తున్నారు వంగర సురేష్కుమార్. యువతకు ఉద్యోగావకాశాలను మెరుగుపర్చే శిక్షణ ఇవ్వడం; అవసరమైన పేదలకు వైద్య సేవలు అందించటం తన లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నారు. గత 24 సంవత్సరాలుగా మానవసేవ కొనసాగుతోంది.

**సామాజిక సేవ..** హైదరాబాద్లోని ప్రగతినగర్లో తన భార్య పిల్లలతో నివాసమంటున్న సురేష్కుమార్ తమ నెలవారీ సంపాదనలోనుంచి కొంత మొత్తాన్ని సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నారు. దీనిని చూసిన స్నేహితులు, సన్నిహితులు, కుటుంబ సభ్యులు సహకారాన్ని అందిస్తుండటంతో- తమ సేవను విస్తృాఎతం చేశారు.

## యూనిటీ మాల్ నిర్మాణం కోసం
## రాష్ట్ర ప్రభుత్వం తరపున టెండర్లు ఆహ్వానం

**● విశాఖ జిల్లా మధురవాడలో 5 ఎకరాల స్థలంలో యూనిటీ మాల్ నిర్మాణం ● జ్యుడీషియల్ ప్రివ్యూ కోసం టెండర్ డాక్యుమెంట్ల దాఖలు ● ఆసక్తి గల బిడ్డర్లు, సాధారణ ప్రజలు, స్టేక్ హెూల్డర్‌లు తమ సలహాలు, ● రిమార్కులు, అభ్యంతరాలు 6 ఆగస్టు, 2024న సాయంత్రం 5 గంటలలోగా తెలపాలని సూచన ● రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ కమిషనర్ జి. రేఖారాణి, ఐఏఎస్**



ఏపీ బ్యూరో,సూర్య ప్రధాన ప్రతినిధి : విశాఖపట్నం జిల్లా మధురవాడలో యూనిటీ మాల్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరవున టెండర్లు ఆహ్వానిస్తున్నామని రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ కమిషనర్, జి.రేఖారాణి, మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. స్కీం ఫర్ స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్ మెంట్ 2023-24లో భాగంగా విశాఖపట్నం జిల్లా విశాఖపట్నం రూరల్ మండలం మధురవాడ రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్ 426/2లో ఉన్న 5 ఎకరాల స్థలంలో యూనిటీ మాల్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరవున టెండర్ల ఆహ్వానానికి ప్రతిపాదన చేయడం జరిగిందని వివరించారు. సదరు టెండర్ డాక్యుమెంట్లు జ్యుడీషియల్ ప్రివ్యూ కోసం దాఖలు చేశామన్నారు. ఆసక్తి గల బిడ్డర్లు మరియు సాధారణ ప్రజలతో సహా స్టేక్ హోల్డర్ లు అందరూ ఏవైనా సలహాలు, రిమార్కులు మరియు అభ్యంతరాలు ఉంటే జ్యుడీషియల్ ప్రివ్యూకి ఆన్ లైన్ వెబ్ సైట్ లేదా ఈ మెయిల్ ద్వారా 6 ఆగస్టు, 2024 (మంగళవారం) సాయంత్రం 5 గంటలలోగా తెలపాలని సూచించారు. ఇదే వెబ్ సైట్ లో ప్రజలు టెండర్ డాక్యుమెంట్ ను చూడవచ్చని తెలిపారు.

## ఉప్పల్- నారపల్లి
## ఫ్లై ఓవర్ పనులకు త్వరలో రీ-టెండర్

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



హైదరాబాద్: ఉప్పల్ - నారపల్లి ఫ్లై ఓవర్ పనులకు త్వరలో రీ టెండర్ పిలుస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. వర్షాకాలంలో ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా రహదారి మరమ్మతులు చేపడతామన్నారు. అసెంబ్లీ ప్రాంగనంలో మంత్రి కోమటిరెడ్డి మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ప్రతిపక్ష పాత్ర కీలకమైందని.. కేసీఆర్ అసెంబ్లీకి రానప్పుడు ఆ పార్టీపై ఆశలు వదులుకున్నారనే కదా అని అభిప్రాయం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్రావు ముగ్గురు కలిసి రేవంతడ్డిని ఓడించలేకపోయారన్నారు. సీఎం రేవంతడ్డి ఫారిన్ వెళితే.. చూసుకోవడానికి తానున్నానని.. భారాసకు తానొక్కడినే చాలని కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. బండ్ల కృాఎష్ణమోహన్రెడ్డి భారాస ఛాంబర్కు వెళ్లినంత మాత్రాన పార్టీలో చేరినట్లా అని ప్రశ్నించారు. కేటీఆర్ కూడా నా ఛైర్ దగ్గరకు వచ్చి మాట్లాడారు. ఆయన కూడా కాంగ్రెస్లో చేరినట్లేనా అని ఎదురు ప్రశ్నించారు. త్వరలో ప్రధానిని కలిసి రాష్ట్ర రహదారుల కోసం నిధులు అడుగుతామని పేర్కొన్నారు. భారాస ఎత్తేసిన అన్ని వ్యవసాయ పనిముట్లకు సబ్సిడీ ఇస్తాని వివరించారు.

## తులం బంగారం ఎప్పుడిస్తారు ?

**ఎమ్మెల్యే కోవా లక్ష్మి**



హైదరాబాద్ తెలంగాణ బ్యూరో: ప్రతిపక్ష సభ్యులను ప్రభుత్వం చిన్నచూవు చూడొద్దని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి కోరారు. అభివృాఎద్ధి మమ్ములను ముందుకు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మంగళవారం శాసనసభలో జరిగిన చర్చలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎమ్మెల్యేలకు నిధులు ఇవ్వలేదని, సీడీపీ నిధులు10కోట్లు కేటాయిస్తే అభివృాఎద్ధి పనులు నియోజకవర్గాల్లో చేసుకుంటామన్నారు. సీఆర్పీలు, ఆశావర్కర్లకు వేతనాలు పెంచాలని, ఉద్యోగులకు పీఆర్సీ ఇవ్వాలన్నారు. అంగన్ వాడీ టీచర్లకు 18వేలు ఇస్తామన్నారని ఎప్పటి నుంచి ఇస్తారో చెప్పాలన్నారు. మహిళలకు రూ.2500తో పాటు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద లక్షతో పాటు తులం బంగారం ఎప్పటి నుంచి ప్రారంభిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. న్యూట్రీషియన్ కిట్, కేసీఆర్ కిట్ ప్రారంభించాలన్నారు. కుమరం భీం ప్రాజెక్టుకు నిధులు కేటాయించి పెండింగ్ పనులతో పాటు కాల్వల పనులు పూర్తి చేయాలని, ఈ ప్రాజెక్టుతో ఆసిఫాబాద్తో పాటు కాగజ్ నగర్, సిర్పూర్ మండలాల్లోని 45 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. హుండీ బ్రిడ్జీ సైతం నిర్మించాలని, వట్టి వాగు, చెలిమెల వాగు ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరారు. సమ్మక్క సారక్కతో పాటు జోడేఘాట్కు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. తండాలకు రోడ్లు లేవని వాటికి నిధులు కేటాయించాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## అసెంబ్లీలో స్కిల్ యూనివర్సిటీ బిల్లు

కొడంగల్: కొడంగల్‌లో ఏర్పాటు చేయనున్న స్కిల్ యూనివర్సిటీకి సంబంధించిన బిల్లును రాష్ట్ర ప్రభుత్వం నేడు అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా యువతకు అధునాతన పరిజ్ఞానం అందించడమే కాకుండా నైవుణ్యాలను కూడా పెంపొందించాలనేది ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు. దీనిని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదన్నారు. బిల్లును ఆయన శాసనసభలో ప్రవేశపెట్టారు. అయితే, ఈ యూనివర్సిటీ ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఏర్పాటు కానున్నది. ఈ వర్సిటీ ద్వారా రాష్ట్రంలో ఆర్థికాభివృాఎద్ధితోపాటుగా ఉద్యోగ కల్పన దిశగా ప్రభుత్వం ముందడుగు వేసిందంటూ మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. నైవుణ్య యూనివర్సిటీని ఆర్థిక ప్రణాళికల వ్యూహాత్మక పెట్టుబడిగా ఆయన అభివర్ణించారు.

## మా జిల్లాను మహారాష్ట్రలో కలిపేయండి

**● అసెంబ్లీ సాక్షిగా సిర్పూర్ ఎమ్మెల్యే ఆవేదన.!**
**● దశాబ్దాలు గడిచిన మా ప్రాంతం అభివృద్ధికి నోచుకోవడం లేదు**
**● స్వరాష్ట్రం సిద్ధించినా అట్టడుగున ఉండిపోయాం**
**● కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కూడా మార్పు రాలేదు**

హైదరాబాద్.... దశాబ్దాలు గడిచిన మా ప్రాంతం అభివృాఎద్ధికి నోచుకోవడం లేదని.. స్వరాష్ట్రం సిద్దించిన ఇంకా తమ ప్రాంతం అభివృాఎద్దికి అట్టడుగున ఉండిపోయిందని.. గత దశాబ్ద కాలంలో అభివృాఎద్దికి నిధులుఇవ్వలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కూడా మార్పు రాలేదని.. ఇప్పుడుకూడా నిధులు కేటాయించని పక్షంలో తమ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాను మహారాష్ట్రలో కలిపేయండంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు. సాగునీటి రంగం, సివిల్ సప్లైస్ పై జరిగిన పద్దుల చర్చ సందర్భంగా మాట్లాడిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.. వెనుకబడిన తమ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకు నిధులు కేటాయించని పక్షంలో పక్కనే ఉన్న మహారాష్ట్రలో తమ జిల్లాను కలిపేయమని డిమాండ్ చేశారు. తమ ఆవేదనను సభ ముందు ఉంచే ప్రయత్నం చేస్తున్నామని, వెనుకబడిన ప్రాంతాల అభివృాఎద్ధి కోసం శాసనసభ కమిటీ వేయాలని, వెనకబాటుతనంపై అధ్యయన మరియు పరిష్కార మార్గాలు సూచించాలని కోరారు. తమ నియోజక వర్గానికి వర ప్రదాని అయిన ప్రాణహిత తుమ్మిడి హెట్టి వద్ద డా.బి.ఆర్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మించాలని, జగన్నాథ్ వూర్ ప్రాజెక్టు, అడ ప్రాజెక్టు కాలువల పనులను వెంటనే పూర్తిచేయాలని , పిపిరావు ప్రాజెక్టు వూడిక తీసి 11 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వం కేవలం దక్షిణ తెలంగాణకు నీళ్లు తరలించి ఉత్తర తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని, వాటిని సవరించాలని కోరారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పలు రోడ్ల నిర్మాణం కోసం రూ.12 కోట్ల నిధులు అటవీ శాఖకు చెల్లించాలని కోరారు. ఇవేమి ఇవ్వలేని పక్షంలో తెలంగాణ నుండి కొమురంభీం జిల్లాను మహారాష్ట్ర లో కలిపేయాలని.. కనీసం ఆ రాష్ట్రంలో చేరితే అయిన మా ప్రాంతం అభివృాఎద్ధి చెందుతుందేమో అని ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రతిపక్ష ఎంపీలను బెదిరిస్తున్న కేంద్ర మంత్రులు

- పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి అవమానం
- గతంలో పార్లమెంట్ లో ప్రతి అంశంపై చర్చోపచర్చలు
- విలువలు ప్రజా ప్రతినిధుల్లో లోపించటం శోచనీయం
- ప్రజలకు సురక్షిత,సుభిక్షపాలన అందించటమే ఇరుపక్షాల ధర్మం
- రాష్ట్ర శాసన సభల్లోనూ ఇదే తంతు కావటం గమనార్హం

డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్
9849328496

పార్లమెంట్ అనేది దేశ ప్రజల అవసరాలు,ఆకాంక్షలు తీర్చటం కోసం శాసనాలు,చట్టాలు చేసే సభ. అందుకే వాటిని శాసన సభలు, లేదా చట్టసభలు అంటారు. సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు తమ ప్రతినిధులను ఎన్నుకుంటారు. అధికార పార్టీ నుండి ప్రధాన మంత్రి నాయకత్వంలో మంత్రివర్గం ఏర్పడుతుంది. ఈ మంత్రి మండలి ప్రభుత్వ పక్షంగా తమ పార్టీ విధానాలకు అనుగుణంగా చట్టాలు రూపొందిస్తుంది. మిగతా విపక్ష పార్టీలు ప్రభుత్వ పథకాలు ప్రజల సంక్షేమానికి ఉపయోగ పడేలా ప్రజల తరపున ప్రభుత్వ పథకాల రూపకల్పనలోను వాటి అమలులోనూ లోపాలను ఎత్తి చూపి అధికార పార్టీకి తగిన సూచనలు,సలహాలను ఇస్తుంది. అధికార పక్షం,ప్రతిపక్షాల ఉమ్మడి లక్ష్యం ప్రజా సంక్షేమమే. పరస్పర సహకారంతో వాద,ప్రతివాదాలతో చర్చలు క్షుణ్ణంగా జరిపి ప్రజలకు సురక్షిత,సుభిక్షపాలన అందించటమే ఇరుపక్షాల ధర్మం. రాజ్యాంగ విధికూడా. ఒకప్పుడు జవహర్లాల్ నెహ్రూ, పిలు మోడీ, కృష్ణమీనన్,వాజపేయి, వెంకయ్యనాయుడు, మధుదండావతే, సుష్మాస్వరాజ్, సోమ్ నాథ్ చటర్జీ ,లాలు ప్రసాద్ యాదవ్, శశిథరూర్, జార్జి ఫెర్నాండేజ్ మొదలైన ఉద్ధండులు సభలో మాట్లాడుతంటే పార్టీలకు అతీతంగా వారి మాటలు శ్రద్ధగా ఆలకించేవారు. వారిని అందరూ గౌరవించే వారు. వారు చర్చలకు వచ్చేటప్పుడు పార్లమెంట్ లైబ్రరీలో అధ్యనం చేసి,నోట్స్ రాసుకొని సంసిద్ధంగా ప్రిపేరయి వచ్చేవారు. ఈ నేపథ్యంలో చర్చల సందర్భంగా అధికార,ప్రతిపక్షాల మధ్య వాదోపవాదాలు హాట్,హాట్ గా జరిగేవి. విమర్శ,ప్రతి విమర్శలు ఉండేవి. అయితే వాటిని సభ్యులు సహృదయంతో స్వీకరించేవారు. చర్చ అనేది చర్చించే బిల్లుకు సంబంధించిన 'విషయ నిష్ట' కలిగి ఉండేది. సభలో వాతావరణం వేడెక్కినప్పుడు సంస్కారవంతమైన సరస సంభాషణలు, చలోక్తులు,హాస్యం, సామెతలు,కవిత్వం,వ్యంగ్య సంభాషణలతో సభలో నవ్వుల పువ్వులు పూయించేవి. వాతవరణం చల్లబడేది. ఆ వార్తలు వార్తా పత్రికలలో చదివినా, రేడియోలో వార్తలు విన్నా శ్రోతలను కూడా అలరించేవి. శాసన సభలో కొన్ని సార్లు చర్చల సందర్భంగా ఆవేషకావేషాలతో పెద్దగా అరుచుకోవటం, జరిగినా పొరపాటున నోరు జారినా బేషజాలకు పోకుండా మంచి సంస్కారంతో సభకు క్షమార్పణ చెప్పేవారు. సభా గౌరవాన్ని కాపాడే వారు. కొన్ని సార్లు సభ్యుల కోరిక మేరకు అభ్యంతరకరమైన మాటలు దొర్లి ఉంటే రికార్డుల నుండి స్పీకర్ తొలగించేవారు. శాసన సభ బయట సహోదర భావంతో, మిత్రులుగా విభిన్న పార్టీల వారు పరస్పర గౌరవాన్ని కలిగి మసులు కొనేవారు. ఇటీవల కాలంలో ఈ విలువలు ప్రజా ప్రతినిధుల్లో లోపించటం శోచనీయం. ప్రజాస్వామ్య జీవితానికి,పార్లమెంట్ గౌరవానికి వారి ప్రవర్తన చేటు తెస్తుంది. పరస్పర దూషణలు, నిందెలు,ఎదుటి వారిని మాట్లాడనివ్వకుండా మాటిమాటికి అడ్డు తగలటం, బల్లలు చరచటం, నినాదాలు,కేకలు,ప్లేకార్డుల ప్రదర్శన. ఆత్మస్తుతి,పరనింద,నినాదాలు,వెల్ లోకి దూసుకు రావటం, బిల్లు ప్రతులు చింపట, మైకులు విరవటం మొదలైనవి తారాస్థాయికి చేరుకున్నాయి. సభలంటే ఇలాగే ఉండాలేమో అన్నంతగా విద్యాసంస్థల్లో జరిపే "మాక్ పార్లమెంట్"ల లో కూడా ఇలాంటి దృష్యాలే దర్శనంఇస్తున్నాయి. మొన్న లోక్ సభలో ప్రతిపక్ష ఎంపీలపై కేంద్ర మంత్రులు బెదిరింపు చర్యకు దిగుతున్నారని..తమకు రక్షణ కల్పించి సంబంధిత మంత్రులపై తగిన చర్యలు తీసుకోవాలని లోక్ సభ స్పీకర్ 'ఓం బిర్లా' కు కాంగ్రెస్ పార్టీ ఉప నాయకుడు 'గౌరవ్ గొగోయ్' ఒక లేఖలో విజ్ఞప్తి చేశారు. అలాగే,రోజు రోజుకు లోక్ సభలో పార్లమెంటరీ ప్రవర్తనా ప్రమాణాలు దిగజారి పోతున్నాయని ఆ లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న వర్షాకాల సమావేశాల్లో ఇలాంటి అనేక ఉదాహరణలు చోటుచేసుకున్నాయని ఆలేఖలో తెలిపారు. ఇలాంటి సంఘటనలు జరగటం విచారకరం. ప్రతిపక్ష పార్టీల ఎంపీలపై తరచుగా ప్రభుత్వ మంత్రులే అన్ పార్లమెంటరీ,అభ్యంతరకరమైన బెదిరింపు వ్యాఖ్య చేస్తున్నారని చెప్పారు. ఇలాంటి మంత్రులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నెల 26న భూపేందర్ సింగ్ హుడాపై కేంద్రమంత్రి 'రాజీవ్ రంజన్ సింగ్ ' బెదిరింపు పదజాలాన్ని ఉపయోగించారని, ఈనెల 25న సోనియాగాంధీని ఉద్దేశించి మంత్రి ' ' ' రవ్ నీత్



సింగ్ బిట్టు' అన్ పార్లమెంటరీ భాషను ఉపయోగించారని గుర్తు చేశారు. అదే విధంగా ఈ నెలలు 25న 'మతపరమైన భాష'ను ఉపయోగిస్తూ బిజెపి ఎంపీ నిషికాంద్ దూబే ప్రసంగం చేశారని తెలిపారు. ఈ సంఘటనలు జరిగినప్పుడు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి సభలో ఉన్నప్పటికీ తన సహచరులను అదుపు చేయలేకపోవడం గమనించి నిరాశకు గురయ్యారని లేఖలో 'గొగోయ్' పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వ విధానాలను సమావేశాలను, నిబంధనలను పట్టించుకోకపోవడంపై స్థిరంగా ఉందని విమర్శించారు. సభలో ప్రతి సభ్యునికి వారి వారి నియోజకవర్గాలకి సంబంధించిన సమ్యస్యలను ప్రస్తావించి వారి వాణి కి ప్రాతినిధ్యం వహించే విషయంలో సమాన బాధ్యత ఉంది. అభిప్రాయ భేదాలు అగౌరవానికి దారి తీయకూడదు' అని తెలిపారు.' సభకు సంరక్షకుడిగా ప్రవర్తనా నియమావళిని మీరు సమర్థిస్తారని, ఏ సభ్యుడు కూడా పార్లమెంటు నిబంధనలను ఉల్లంఘించేలా అనుమతించారని నేను ఆశిస్తున్నాను. ఈ విషయంలో మీరు జోక్యం చేసుకోవాలని నేను కోరుతున్నాను. ఈ దురదృష్టకరమైన ప్రకటనలు చేస్తున్న పార్లమెంట్ సభ్యులపై మీరు వెంటనే చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాను' అని తెలిపారు. ఇలాంటి అప్రాజాస్వామిక ప్రవర్తన మన దేశ ప్రతిష్టకు భంగకరం. పార్లమెంట్ గౌరవ స్పీకర్ ఓం బిర్లా ఈవిషయంలో ఏలాంటి చర్యలు చేపడతారో వేచి చూడాలి. దేశంలోని ఇతర రాష్ట్ర శాసన సభలు కూడా పార్లమెంట్ లో జరిగే అవక్షణాను అనుకరించి ఇంకా అధ్వాన్నంగా సభా కార్యక్రమాలను నడుపుతున్నాయి. సభల్లో వ్యక్తిగత నిందలు,పరస్పర దూషణలు అదుపు తప్పుతున్నాయి. టివిలో ప్రత్యక్ష ప్రసారాలను చూడాలంటే నే అసహ్యం వేస్తుంది.

# బహుజనులని బలి తీసుకున్న బడ్జెట్

- 90% పైగా ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ లకు కనిపించని తగిన కేటాయింపులు
- జనాభా దామాషా ప్రకారం కానరాని నిదులు
- దొరలు అభివృద్ధి చెందితే అంతా అభివృద్ధి చెందినట్టా?
- వైద్యపరమైన కేటాయింపులు వైద్య సిబ్బంది జీతభత్యాలకు సరిపోతుంది
- విద్యాసంస్థలకిచ్చిన నిధుల పరిస్థితి కూడా అంతే

బి పుల్లెంల గణేష్
9553041549

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన 2024బి25 ఆర్థిక బడ్జెట్ ని క్షుణ్ణంగా గమనిస్తే అది 10% లేని పెట్టుబడి దారులు,భూస్వాములు అగ్రకుల పాలకవర్గాలైన రెడ్డి వెలమ కమ్మ కాపు కరణం దొరలని మరింత బలవంతులను చేసేదిగా 90% పైగా ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ లను మరింత బలహీనులు చేసేదిగా ఉన్నదని స్పష్టమవుతున్నది. ఎందుకనగా ఏ దేశంలో ఐన, ఏ రాష్ట్రంలో ఐన ఒక సగటు మనిషి బతకాలంటే ప్రాథమికంగా కావలసిన మౌలిక సదుపాయాలైన విద్యా, వైద్యం, ఉపాధి, ఇల్లు, భూమి అని జగమెరిగిన సత్యం. మరి తెలంగాణలోని సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక అంశాలను పరిశీలిస్తే తెలంగాణ సామాజిక వ్యవస్థలో సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా సాంస్కృతికంగా అభివృద్ధిలో ఉన్నది 10% లేని రెడ్డి వెలమ కమ్మ కాపు కరణం దొరలే అని అదేవిధంగా అభివృద్ధికి దూరంగా ఉన్నది 90% బీసీ ఎస్సీ ఎస్టీ లే నని స్పష్టమవుతున్నది మరి అలాంటప్పుడు తెలంగాణ సామాజిక వ్యవస్థలో జనాభా దామాషా ప్రకారం చూసుకుంటే మూడున్నర కోట్ల మంది బీసీ ఎస్సీ ఎస్టీ లు ఉండగా అణగారిన వర్గాల సంక్షేమ,అభివృద్ధి కోసం బడ్జెట్లో కేటాయించిన ఆదాయం ఒకసారి గమనిస్తే ఎస్సీ సంక్షేమం కోసం 33,124 కోట్లు, ఎస్టీ సంక్షేమం కోసం 17,056 కోట్లు, బీసీ సంక్షేమం కోసం 9,200 కోట్లు కేటాయించారు అంటే తెలంగాణ బడ్జెట్లో అణగారిన కులాల కోసం 90% కేటాయించకపోగా 50% కూడా కేటాయించలేదని లెక్కలతో సహా నిరూపణ కాపాడుతున్నది. అంటే తెలంగాణ సామాజిక వ్యవస్థలో 3 నుండి 4 శాతం ఉన్న రెడ్ల నాయకత్వంలోని అగ్రకుల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వానికి బీసీ ఎస్సీ ఎస్టీల సంక్షేమ అభివృద్ధి పట్ల ఉన్న చిత్తశుద్ధి, నిబద్ధత ఉండదని తేటతెల్లం ఐనది. తెలంగాణ నూతన బడ్జెట్ లో బీసీ ఎస్సీ ఎస్టీ ల సంక్షేమ, అభివృద్ధి కోసం మొత్తంగా 59,380 కోట్లు కేటాయించారని స్పష్టమతున్నది. ఒక్కసారి విద్యారంగాన్ని గమనిస్తే మొన్నటి బడ్జెట్లో 21,292 కోట్లు కేటాయించారు మరి ఆ డబ్బులు ప్రభుత్వ ఉపాధ్యాయులు, గెస్ట్ ఫ్యాకల్టీ, ఒప్పంద ఉద్యోగస్తులు మరియు ఆయా ప్రభుత్వ రంగ విద్యాసంస్థలలో పనిచేస్తున్న సిబ్బంది జీతభత్యాలకె ఈ డబ్బులు సరిపోయేలా ఉన్నాయి. అంటే ప్రభుత్వ ఆధ్వర్యంలో లోని విద్యాసంస్థలలో విద్యనభ్యసిస్తున్న 90% బీసీ ఎస్సీ ఎస్టీల విద్యార్థుల గొప్ప భవిష్యత్తు కోసం అత్యాఆధునిక సాంకేతికతని జోడించి విద్యను బోధించారని స్పష్టమవుతున్నది. అంటే అణగారిన వర్గాల విద్యార్థుల విద్య పట్ల అగ్రకుల తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిన్న చూపు అర్థమవుతున్నది. ఇక వైద్య రంగాన్ని గమనిస్తే మొన్నటి బడ్జెట్లో 11,468 కోట్లు కేటాయించారు మరి ఈ డబ్బులు కూడా ఆయా ప్రభుత్వ ఆధ్వర్యంలోని వైద్యశాలలో పనిచేస్తున్న ప్రభుత్వ వైద్యుల మరియు వైద్య సిబ్బంది జీతభత్యాలకు సరిపోయేలా ఉన్నాయి అంటే అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్ లో అత్యఆధునికమైన పరికరాలను ఉపయోగించి వైద్యాన్ని అందిచరని స్పష్టమవుతున్నది. మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే ప్రభుత్వ దవాఖానల్లో చూయించుకునేది మొత్తం 90% బీసీ ఎస్సీ ఎస్టీ లు కావడమే గమనర్హం అంటే అణగారిన వర్గాలు పొందే ప్రభుత్వ హాస్పిటల్స్ పట్ల తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతున్నది. ఇక ఉపాధి రంగానికి వస్తే కార్మిక మరియు ఉపాధి రంగానికి మొన్నటి తెలంగాణ బడ్జెట్లో 882 కోట్లు కేటాయించారు. మరి ఈ డబ్బులతో తెలంగాణ సమాజంలో 50 లక్షల పైగా ఉన్న నిరుద్యోగుల జీవితాలని ఏ విధంగా మెరుగుపరచబోతున్నారో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న ప్రణాళిక ఏంటో స్పష్టం చేయకపోవడం నిరుద్యోగుల్లో కూడా 90% పైగా బీసీ ఎస్సీ ఎస్టీ వ్యక్తులు ఉండడమే గమనర్హం అంటే అణగారిన వర్గాల నిరుద్యోగుల జీవితాలని గొప్పగా తీర్చిదిద్దాలనే సంకల్పం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని స్పష్టం అవుతున్నది. ఇక గృహ రంగాన్ని పరిశీలిస్తే మొన్నటి బడ్జెట్లో 9,184 కోట్లు కేటాయించారు మరి ఈ ఆదాయంతో తెలంగాణలో సొంత ఇల్లు లేని బీసీ ఎస్సీ ఎస్టీ లే లక్షల కుటుంబాలున్నాయి. మరి బడ్జెట్లో కేటాయించిన ఆ డబ్బులు నిరుపేదలైన అణగారిన వర్గాలకి గృహాలు కట్టించడానికి సరిపోతాయా అంటే..? చాలా కష్టంతో కూడిన పని. ఇక భూ పంపిణీ విషయానికొస్తే అసలు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉచిత భూ పంపిణీ పట్ల ఎలాంటి వైఖరి లేదని గమనించాలి..? ఎందుకంటే ఎన్నికల ప్రచారంలో కూడా మరియు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాక కూడా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం భూమి లేని నిరుపేదలైన కుటుంబాలని గుర్తించి ఉచిత భూ పంపిణీ చేస్తామని ఎక్కడ కూడా హామీ ఇవ్వలేదు, అంటే తమ సొంత వ్యవసాయ భూమిలో సాగు చేస్తూ తమ కాళ్ళ పై ఆత్మగౌరవంతో బతకాలనుకునే నిరుపేదలైన బీసీ ఎస్సీ ఎస్టీ లకు ఎలాంటి సాగు భూమి రాదని



స్పష్టమవుతున్నది. అణగారిన వర్గాల అభివృద్ధి పట్ల ఒక కాంగ్రెస్ పార్టీకి మాత్రమే కాదు అన్ని అగ్రకుల పార్టీలకి చిత్తశుద్ధి, నిబద్ధత ఉండదని నిరూపణ ఐనది.

అదే ధర్మ సమాజ్ పార్టీ(డిఎస్పి) వ్యవస్థాపక అధ్యక్షులు డా. విశారదన్ మహారాజ్ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 90% బీసీ ఎస్సీ ఎస్టీల మరియు అగ్రకుల ప్రజాస్వామ్య వాదుల పక్షాన ఎన్నికల బరిలో నిలిచి ఏ పార్టీ కూడా ఇవ్వని గొప్పనైన మేనిఫెస్టోని విడుదల చేయడం జరిగింది. మొన్నటి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా విశారదన్ మహరాజ్ విడుదల చేసిన మేనిఫెస్టోలో విద్యా వైద్య ఉపాధి ఈ మూడు రంగాలకే దాదాపు ఒక లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఎందుకంటే 75 సంవత్సరాల నుండి ఈ దేశాన్ని, రాష్ట్రాన్ని పాలిస్తున్న అగ్రకులాల అసమర్థ పాలన వల్ల 90% బీసీ ఎస్సీ ఎస్టీ లకు సరైన విద్యా వైద్యం ఉపాధి దొరకడం లేదని కాబట్టి అణగారిన వర్గాల జీవితాలని గొప్పాగా అభివృద్ధి పథంలో నడపడానికి విద్యా వైద్య ఉపాధి రంగాలే కీలకమని భావించి ఒక్కో రంగానికి 33,000 చొప్పున మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. ఇక గృహ రంగ విషయానికి వస్తే తెలంగాణ సమాజంలో ఇల్లు లేని నిరుపేద వ్యక్తులైన కుటుంబాలని గుర్తించి సౌకర్యవంతమైన నాలుగు గదులతో కూడిన అద్భుతమైన ఇంటిని నిర్మించి ఉచిత పంపిణీ చేస్తామని మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. ఇక భూ పంపిణీ విషయానికొస్తే తెలంగాణ సమాజంలో 10 శాతం లేని రెడ్డి వెలమ కమ్మ కాపు కరణం దొరల కబంధహస్తాల్లోని 90% సాగుభూమి ఉన్నదని, 90% బీసీ ఎస్సీ ఎస్టీ లకు సరిపడా సాగుభూమి లేదు. కాబట్టి భూమి లేని నిరుపేద కుటుంబాలకు సాగునీటితో కూడిన ఒక ఎకర ఉచిత భూ పంపిణీ చేస్తామని మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది. అంటే దీనిని బట్టి అగ్రకులాల నాయకత్వంలోని అగ్రకుల పార్టీలకి, అణగారిన వర్గాల నుండి వచ్చిన డా. విశారదన్ మహారాజ్ నడుపుతున్న ధర్మ సమాజ్ పార్టీకి తెలంగాణలోని ప్రజల సంక్షేమ, అభివృద్ధి పట్ల ఎలాంటి విధివిధానాలు ఉన్నాయో ఓటర్లు గమనించి భవిష్యత్తులోనైనా కుల, మతాలకతీతంగా చైతన్యంతో ఆలోచించి తెలంగాణ సమాజంలో తొంభై శాతం ఉన్న బీసీ ఎస్సి ఎస్టీ లు తమకి తగ్గ ప్రభుత్వాన్ని ఎన్నుకోకుంటే అగ్రకుల పార్టీల నాయకుల తప్పుడు హామీలను, మాయమాటలు నమ్మి బహుజనుల జీవితాన్ని స్వయంగా బలి ఇచ్చుకున్న వారు అవుతారని చరిత్ర లెక్కిస్తుందని విషయాన్ని గమనించాలి.

# పెద్దవాగు ప్రాజెక్ట్ గండి నష్టాన్ని ఎవరు భరిస్తారు?

నీటి పారుదల ప్రాజెక్ట్ కు గండిపడితే నష్టపోయేది ప్రజలు. అందులో ప్రాణాలు కోల్పోయే వారు కొందరైతే,సర్వ%శీ% కోల్పోయి నిరాశ్రయులు అయ్యేవారు చాల మంది ఉంటారు. ఇక ప్రభుత్వ యంత్రాంగం,మంత్రులు,ఎమ్మెల్యేలు ఊరడింపుగా పర్యటనలు,యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు, విచారణ కమిటీలు వేసి భాద్యులపై చర్యలు తీసుకుంటామని ప్రగల్భాలు పలకడం పరంపరంగా సాగుతుంది. ఇంజనీర్ లతో రీసర్వే చేయించి భవిష్యత్తులో ఎన్ని వరదలు వచ్చినా తట్టుకునే విధంగా పునర్నిణానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇస్తారు. కాని ఆచరణలో ముందస్తుగా ప్రాజెక్ట్ రక్షణ గురించి తీసుకోవలసిన చర్యల గురించియంత్రాంగం మరియు పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నిజంగా ప్రకృతి వైపరీత్యాల వలన ప్రాజెక్ట్ కు గండిపడితే దురదృష్టముగా సరిపెట్టుకోవడం సహజం. కాని మానవతప్పిదంగా,నీటి పారుదల శాఖ సంస్థాగత తప్పిదంగా, ప్రభుత్వ తప్పిదంగా ప్రాజెక్ట్ కు గండి పడితే తప్పకుండా సమీక్షించుకుని చర్యలు తీసుకుంటూనే భవిష్యత్తు కార్యాచరణకు పూనుకోవాలి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట మండలం గుమ్మడవల్లి గ్రామ సమీపంలో పెద్దవాగు (కొమురంభీం అసిఫాబాద్ జిల్లాలో కూడా పెద్ద వాగు ఉన్నది.)పై 1975 న దాదాపు 6 టీఎంసీ(థౌసాండ్ మిలియన్ క్యూబిక్ ఫీట్/ వెయ్యి శతకోటి అడుగుల నీరు)ల నీటి సామర్థ్యం గల మీడియం ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణమును ప్రారంభించి 1981 లో వినియోగంలోకి తెచ్చారు. భూమి కట్ట పొడవు 2,468 మీటర్లు (దాదాపు రెండున్నర కిలోమీటర్లు),మట్టి కట్ట ఎత్తు 15.10 మీటర్లు,స్పిల్వే (నది ప్రవాహా వెడల్పు) పొడవు47 మీటర్లు, స్పిల్వేకు మూడు షట్టర్స్ /వరద గేట్లను బిగించారు. ఒకొక్క గేటు ఎత్తు 6.1 మీటర్లు , వెడల్పు 12.2 మీటర్లతో అమర్చారు. హెడ్ రెగ్యులేటర్ తోపాటుగా పంటపొలాలకు నీరు ప్రవహించడానికి స్లూయిస్(తూములను)బిగించి కుడి,ఎడమ కాలువలను ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 2,360 ఎకరాలకు,ఆంధ్రప్రదేశ్ లో 13,640 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఇంకా అశ్వారావుపేట మండలంలోని 27 గ్రామాలకు ఫ్లోరైడ్ రహిత మంచినీటి పథకం కింద తాగునీరు సరఫరా అవుతోంది. అవిభక్త ఆంధ్రప్రదేశ్ లో ప్రాజెక్టుకు మరమ్మతులు చేసినప్పటికి ప్రభుత్వ యంత్రాంగం అవినీతికి పాల్పడి సక్రమముగా రిపేర్ లను చేయించలేదని ఆరోపణలు వచ్చినవి. 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ%శీ% అనంతరం పెద్దవాగు ప్రాజెక్ట్ ఆపరేషన్ అండ్ మేయింటనెన్స్ పనులు మరింత నిర్లక్ష్యానికి గురైనవి. 2021 అక్టోబర్ 11న జరిగిన ""గోదావరి రివర్ మేనేజుమెంట్ బోర్డ్ " 12వ ప్రత్యేక సమావేశంలో పెద్దవాగు ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి టెకోవర్ చేసే ప్రాతిపాదన వచ్చింది. కాని పెద్దవాగు ప్రాజెక్ట్ ఆయకట్టు పోలవరం ప్రాజెక్టు ముంపు మండలాలైన వేలేరుపాడు, కుక్కునూరులో ఉన్నందున, ఇతర కారణాల వలన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు రాలేదని తెలిసింది. వేసవి కాలంలో పెద్దవాగు ప్రాజెక్టులో నీటి నిలువలు తక్కువగా ఉంటాయని స్థానిక ప్రజలు చెప్పుచున్నారు. దానివలన స్పిల్ వే గేట్ల వైర్ రోప్,బోల్ట్ కనెక్షన్ లు,కార్డ్ మౌంటెడ్ హాయిస్ట్ భాగాలను,స్టీల్ క్లాంపింగ్ బార్స్ , సైడ్ సీల్ ప్లేట్స్ మధ్య ఉన్న క్లియరెన్స్ ను,గేర్స్ , ట్రూనియన్ పిన్స్,కాంస్య బెరింగ్స్, లుబ్రైట్ మరియు ఫైబర్ గ్లెయిడ్స్,రోలర్స్ గ్రీసింగ్, గేట్ల మన్నికను, లూబ్రికేషన్, గ్రీసింగ్, పెయింటింగ్స్ మొదలగు ప్రివేంటీవ్ మేయింటనెన్స్ పనులు చేసి గేట్లను పైకి, కిందకు ఆపరేట్ చేసి సులువుగా పైకి లేస్తున్నాయా ? లేదా తనిఖీ చేసుకునే అవకాశం ఉన్నది. ఈ పనులకు వేల రూపాయల బడ్జెట్ అవసరం లేదు. మానవ సాంకేతిక శ్రమ,నిబద్ధత అవసరం. స్పిల్ వే గేట్ల ఆపరేటింగ్ మేయింటనెన్స్ పనులు చేసి ఉంటే గేటు పైకి లేవకుండా మొరాయించి ఉండేది కాదు. ఎందుకంటే ?2023 జులై 27 న కడెం ప్రాజెక్ట్ కు ఉన్న 18 వరద గేట్లలో మొరాయించిన నాలుగు గేట్లను స్థానిక యువకులు ప్రాణాలకు తెగించి పైకి ఎత్తి ప్రాజెక్టును కాపాడినారు. ఇక భారీ వర్షాల కారణంగా ఆంధ్రప్రదేశ్ లోని బుట్టాయిగూడెంలో పలు నీటి



ట్యాంక్ లు తెగిపోవడంతో భారీగా ప్రాజెక్ట్ లోకి ఇన్ ఫ్లో పెరిగడం వలన,స్పిల్ వే మూడు గేట్లలో ఒక గేటు మొరాయించడం వలన ప్రాజెక్టుకు గండి పడిందని ప్రభుత్వం చెప్పుచున్నది. పెద్దవాగు ప్రాజెక్ట్ నిర్వహణ ఇంజనీర్ లకు పెద్దవాగు పరివాహక ప్రాంతంలో ఉన్న చెరువులు, వాటర్ డ్యామ్ ల గురించి తెలిసీ ఉండే అవకాశం ఉన్నది. అలాగే అట్టి నీటి వనరులు తెగిపోయిన విషయం పోన్ ద్వారా తెలిసే అవకాశం ఉన్నది. కాబట్టి నీటిపారుదల శాఖ అధికారులు వర్షపాతాన్ని, పెద్దవాగు ప్రాజెక్ట్ ఇన్ ఫ్లోను ముందస్తుగానే అంచనా వేసి అప్రమత్తంగా వ్యవహరించి సకాలంలో స్పిల్ వే గేట్లను పైకి లేపినట్లయితే పెద్దవాగు ప్రాజెక్ట్ సురక్షితంగా ఉండేది. ఎందుకంటే ? 2024 జులై 18న దాదాపు సాయంత్రం 4 గంటల సమయంలో ప్రాజెక్ట్ కట్ట పైనుండి వరద ప్రవహించి 7 ు45 గంటల ప్రాంతంలో కట్ట తెగిందని తెలుస్తుంది. అంటే దాదాపు ప్రాజెక్ట్ ఇన్ ఫ్లో వాటర్ దాదాపు మూడున్నర గంటలు మట్టి కట్ట పైనుండి ప్రవహించింది. ప్రాజెక్ట్ నిర్వహణ లోపాలు,కమ్యూనికేషన్ స్కిల్స్ ను,సమయస్ఫూర్తి నిర్ణయాలు తీసుకోకపోవడం వలన ప్రాజెక్ట్ కు గండి పడిందని తెలుస్తోంది. ప్రజలు నుండి పన్నుల రూపకంగా బడ్జెట్ ను పోగు చేసి ప్రభుత్వ కార్యకలాపాలు సాగుచున్నవి. దానికి ప్రతిఫలంగా యంత్రాంగం మరియు పాలకులు ప్రజలకు సేవ చేస్తున్నామని చెప్పుకుంటున్నారు. కాని ప్రజలు మాత్రం ప్రభుత్వ యంత్రాంగాన్ని ,పాలకులను కనీసం విధులను నిబద్ధతతో నిర్వహించుతే చాలని కోరుతున్నారు. ప్రాజెక్ట్ గండి వలన రూ.150 కోట్ల నష్టం జరిగినట్లుగా అంచనా వేస్తున్నారు. ఖుష్కి పంటలు నేలమట్టం అయినవి. పశువులు,గోర్లు, మేకలువరదల్లో కొట్టుకుపోయినవి. దాదాపు 18 గ్రామాల ప్రజలు వరద తాకిడి నుండి రక్షించుకోవడానికి కొండలను,ఇంటి పైకప్పులను ఆశ్రయించారు. వరదల్లో చిక్కుకున్న 28 మందిని నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ పోర్స్ వారు పాడారు. ఆశ్వారావుపేట మండలంలోని వేదాంతపురం, రామన్నగూడెం, ఊట్ల పల్లి,పండువారి గూడెం, ఆనంతారం, గాండ్లగూడెం, కొండతోగు, మల్లాయిగూడెం,గుండ్లవల్లి,నారాయణ పురం, యరంగపురం,రంగాపూర్, బుచ్చివారిగూడెం గ్రామాల ప్రజల బీరువాలు,వంటసామాగ్రి,కోడి,దుస్తులు వరదనీటిలో కొట్టుకోపోయాయని ఆవేదన చెందుతున్నారు. రైతులు తమ పంటపొలాల్లో ఇసుక మేటలు వేసినాయని,గండ్లు పడ్డాయని,వాన కాలం యాసంగీ పంటలను నష్టపోతామని ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన ఇసుక మేటలను తొలగించడానికి గండ్లను పూడ్చి మట్టితో పూడ్చడానికి రైతులకు తక్షణ ఆర్థిక ప్యాకేజీని ఇవ్వాలి. వ్యవసాయ కూలీలకు, చేతి వృత్తులను చేసుకునే వారికి నెల రోజులకు సరిపడా బియ్యం,నిత్యావసర సరుకులను అందించాలి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో వ్యవహరించి పెద్దవాగు ప్రాజెక్ట్ పునర్నిణ%శీ% పనులను మన్నికగా వేగవంతం చేసి పూర్తి చేయాలని ఆయకట్టు రైతులు,గ్రామాల ప్రజలు కోరుచున్నారు.

# రికార్డు సృష్టించిన మనూ భాకర్!




ఎట్టకేలకు గత రెండు ఒలింపిక్స్ క్రీడల్లో మూగబోయి ఏ మాత్రం ప్రభావం చూపని భారతీయ తుపాకీ మనూ భాకర్ ' ఫారిస్ ' ఒలింపిక్స్ లో మాత్రం ఓ సింహంలా గర్జించింది. మూడేళ్ళ క్రితం టోక్యో ఒలింపిక్స్ లో భారీ అంచనాలతో బరిలోకి దిగి కనీసం ఫైనల్ చేరుకోకుండానే వెనుదిరిగిన మనూ భాకర్ ఈ మారు మాత్రం తన తుపాకీని ఏ మాత్రం గురి తప్ప నివ్వకుండా అత్యద్భుత ప్రతిభ తో 221 – 7 పాయింట్లు సాధించి ' ఫారిస్ ' ఒలింపిక్స్ లో కాంస్య పతకాన్ని తన ఖాతాలో వేసుకొని మరీ భారతదేశ త్రివర్ణ పతాకాన్ని చాలా సగర్వంగా రెపరెపలాడించింది ఈ మనూ భాకర్. దీంతో కరణం మల్లీశ్వరి ( వెయిట్ లిఫ్టింగ్ ), నైనా నెహ్వాల్ ( బాడ్మింటన్ ), మేరీకోమ్ ( బాక్సింగ్ ), పీవీ సింధు ( బాడ్మింటన్ ), సాక్షి మాలిక్ ( రెజ్లింగ్ ), లవ్లీనా ( బాక్సింగ్ )ల తరువాత ఒలింపిక్స్ క్రీడల్లో భారత్ కు పతకం అందించిన ఏడో మహిళా క్రీడాకారిణిగా ఓ సరి కొత్త చరిత్రను సృష్టించింది ఈ భారత షూటర్ మనూ భాకర్. అంతేకాదు గతంలో తనకు ఎదురైనా చేదు ఫలితాలు, ఘోర ఓటముల నుంచి గుణపాఠాలు నేర్చుకొని గెలుపు వైపు ఎలా పయనించాలో చేసి తన తడఖా చూపించింది ఈ 22 ఏళ్ల మనూ భాకర్. అదేమాదిరి ' నేటి ఓటమే రేపటి గెలుపుకు నాంది ' అనే నీతి నానుడిని చాలా బాగా ఒంటబట్టించుకోన్న మనూ భాకర్ చెక్కు చెదరని ఏకాగ్రత తో గురి తప్పని లక్ష్యంతో ఒక్కో బుల్లెట్ ను 10 మీటర్ల ముందున్న వృత్తం లోకి పంపిస్తూ మూడో స్థానాన్ని సంపాదించి కాంస్య పతకాన్ని సొంతం చేసుకొని అందరి చేత శెభాష్ అనిపించుకోవడమే కాదు యావత్ కోట్లాది మంది భారతదేశ ప్రజానీకాన్ని హర్షాతిరేకాలతో ముంచెత్తింది, మురిపించింది అనే మాట సత్య దూరం కాదు. ఇంకా చెప్పుకుంటూ పోతే ఈ షూటింగ్ క్రీడలో మనూ భాకర్ ఎదిగిన తీరుతెన్నులు,ఆమె సాధించిన అఖండ,అద్వితీయ విజయాలను చూసి మరింత మంది యువ మహిళలోకం ఖచ్చితంగా ఈ షూటింగ్ క్రీడపై మరింతగా మక్కువను పెంచుకునే అవకాశం లేకపోలేదు. ఏదిఏమైనా ఓవరాల్ గా చూస్తే ఒలింపిక్ క్రీడల్లో షూటింగ్ విభాగంలో పతకం గెలిచిన ఐదో భారతీయ షూటర్ గా,తొలి మహిళా షూటర్ గా తన పేరును నాలుగు కాలాల పాటు గుర్తించుకునేలా ఓక గొప్ప చరిత్రను తన పేర చాలా గొప్పగా లిఖించుకుంది ఈ కాంస్య పతాక విజేత ఈ మనూ భాకర్. గతంలో రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్ ( డబుల్ ట్రాప్ ), అభినవ్ బింద్రా ( 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ), విజయ్ కుమార్ ( 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ ), గగన్ నారంగ్ ( 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ) లు ఒలింపిక్స్ క్రీడల్లోని షూటింగ్ విభాగంలో పతకాలను సాధించిన విషయం మనందరికీ విధితమే. ఏమైనా ఫారిస్ వేదికగా షూటింగ్ విభాగంలో మనూ భాకర్ సాధించిన ఈ అసాధారణ,అపూర్వ,చిరస్మరణీయమైన విజయం షూటింగ్ క్రీడలో రాణించాలని కలలు కనే, కోరుకునే ప్రతి యువ మహిళకు ఓ స్ఫూర్తి దాయకం,ఆదర్శ ప్రాయం అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు. అంతేకాదు ఫారిస్ ఒలింపిక్స్ లో కాంస్య పతకం సాధించి యావత్ భారతదేశ మహిళా లోకానికే ఓ గర్వ కారణంగా నిలిచిన మనూ భాకర్ ఎంతైనా శతకోటి అభినందనాలకు పాత్రురాలు అనే మాట అక్షర సత్యం. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకొని షూటర్ మనూ భాకర్ కు మనమంతా ఒక్కసారి హ్యాట్సాఫ్ చెబుదాం! జయహో భారత్!మేరా భారత్ మహాన్! జైహింద్!

– బుగ్గన మధుసూదనరెడ్డి,
9000369660

## బాల్య వివాహాలపై కేరళ కోర్టు తీర్పు ఓ మైలురాయి

మైనర్ ముస్లిం బాలికకు 18 ఏళ్లలోపు వివాహాన్ని నిర్వహించారనే ఆరోపణలపై ఈ నెల15వ తారీఖున కేరళ హైకోర్టు "బాల్య వివాహాల నిషేధ చట్టం మతంతో సంబంధం లేకుండా భారతీయ పౌరులందరికీ వర్తిస్తుంది. బాల్య వివాహాల నిషేధ చట్టం 2006, మతంతో సంబంధం లేకుండా భారతీయ పౌరులందరికీ వర్తిస్తుంది. ప్రతి భారతీయుడు మొదట పౌరుడు. ఆ తరువాత మాత్రమే ఒక మతంలో సభ్యుడు అవుతాడు. పౌరసత్వం మొదటిది. మతం ద్వితీయమైనది." అని తీర్పు ఇవ్వడం చాలా హర్షించదగ్గ విషయం. తీర్పులోని ఒక్కొక్క వాక్యం ఆణిముత్యం లాంటిది. ముందు మనం భారతీయులం అనేది విస్తృత అర్థాన్ని ఇస్తుంది. దేశంలో మతం అనేది వ్యక్తిగతం. దేశం మొత్తం మీద ' ఒకే దేశం – ఒకే చట్టం" గురించి ఆలోచించవలసిన సమయం ఆసన్నమైంది. బాల్య వివాహాలు శతాబ్దాలుగా వివిధ సంస్కృతులు, ప్రాంతాలలో కొనసాగుతున్న ఒక లోతైన సామాజిక సమస్య. బాలల శారీరక, మానసిక, సామాజిక శ్రేయస్సుపై బాల్య వివాహం యొక్క హానికరమైన ప్రభావాలను గుర్తించి అనేక దేశాలు బాలల హక్కులను రక్షించడానికి చట్టాన్ని రూపొందించారు. మన దేశంలో బాల్య వివాహాల సమస్యను పరిష్కరించడానికి, మైనర్ల సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి సమగ్ర చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్గా బాల్య వివాహాల నిషేధ చట్టం 2006లో ఆమోదించబడింది. భారతదేశంలో 2.4 కోట్లకు పైగా బాలవధువులు ఉన్నట్లు నివేదికలు తెలుపుతున్నాయి. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (యన్ యఫ్ హెచ్ యస్) ప్రకారం ప్రపంచంలోని ఆరు కోట్ల బాల్య వివాహాలలో 40 శాతం మన దేశంలోనే జరుగుతున్నాయి. ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఉమెన్ ప్రకారం ప్రపంచంలో బాల్య వివాహాల రేటులో మనదేశం14వ స్థానంలో ఉంది. విభిన్న వివాహ సంప్రదాయాలు, ఆచారాలు ప్రాంతాలు, కులాలు తెగల ఉండడం వలన దేశంలోని వాయువ్య ప్రాంతంలో ఆగ్నేయం కంటే బాల్య వివాహాల రేటు ఎక్కువగా ఉంది. బీహార్, రాజస్థాన్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలో బాల్యవివాహాల రేటు ఎక్కువగా ఉంది. పశ్చిమ బెంగాల్, బీహార్, త్రిపురలలో 20 నుండి 24 వయస్సు గల స్త్రీలలో 40% కంటే ఎక్కువ మంది 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గలవారు ఉన్నారు. కేరళలో 18 ఏళ్లలోపు వివాహం చేసుకున్న మహిళలు 2015-16లో 7.6% నుండి 2019-20లో 6.3%కి చేరుకున్నారు. యన్ యఫ్ హెచ్ యస్ 2019-21 ప్రకారం 20 నుండి 24 మధ్య వయస్సు గల స్త్రీలలో 23% మంది 18 సంవత్సరాల కంటే ముందే వివాహం చేసుకున్నారు. 2005-06 యన్ యఫ్ హెచ్ యస్-3 సర్వేలో 47% నుండి 2015-16 యన్ యఫ్ హెచ్ యస్ సర్వే-4 లో 27 శాతానికి తగ్గాయి. భారతదేశంలో బాల్య వివాహాల ఆచారం మొదటిసారిగా 1929లో బాల్య వివాహ నిరోధక చట్టం 1929 ద్వారా చట్టబద్ధంగా నిషేధించబడింది. ఈ చట్టం 1978లో మహిళలకు కనీస వయస్సును 18 ఏళ్లకు, పురుషులకు 21 ఏళ్లకు పెంచింది. బాల్యవివాహాల నిషేధ చట్టం (2006) 1978 చట్టం స్థానంలో అదే కనీస వయో పరిమితులను కలిగి ఉంది. బాల్యవివాహాలు అమ్మాయిలు, అబ్బాయిలు ఇద్దరినీ ప్రభావితం చేస్తాయి. అయితే ఆడపిల్లలను అసమానంగా ప్రభావితం చేస్తాయి. బాలికల బాల్యాన్ని తుంచి వేస్తాయి. పిల్లలకు విద్య, ఆరోగ్యం, దోపిడీ నుండి రక్షణ లాంటి ప్రాథమిక మానవ హక్కులను నిరాకరిస్తాయి. శిశు మరణాలు, ప్రసూతి మరణాలు, లైంగికంగా సంక్రమించే అంటువ్యాధులు వంటి ఆరోగ్య సమస్యలకు ఈ వివాహాలు దారి తీస్తాయి. పేదరికాన్ని శాశ్వతం చేస్తాయి. ఆర్థిక అవకాశాలను పరిమితం చేస్తాయి. మానసిక గాయాలకు దారి తీయవచ్చు. డిప్రెషన్, ఆందోళనకు కారణమవుతాయి. సామాజిక ఒంటరితనాన్ని పెంచుతాయి. ఇది కుటుంబం, సమాజం నుండి వేరుచేయడానికి దారితీస్తుంది. గృహహింస, లైంగిక వేధింపుల ప్రమాదాలను, ప్రసూతి మరణాల రోగాల రేటును పెంచుతాయి. చిన్న తల్లులకు జన్మించిన పిల్లలు అధిక మరణాల రేటును కలిగి ఉంటారు. ఆచారాలు సంప్రదాయాలు, పితృస్వామ్య సమాజం, కొన్ని సంస్కృతులలో చిన్న వయస్సులో ఉన్న అమ్మాయిని వివాహం చేసుకోవడం అమ్మాయి లైంగికత మరియు కుటుంబ గౌరవాన్ని "రక్షిస్తుంది" అని భావిస్తారు. మతపరమైన నిబంధనలు, పెరుగుతున్న పెళ్లి ఖర్చులు, పేదరికం, కుల అసమానతలు, చట్టాల అమలులో అలసత్వం, లింగ వివక్ష, నిరక్షరాస్యత మొదలైనవి ప్రధాన కారణాలుగా ఉన్నాయి. బాల్య వివాహాలను అంతం చేయడం బహుళ వ్యవస్థల సమన్వయంతో కూడిన చర్యతో మాత్రమే సాధ్యమవుతుంది. ప్రతి వివాహం అధికారికంగా నమోదును తప్పనిసరి చేయాలి. బాలికలకు సాధికారత కల్పించాలి. బాలికలకు వారి కుటుంబాలకు ఆర్థిక మద్దతు కల్పించాలి. బాలికలకు ఉన్నతమైన నాణ్యత కలిగిన విద్యను అందించాలి. చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలను ఏర్పాటు చేయాలి. బాల్య వివాహాల నిషేధ అధికారులు ప్రజలలో అవగాహన కల్పించాలి. బాల్య వివాహాలపై అవగాహన కల్పించడంలో నిమగ్నం చేయడంలో ప్రింట్, విజువల్ మీడియా కీలక పాత్ర పోషించాలి. చట్టాలను అమలు చేయాలి. వేగంగా శిక్షలు ఖరారు చేయాలి. అతిక్రమించిన వారిపై ఉక్కుపాదాన్ని మోపాలి.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## మరోసారి ఫ్లాట్‌గా సూచీలు

**సెన్సెక్స్ 99, నిఫ్టీ 21 పాయింట్ల లాభం.**

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. గరిష్ఠాల వద్ద మరోసారి అమ్మకాల ఒత్తిడి ఎదురవడంతో ఉదయం లాభాల్లోకి వెళ్లిన సూచీలు.. స్వల్ప లాభాలకే పరిమితమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు దీనికి తోడయ్యాయి. ముఖ్యంగా అమెరికా ఫెడ్ సమావేశం ఇవాళ ప్రారంభం కానుంది. వడ్డీ రేట్లపై ఫెడ్ ఏం నిర్ణయం తీసుకుంటుందనేది అంతర్జాతీయ మార్కెట్లు ఆసక్తిగా గమనిస్తున్నాయి. ఈ సారికి వడ్డీ రేట్లలో కోత ఉండకపోవచ్చున్నది మార్కెట్ విశ్లేషకుల అంచనా.

సెన్సెక్స్ ఉదయం 81,349.28 పాయింట్ల (క్రితం ముగింపు 81,355.84) వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైంది. ఇంట్రాడేలో 81,230.44 - 81,815.27 మధ్య కదలాడింది. చివరికి 99.56 పాయింట్ల లాభంతో 81,455.40 వద్ద ముగిసింది. నిఫ్టీ 21.20 పాయింట్ల లాభంతో 24,857.30 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.80గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, ఎన్టీపీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టైటాన్ షేర్లు లాభాల్లో ముగిశాయి. సన్‌ఫార్మా, ఐటీసీ, హిందుస్థాన్ యూనిలీవర్, భారతీ ఎయిర్‌టెల్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో చమురు ధర కాస్త దిగొచ్చింది. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 79.73 డాలర్లు పలుకుతోంది. బంగారం ఔన్సు 2386 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



### జాగ్లీ ప్రీపెయిడ్ ఓషన్ సర్వీసెస్ లిమిటెడ్
## త్రైమాసిక రాబడి 113% వృద్ధి

హైదరాబాద్ – ఖర్చు నిర్వహణ ఉత్పత్తులు మరియు పరిష్కారాలను అందించే సాస్ ఫిన్టెక్ ప్లేయర్ జాగ్లీ ప్రీపెయిడ్ ఓషన్ సర్వీసెస్ లిమిటెడ్ , జూన్ 30, 2024తో ముగిసిన త్రైమాసికంలో ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. జాగిల్ ప్రీపెయిడ్ ఓషన్ సర్వీసెస్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు మరియు ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ రాజ్ పి నారాయణం పనితీరుపై వ్యాఖ్యానిస్తూ,"మేము ఈ సంవత్సరాన్ని బలమైన పునాదిపై ప్రారంభించాము, రూ. 2,522.1 మిలియన్లు, తొలి త్రైమాసికం 25లో ప్రాతిపదికన 112.9% గణనీయమైన పెరుగుదల. పేర్కొన్న త్రైమాసికంలో మా సర్దుబాటు చేసిన ఈబిఐటిడిఏ రూ. 255.8 మిలియన్లు, యోవై ప్రాతిపదికన 85.3% వృద్ధి. జోయర్ మరియు క్రెడిట్ కార్డ్ బండిల్ సొల్యూషన్కు బలమైన డిమాండ్ కారణంగా వృద్ధి ఎక్కువగా ఉంది. ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న కస్టమర్ అవసరాలకు అనుగుణంగా మా ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోను ఆవిష్కరించడానికి మరియు స్వీకరించడానికి మేము కట్టుబడి ఉన్నాము. ఏఐ మరియు మెషిన్ లెర్నింగ్ యొక్క శక్తిని ఉపయోగించడం ద్వారా మేము మా స్వంత ఐఏ ప్రారంభించబడిన బాట్, రాజ్బోట్ని సృష్టించాము మరియు మా ఆప్టికల్ క్యారెక్టర్ రికగ్నిషన్సా మర్థ్యాలను అభివృద్ధి చేసాము. మా కస్టమర్లకు పరిశ్రమలో ప్రముఖ పరిష్కారాలను అందించడానికి మేము బహుళ వినియోగ కేసులపై పని చేస్తూనే ఉన్నామన్నారు.

## తెలుగు రాష్ట్రాలలో పెరిగిన మహిళా ఇన్వెస్టర్ల ఏయూఎం

భారత్లో అత్యంత వేగంగా ఎదుగుతున్న ఫండ్ హౌస్లలో ఒకటైన యాక్సిస్ మ్యుచువల్ ఫండ్ దేశవ్యాప్త సర్వేలో 1 కోటి మంది పైగా యాక్సిస్ ఎంఎఫ్ కస్టమర్ల డేటాను విశ్లేషించి, "మహిళల పెట్టుబడి ధోరణుల నివేదిక 2024" పేరిట ఆసక్తికరమైన అధ్యయన నివేదికను రూపొందించింది. దీని ప్రకారం గత అయిదేళ్లలో (2019 మార్చి 31 నుంచి 2023 డిసెంబర్ 31 వరకు) మహిళా ఇన్వెస్టర్ల సంఖ్య ఆంధ్రప్రదేశ్లో 4.7 రెట్లు, తెలంగాణలో 3.1 రెట్లు పెరిగారు. అదే సమయంలో మహిళా ఇన్వెస్టర్ల ఏయూఎం ఆంధ్రప్రదేశ్లో 4.1 రెట్లు, తెలంగాణలో 3.0 రెట్లు పెరిగింది. అధ్యయన నివేదిక ప్రకారం చూస్తే ఇప్పుడు దాదాపు 72 శాతం మంది మహిళా ఇన్వెస్టర్లు సొంతంగా పెట్టుబడి నిర్ణయాలను తీసుకుంటున్నారు. ఆర్థిక స్వతంత్రత, వృద్ధిని సాధించేందుకు, మహిళా ఇన్వెస్టర్లు క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. దీర్ఘకాలిక పెట్టుబడులకు కట్టుబడి ఉంటున్నారు. "ప్రజలు, ముఖ్యంగా మహిళలు, తమ ఆర్థిక ప్రణాళికలో భాగంగా మ్యుచువల్ ఫండ్స్లో ఇన్వెస్ట్ చేస్తున్న నేపథ్యంలో మ్యుచువల్ ఫండ్ పరిశ్రమ గణనీయంగా మార్పులకు లోనవుతోంది. యాక్సిస్ ఎంఎఫ్ ఇన్వెస్టర్ల పెట్టుబడుల ధోరణులపై మేము నిర్వహించిన అధ్యయనంలో యాక్సిస్ మ్యుచువల్ ఫండ్ కస్టమర్లలో 30 శాతం మంది మహిళలు ఉన్నారు. మొత్తం ఏయూఎంలో వారి వాటా దాదాపు 35 శాతంగా ఉంది. వృద్ధి సాధన దిశగా ముందుకెళ్లే క్రమంలో మారుతున్న ఇన్వెస్టర్ల తీరుతెన్నులు, ముఖ్యంగా మహిళల ప్రాధాన్యతల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యమైన అంశం. మా నివేదిక కూడా ఇదే విషయాన్ని తెలియజేస్తోంది. మహిళల విశిష్ట అవసరాలు, పెట్టుబడుల ధోరణులను విశ్లేషించడం ద్వారా ఆర్థిక ప్రస్థానంలో వారికి సాధికారత కల్పించే విధంగా మా ఉత్పత్తులను తీర్చిదిద్దుకోవాలని యాక్సిస్ ఏఎంసీ నిర్దేశించుకుంది. వినూత్న డిజిటల్ సాధనాలు, సమగ్ర అవగాహన కార్యక్రమాలు ఇందుకు దోహదపడ్డాయి" అని యాక్సిస్ ఏఎంసీ ఎండీ%ు%సీఈవో బి. గోప్ కుమార్ నివేదిక ప్రాధాన్యతను వివరించారు.

## హెపటైటిస్ ఏ పై వన్-షాట్ సొల్యూషన్‌గా వ్యాక్సిన్



హైదరాబాద్ : భారతదేశం అంతటా హెపటైటిస్ ఏ వైరస్ (హెచ్ఏవి) ఇన్ఫెక్షన్లు దాదాపు 300% పెరిగినట్లు ఇటీవల మోర్బిడిటీ అండ్ మోర్టాలిటీ వీక్లీ రిపోర్ట్లో నివేదించబడింది. ఈ భయంకరమైన అంటు వ్యాధిని ఎదుర్కోవడానికి మెరుగైన అవగాహన మరియు నివారణ చర్యల తక్షణ అవసరాన్ని ఇది నొక్కి చెప్పింది . హెపటైటిస్ ఏ వైరస్ (హెచ్ఏవి) ప్రధానంగా కలుషితమైన ఆహారం లేదా మలంతో కలుషితమైన నీటిని తీసుకోవడం ద్వారా లేదా ఈ వైరస్ సోకిన వ్యక్తులతో సన్నిహితంగా ఉండటం ద్వారా సంక్రమిస్తుంది. హెపటైటిస్ బి మరియు సి లా కాకుండా, హెచ్ఏవి దీర్ఘకాలిక కాలేయ వ్యాధికి దారితీయదు, అరుదుగా ప్రాణాంతకంగా మారుతుంది. చాలా మంది వ్యక్తులు పూర్తిగా కోలుకుంటారు, జీవితకాల రోగనిరోధక శక్తిని పొందుతారు. అయినప్పటికీ, అరుదైన సందర్భాల్లో, ముఖ్యంగా పెద్దలలో, ఫుల్మినెంట్ హెపటైటిస్ వంటి తీవ్రమైన సమస్యలు సంభవించవచ్చు.

"హెచ్ఏవి సాధారణముగా 14 నుండి 28 రోజుల వరకు ఉంటుంది, కామెర్లు అత్యంత సాధారణ లక్షణం" అని హైదరాబాద్లోని సీనియర్ పీడియాట్రిషియన్ మరియు వ్యాక్సిన్ నిపుణుడు డాక్టర్ సంజయ్ శ్రీరాంపూర్ వివరించారు. "ఇతర లక్షణాలలో జ్వరం, ఆకలి లేకపోవటం, విరేచనాలు, వికారం, వాంతులు, పొత్తికడుపులో అసౌకర్యం వంటివి ఉన్నాయి. హాస్టళ్లు, తరచుగా బయట భోజనాలు చేసేవారు ఈ వ్యాధి బారిన పడే అవకాశం ఉంది" అని అన్నారు. హెచ్ఏవి నివారణకు టీకా అత్యంత కీలకంగా నిలుస్తుంది. టీకా సురక్షితమైనది మరియు ప్రభావవంతమైనది మరియు వైరస్ కు వ్యతిరేకంగా దీర్ఘకాలిక రోగనిరోధక శక్తిని అందిస్తుంది. హెపటైటిస్ ఏ వ్యాక్సిన్, ఒకే షాట్లో ఇవ్వబడుతుంది. "ఈ టీకా సాధారణంగా పిల్లలందరికీ 12 నెలలో ఇవ్వబడుతుందిబీ ఒకవేళ ఆ సమయంలో తగిన మోతాదు ఇవ్వని యెడల క్యాచ్-అప్ టీకా గురించి తల్లిదండ్రులు తమ శిశు వైద్యుని సంప్రదించాలి." అని డాక్టర్ సంజయ్ శ్రీరాంపూర్ వెల్లడించారు

## మసాలా ఓట్స్ - దాల్ శక్తిని లాంచ్ చేసిన టాటా సోల్ఫుల్




బెంగుళూరు – రుచికరమైన మరియు మెరుగైన మిల్లెట్ ఆధారిత ఉత్పత్తులను అందించాలనే నిబద్ధతతో ప్రఖ్యాతి గాంచిన టాటా సోల్ఫుల్, ఇప్పుడు టాటా సోల్ఫుల్ మసాలా ఓట్స్ం దాల్ శక్తి ని ఆవిష్కరిస్తున్నట్లు సగర్వంగా ప్రకటించింది. మసాలా ఓట్స్ విభాగంలో ఈ విప్లవాత్మక నూతన వేరియంట్ మూంగ్ దాల్( పెసర పప్పు) యొక్క పోషణ వారి ప్రముఖ మస్త్ మసాలా రుచితో మిళితం చేస్తుంది. ఇది పోషణ, రుచి మరియు సౌలభ్యాన్ని మిళితం చేసే అసమానమైన చిరుతిండి అనుభవాన్ని అందిస్తుంది. టాటా సోల్ఫుల్ 25% మిల్లెట్లతో తయారు చేసిన నాన్-స్టిక్కీ మసాలా ఓట్స్ంతో స్నాకింగ్ స్పేస్లో విప్లవాత్మక మార్పులు తెచ్చింది. తృణ ధాన్యాల మాదిరిగానే, దాల్ అనేది ఒక పురాతన భా ఇది దేశ వ్యాప్తంగా గృహాలలో ఎక్కువగా వినియోగిం చబడుతుంది. దాల్ యొక్క మంచితనం భారతీయ సంస్కృతిలో లోతుగా పాతుకుపోయింది. ఇది భారతీయ వినియోగదారుకు అత్యుత్తమ సౌకర్యవంతమైన ఆహారంగా నిలుస్తుంది. వివిధ రాష్ట్రాలలో వివిధ రకాల దాల్లను వినియోగిస్తారు. ఖిచ్డీ మరియు దాల్ తడ్కా రూపంలో విరివిగా తీసుకునే మూంగ్ దాల్ చాలా రుచికరమైనదిగా పరిగణించబడుతుంది. టాటా సోల్ఫుల్ మసాలా ఓట్స్ం దాల్ శక్తి యొక్క కొత్త ఆవిష్కరణ మూంగ్ దాల్ రుచి మరియు పోషణని కోర్ రేంజ్ యొక్క నాన్-స్టిక్కీ ప్రతిపాదనతో మిళితం చేస్తుంది. మూంగ్ దాల్ చేర్చడం, 4 నిమిషాల తయారీ సమయం సౌలభ్యంతో బలమైన దాల్ ప్రోటీన్ ప్రతిపాదనను అందిస్తుంది, తద్వారా ఇది ఆరోగ్యకరమైన సాయంత్రం స్నాక్గా మారుతుంది. వినియోగదారులకు సరసమైన ధర వద్ద పోషకాహారం మరియు రుచిని నిర్ధారిస్తూ, ఈ కొత్త ఉత్పత్తి ఆఫర్ రూ. 15/- ప్రారంభ ధరతో వస్తుంది.

"టాటా సోల్ఫుల్ని మసాలా ఓట్స్ విభాగంలోకి ప్రవేశించటం ద్వారా కేటగిరీలో విప్లవాత్మక మార్పులు రానున్నాయి మరియు గణనీయమైన వృద్ధి అవకాశాలు సైతం తెస్తుంది. సోల్ఫుల్ ఆవిష్కరణ కు ముందు, ఈ విభాగం 13% వద్ద వృద్ధి చెందింది మరియు మేము ప్రవేశించినప్పటి నుండి, మేము కేటగిరీ వృద్ధిని టాటా కన్స్యూమర్ సోల్ఫుల్ ఎండి %ు% సీఈఓ శ్రీ ప్రశాంత్ పరమేశ్వరన్ చెప్పారు. "ఈ విజయవంతమైన ప్రయోగం ఓట్స్ యొక్క పోషణ తో 'నాన్-స్టిక్కీ' ప్రతిపాదనను అందించడం ద్వారా వినియోగదారుల ఇబ్బందిని పరిష్కరించింది. ముఖ్యంగా వినియోగదారులకు భారతీయ రుచులపై ఉన్న మక్కువను దృష్టిలో పెట్టుకొని మూంగ్ ధాల్ పోషణతో కూడిన మసాలా ఓట్స్ ను తయారు చేసాము. ఇది ఈ విభాగంలో మరింత ఉత్సాహాన్ని నింపుతుందని మరియు టాటా సోల్ఫుల్ మసాలా ఓట్స్ ం దాల్ శక్తిని దేశవ్యాప్తంగా ప్రతి ఇంట్లో ప్రధానమైనదిగా మారుస్తుందని మేము నమ్ముతున్నాము..." అని అన్నారు.

## వివో ఇండియా పదవ వార్షికోత్సవం



వివో వినూత్న స్మార్ట్ ఫోన్ బ్రాండ్, వివో టెక్ డే 2024 రెండవ ఎడిషన్ను నిర్వహించడం ద్వారా భారతదేశంలో తన పదవ వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించింది. గత పది సంవత్సరాలుగా, వివో అనేది ఆవిష్కరణ మరియు శ్రేష్ఠతకు పర్యాయపదంగా మారింది. ఇది భారతీయ మొబైల్ పర్యావరణ వ్యవస్థ అభివృద్ధికి గణనీయంగా తోడ్పడింది. ఈ ప్రయోగాత్మక కార్యక్రమంలో మార్కెట్ అవగాహన ఆధారంగా ప్రత్యేకమైన వినియోగదారుల అవసరాలను పరిష్కరించడానికి రూపొందించిన సరికొత్త టెక్నాలజీ ఆఫర్లను వివో ప్రదర్శించింది. వివోకు చెందిన ఆర్ అండ్ డీ నిపుణులు వివిధ టెక్నాలజీలకు సంబంధించిన ఓ ప్రత్యేకమైన తెరవెనుక టూర్ ఇచ్చారు. అంతర్జాతీయ మరియు భారతీయ కీలక భాగస్వాముల సమూహం వివో స్మార్ట్ ఫోన్ లోకి ప్రవేశించే వివిధ ప్రత్యేకమైన సాంకేతికతలను ప్రదర్శించింది.

టెక్ డే 2024 నాడు, వివో ఇండియా ఇంపాక్ట్ రిపోర్ట్ యొక్క మూడవ ఎడిషన్ కూడా ఆవిష్కరించబడింది, ఇది భారతదేశం పట్ల స్థిరమైన నిబద్ధత మరియు గత 10 సంవత్సరాలుగా దేశ మొబైల్ ఎకోసిస్టమ్ కు దాని గణనీయమైన సహకారాలను హైలైట్ చేసే సమగ్ర పత్రం. స్థానిక విలువ జోడింపు, ఎగుమతులు, మేకిన్ ఇండియా, సీఎస్ఆర్, ఎంప్లాయిమెంట్ సహా పది విభిన్న రంగాల్లో సంచిత ప్రభావాన్ని వివో ఇండియా 2023 ఎడిషన్లో హైలైట్ చేసింది. వివో ఇండియా గత 9ం ప్రాంతాల్లో సుమారు 150 మిలియన్ల స్మార్ట్ ఫోన్ ను భారతదేశంలోని తయారీ కేంద్రంలో తయారు చేసిందని పేర్కొంది.

## మహారాష్ట్ర ప్రభుత్వంతో లుబ్రిజోల్ ఒప్పందం



ముంబై, స్పెషాలిటీ కెమికల్స్లో గ్లోబల్ లీడర్ అయిన లుబ్రిజోల్ కార్పొరేషన్, భారతదేశంలోని ఔరంగాబాద్లో 120 ఎకరాల ప్లాట్ను కొనుగోలు చేయడానికి అవగాహన ఒప్పందంపై సంతకం చేసినట్లు ఈ రోజు ప్రకటించింది, అక్కడ కొత్త తయారీ యూనిట్ ను నిర్మించాలని యోచిస్తోంది. ప్రాజెక్ట్ యొక్క తొలి దశలో సుమారుగా %వి%200 మిలియన్ల పెట్టుబడిని పెట్టనున్నారు. ఇది భారతదేశంలో కంపెనీ యొక్క అతిపెద్ద పెట్టుబడి. ఈ ప్లాంట్ ప్రపంచ వ్యాప్తంగా కంపెనీకి రెండవ అతిపెద్ద తయారీ కేంద్రం అవుతుంది. లుబ్రిజోల్ అడిటివ్స్ ప్రెసిడెంట్ ఫ్లావియో క్లిగెర్ మాట్లాడుతూ, ఐదు దశాబ్దాలుగా భారతదేశంలో లుబ్రిజోల్ అర్థవంతమైన పెట్టుబడులు పెట్టింది. " అని అన్నారు. ఈ కొత్త అత్యాధునిక తయారీ సదుపాయం మా స్థానిక సామర్థ్యాన్ని మెరుగుపరుచుకునేందుకు మరియు భవిష్యత్తులో ఇతర లూబ్రిజోల్ వ్యాపారాలు , ప్రాంతాలకు మద్దతు ఇచ్చే సామర్థ్యంతో మా అడిటివ్స్ వ్యాపారం కోసం సామర్థ్యాలను మెరుగుపరచడానికి అనుమతిస్తుంది" అని అన్నారు.

" భారతదేశం ఆధారిత తయారీ నుండి ప్రాంతీయ ఆవిష్కరణల వరకు మరియు స్థానిక ప్రతిభావంతులపై పెట్టుబడులు పెట్టడం వరకు లోకల్ ఫర్ లోకల్ విధానం యొక్క ఆవశ్యకతను లుబ్రిజోల్ అర్థం చేసుకుంది" అని లుబ్రిజోల్ ఐఎంఈఏ (భారతదేశం, మధ్యప్రాచ్యం మరియు ఆఫ్రికా) మేనేజింగ్ డైరెక్టర్ భావన బింద్రా చెప్పారు.

"ఈ ప్రకటన మా ఉద్యోగులు, మా భాగస్వాములు మరియు ప్రాంతంలోని మా కస్టమర్ల పట్ల మా నిరంతర నిబద్ధతను నొక్కి చెబుతుంది" అని లుబ్రిజోల్ అడిటివ్స్ ఐఎంఈఏ వైస్ ప్రెసిడెంట్ మరియు లుబ్రిజోల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ %ు% మేనేజింగ్ డైరెక్టర్ నితిన్ మెంగి అన్నారు. "భారతదేశంలో పెరుగుతున్న రవాణా మరియు పారిశ్రామిక మార్కెట్లు అద్భుతమైన అవకాశాన్ని సూచిస్తున్నాయి. ఈ పరిశ్రమల ఉజ్వల భవిష్యత్తులో భాగమైనందుకు లూబ్రిజోల్ థ్రిల్గా ఉంది" అని అన్నారు.

## టాబ్లెట్లలో కొత్త యుగం ఆరంభించిన రెడ్ మీ



: టెక్నాలజీ మరియు ఇన్నోవేషన్లో గ్లోబల్ లీడర్ అయిన షియాబమి, రెడ్మి పాడ్ ప్రో 5%+% మరియు రెడ్మి పాడ్ ఎస్ఈ 4%+% అనే రెండు కొత్త మోడల్లను రెడ్మీ ప్యాడ్ సిరీస్కి పరిచయం చేయడం ద్వారా దాని టాబ్లెట్ కేటగిరీ విజయాన్ని సాధించడం పట్ల థ్రిల్గా ఉంది. పాండా వైట్, హాట్ పింక్ మరియు ఆక్వా బ్లూ.

ఆధునిక వినియోగదారు కోసం రూపొందించబడిన, రెడ్మీ ప్యాడ్ ప్రో 5జి అధునాతన ఫీచర్లను అతుకులు లేని 5%+% కనెక్టివిటీతో మిళితం చేస్తుంది, సరిహద్దులను నెట్టడం మరియు సృజనాత్మకత మరియు ఉత్పాదకతను శక్తివంతం చేస్తుంది. సృజనాత్మక నిపుణులు మరియు వినోద ప్రియుల కోసం రూపొందించబడిన, ఐఎల్టి 120 హెడ్జ్ రిఫ్రెష్ రేట్తో 12.1-అంగుళాల 2.5కె ఎక్స్ఎల్ డిస్ప్లే, డాల్బీ విజన్ అట్మోస్తో కూడిన క్వాడ్ స్పీకర్లు మరియు 16 గంటల వరకు వీడియో ప్లేబ్యాక్ కోసం 10000 మెగాహెడ్జ్ బ్యాటరీని కలిగి ఉంది. ఇది గ్రాఫైట్ గ్రే, క్విక్ సిల్వర్ మరియు మిస్ట్ బ్లూ రంగులలో అందుబాటులో ఉంది

### ఎస్ఎంఆర్ వినయ్ సిటీ అధ్యక్షుడిగా..
## కింగ్ జాన్సన్ కొయ్యడ ఏకగ్రీవ ఎన్నిక



మియాపూర్లోని ఎస్ఎంఆర్ వినయ్ సిటీ గేటెడ్ కమ్యూనిటీ (స్కోవా) లో ఆదివారం జరిగిన ఎన్నికల్లో.. అధ్యక్షుడిగా కింగ్ జాన్సన్ కొయ్యడ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని స్కోవా ఎన్నికల సంఘం ఆదివారం అధికారికంగా వెల్లడించింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు జాన్సన్ మాట్లాడుతూ.. గత నాలుగేళ్ల నుంచి మెయింటనెన్స్ పెంచకుండా.. అభివృద్ధి పనుల్ని చేపట్టడం వల్ల నివాసితులు తమపై పూర్తిగా నమ్మకం ఉంచారని తెలిపారు. ప్రధాన కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ.. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేలా కమ్యూనిటీని తీర్చిదిద్దుతామని అన్నారు. కోశాధికారి ఎం. నవీన్ మాట్లాడుతూ.. రెసిడెంట్స్ తమ మీద పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా.. వచ్చే రెండేళ్లు పలు అభివృద్ధి పనుల్ని చేపడతామని చెప్పారు. వీరే నూతన కమిటీ సభ్యులు: అధ్యక్షుడు: కింగ్ జాన్సన్ కొయ్యడ, ఉపాధ్యక్షుడు: హిమాన్షు, ప్రధాన కార్యదర్శి: సురేష్, కార్యదర్శి: సతీష్ వావ్డానే, జాయింట్ సెక్రటరీ: దీపక్ ఖత్రీ, ట్రెజరర్: ఎం నవీన్, జాయింట్ ట్రెజరర్: అంకుర్ అగర్వాల్. ఇతర కమిటీ సభ్యులుగా సింధూరి, మధుమితా నాయక్, ధనుంజయ్ పాణిగ్రహీ, అర్దెందు శేఖర్ దాస్, కె హిమబిందు, నితిన్ మిశ్రా, ఆనంద్ పాండే, సామ్యూల్ బీరా ఎన్నికయ్యారు.

### 2 కోట్ల పెట్టుబడి తో హ్యుందాయ్ మోటార్ ఇండియా ఫౌండేషన్
## స్పోర్ట్స్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్




హిసార్ : హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ సిఎస్ఆర్ విభాగం హ్యుందాయ్ మోటార్ ఇండియా ఫౌండేషన్ , హర్యానాలోని హిసార్లో ఒక అత్యాధునిక 'స్పోర్ట్స్ ల్యాబ్ ఫిట్నెస్ సెంటర్'ను ప్రారంభించినట్లు ప్రకటించింది. దాని ఫ్లాగ్షిప్ స్పోర్ట్స్ ల్యాబ్ ప్రాజెక్ట్ విస్తరణ. ఇది యువ ప్రతిభను పెంపొందించడం మరియు అట్టడుగు స్థాయిలో క్రీడలలో నైపుణ్యాన్ని ప్రోత్సహించడంలో హ్యుందాయ్ మోటార్ ఇండియా ఫౌండేషన్యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుంది.

కొత్తగా స్థాపించబడిన స్పోర్ట్స్ ల్యాబ్ ఫిట్నెస్ సెంటర్ ప్రత్యేక చికిత్సలు మరియు స్పోర్ట్స్ గాయం పునంరావాసం ద్వారా వారి శారీరక దృఢత్వాన్ని మరియు మొత్తం పనితీరును మెరుగుపరచడానికి అత్యుత్తమ శిక్షణా సౌకర్యాలు మరియు నిపుణుల మార్గదర్శకత్వంతో వర్ధమాన క్రీడాకారులను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఆధునిక ఫిట్నెస్ పరికరాలు మరియు సర్టిఫికేట్ పొందిన శిక్షకుల సిబ్బందితో కూడిన ఈ కేంద్రం వివిధ క్రీడా విభాగాలలో అథ్లెట్ల విభిన్న అవసరాలను తీర్చడానికి రూపొందించబడింది.

ఫిట్నెస్ సెంటర్ను ప్రత్యేక అతిథి శ్రీమతి సైనా నెహ్వాల్ ప్రారంభించారు, ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి మరియు ఒలింపిక్ పతక విజేత, ముఖ్య అతిథి డాక్టర్ రాజేష్ కుమార్ మోహన్, అదనపు పోలీసు సూపరింటెండెంట్స మక్షంలో – హిసార్, హర్యానా, శ్రీ పునీత్ ఆనంద్, నిలువు హెడ్ – కార్పొరేట్ కమ్యూనికేషన్ %ు% సోషల్, హ్యుందాయ్ మోటార్ ఇండియా ఫౌండేషన్, హర్యానా విద్యా శాఖకు చెందిన ప్రభుత్వ అధికారులు, క్రీడాకారులు మరియు క్రీడా సమాఖ్యల ప్రతినిధులతో పాటు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

సందర్భంగా, కార్పొరేట్ కమ్యూనికేషన్ %ు% సోషల్, వెర్టికల్ హెడ్ మిస్టర్ పునీత్ ఆనంద్ మాట్లాడుతూ, ' యొక్క స్పోర్ట్స్ ల్యాబ్ చొరవతో, మేము సంపూర్ణమైన స్పోర్ట్స్ ప్రోగ్రామ్ను ఊహించాము, అది కేవలం వారసత్వాన్ని సృష్టించే విధంగా ఉంది. పతకాలు మరియు ప్రశంసలు పొందడం ద్వారా మేము హ్యుందాయ్ యొక్క 'ప్రోగ్రెస్ ఫర్ హ్యుమానిటీ' దృష్టితో ప్రపంచంలో మార్పు తెచ్చే ఆరోగ్యకరమైన, ఆత్మవిశ్వాసం కలిగిన వ్యక్తుల తరాన్ని ప్రోత్సహిస్తున్నాము. వర్ధమాన క్రీడాకారులకు ఒక వేదికను అందించడం ద్వారా మరియు స్పోర్ట్స్ ల్యాబ్ ప్రాజెక్ట్ యొక్క అమలు చేసే సంస్థ – రూట్స్ ఫౌండేషన్, క్రీడలను కొనసాగించడానికి వారికి సరైన మార్గదర్శకత్వం అందించడం ద్వారా ప్రయత్నాలను ఆన్-గ్రౌండ్లో నడిపించడంలో సమర్థవంతమైన భాగస్వామిగా ఉంది. శ్రీమతి నెహ్వాల్ యొక్క ఉనికి హాజరైన యువ క్రీడాకారులకు ప్రేరణ మరియు ప్రేరణను జోడించింది. ఈ చొరవ గురించి వ్యాఖ్యానిస్తూ, అంతర్జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్ మరియు ఒలింపిక్ పతక విజేత శ్రీమతి సైనా నెహ్వాల్ మాట్లాడుతూ, "%ఎవీ×ఖీ% యొక్క స్పోర్ట్స్ ల్యాబ్ చొరవ వర్ధమాన క్రీడాకారులకు వారి సామర్థ్యాన్ని గుర్తించడంలో మరియు వారి కలలను సాకారం చేసుకోవడంలో సహాయపడే గొప్ప వేదిక. ఏ అథ్లెట్కైనా, సరైన కోచింగ్ మరియు వనరులకు ప్రాప్యత వారి పెరుగుదల మరియు విజయానికి కీలకం. ఈ చొరవతో, హర్యానా మరియు పంజాబ్లోని యువ మరియు ప్రతిభావంతులైన అథ్లెట్లు జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలలో భారతదేశానికి శిక్షణ ఇవ్వడానికి మరియు ప్రాతినిధ్యం వహించడానికి మంచి అవకాశాలు లభిస్తాయని నేను విశ్వసిస్తున్నాను. వివిధ క్రీడా ఈవెంట్లలో ఈ కార్యక్రమం ద్వారా మెరుస్తున్న క్రీడాకారులు దేశానికి కీర్తిని అందజేయాలని నేను ఎదురుచూస్తున్నాను.

### బజాజ్ ఫైనాన్స్‌తో డైమ్లర్ ఇండియా
## కమర్షియల్ వెహికల్స్ భాగస్వామ్యం



డైమ్లర్ ట్రక్ ఏజీ ("డైమ్లర్ ట్రక్") పూర్తి యాజమాన్య అనుబంధ సంస్థ డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్ , బజాజ్ ఫిన్సర్వ్ గ్రూప్లో భాగమైన బజాజ్ ఫైనాన్స్తో ఒక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించింది. తన వాణిజ్య వాహన వినియోగదారులు, డీలర్షిప్లకు భాగస్వామ్యం ఆర్థిక పరిష్కారాలను అందిస్తుంది. ఈ సహకారం డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్ మొత్తం వాణిజ్య వాహన శ్రేణిలో ఫైనాన్సింగ్ ఎంపికల సౌలభ్యాన్ని, సౌకర్యాన్ని మెరుగుపరచే లక్ష్యాన్ని కలిగి ఉంది.

డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్ , బజాజ్ ఫైనాన్స్ సంతకం చేసిన ఒప్పంద అవగాహన పత్రం ప్రకారం, ప్రత్యేకంగా రూపొందించబడిన ఆర్థిక ఉత్పత్తులు డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్కు వృద్ధి చెందుతున్న వినియోగదారుల విభిన్న అవసరాలను తీర్చడానికి మరియు వాణిజ్య వాహనాలు కొనుగోలు చేయాలనుకునే వ్యాపారాల కోసం ఉపయోగపడుతుంది.

డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్ ప్రెసిడెంట్ మరియు చీఫ్ బిజినెస్ ఆఫీసర్ శ్రీరామ్ వెంకటేశ్వరన్ మాట్లాడుతూ, "బజాజ్ ఫైనాన్స్తో భాగస్వామిగా ఉండటం మాకు చాలా ఆనందంగా ఉంది. ఇది మా వినియోగదారులకు మెరుగైన, ఆర్థిక పరిష్కారాలను అందించేందుకు మాకు వీలు కల్పిస్తుంది. అసాధారణమైన విలువ, మద్దతును అందించాలనే మా నిబద్ధతలో గణనీయమైన పురోగతిని సూచిస్తూ, ఉన్నతమైన టోటల్ కాస్ట్ అఫ్ ఓనర్షిప్ ను అందించే డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్ సామర్థ్యాన్ని ఈ సహకారం బలోపేతం చేస్తుంది. ఈ భాగస్వామ్యం మా వినియోగదారులకు తమ వ్యాపారాలను విశ్వాసంతో వృద్ధి చేసుకోవడానికి మరియు కొత్త మార్కెట్ అవకాశాలను ఉపయోగించుకోవడంలో సహాయపడుతుంది" అని వివరించారు. ఈ భాగస్వామ్యం కస్టమర్-ఫోకస్డ్ ఫైనాన్స్ సొల్యూషన్లను రుణ ఆమోదాల కోసం వేగవంతమైన టర్నరౌండ్ టైమ్లతో అందిస్తుంది. క్రమబద్ధీకరించబడిన క్రెడిట్ మదింపు ప్రక్రియలు, వివిధ వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా అనుకూలకరమైన ఫైనాన్సింగ్ ఎంపికలు ఉంటాయి. బజాజ్ ఫైనాన్స్ వివిధ వ్యాపార అవసరాలను తీర్చడానికి అనువైన నిబంధనలు మరియు షరతులతో కూడిన ఫైనాన్స్ ఉత్పత్తుల సమగ్ర శ్రేణిని అందిస్తుంది. ఈ సహకారం అందించిన మెరుగైన యాక్సెసిబిలిటీ మరియు సౌలభ్యం ఫ్లీట్ ఓనర్లు మరియు డీలర్షిప్ల కోసం నిధుల యాక్సెస్ను మెరుగుపరుస్తూ, అంతరాయం, అవాంతరాలు లేని ఫైనాన్సింగ్ అనుభవాన్ని అందిస్తుంది.

ఈ భాగస్వామ్యంపై బజాజ్ ఫైనాన్స్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అనూప్ సాహా మాట్లాడుతూ, "డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్తో మా భాగస్వామ్యం ప్రత్యేకమైనది మరియు వాణిజ్య వాహనాల ఫైనాన్సింగ్ ప్రదేశంలో వినియోగదారుల అనుభవాన్ని పునర్నిర్వచించేందుకు తోడ్పడుతుంది. మేము సింగల్ ట్రక్కు యజమానుల నుంచి ఫ్లీట్ ఆపరేటర్ల వరకు వివిధ వినియోగదారుల కోసం వారి క్యాష్ ఫ్లోలను ఆప్టిమైజ్ చేసేందుకు, మరియు వారి వ్యాపార వృద్ధికి మద్దతు ఇచ్చేందుకు అనువైన ఫైనాన్సింగ్ ఆప్షన్లను అందజేస్తున్నాము. ఇండియా స్టాక్ను ప్రభావితం చేసే మా డిజిటల్ సొల్యూషన్లు వాణిజ్య వాహనాలను సొంతం చేసుకునే అనుభవాన్ని వేగంగా మరియు అంతరాయం లేకుండా చేస్తాయి. వాణిజ్య వాహనాల పరిశ్రమ అపారమైన వాగ్దానానికి అనుగుణంగా ఉంటుంది. డైమ్లర్ అత్యాధునిక ఉత్పత్తులు మరియు బజాజ్ ఫైనాన్స్ టెక్-లీడ్ ఫైనాన్సింగ్ అనుభవం చిన్న మరియు పెద్ద ఫ్లీట్ యజమానులను ఒకే విధంగా శక్తివంతం చేస్తాయి. భారతదేశం లాజిస్టిక్స్ మరియు రవాణా రంగాల వృద్ధికి సంయుక్తంగా దోహదపడేందుకు ఈ భాగస్వామ్యం మాకు సహాయం చేస్తుంది" అని వివరించారు.

### డీమెర్జర్ స్కీమ్ ఫైలింగ్ కోసం
## వేదాంత లిమిటెడ్ 75% సెక్యూర్డ్ క్రెడిటర్స్




ముంబై : ప్రపంచంలోని ప్రముఖ ఖనిజాలు, శక్తి మరియు సాంకేతిక సంస్థలలో ఒకటైన వేదాంత లిమిటెడ్ ("వేదాంత"), స్టాక్ ఎక్స్ఛేంజ్ (ల నుండి క్లియరెన్స్ పొందడం కోసం దాని సురక్షిత రుణదాతలలో 75% నుండి ముందుకు వెళ్లినట్లు ప్రకటించింది. ఈ నెల ప్రారంభంలో, వేదాంత యొక్క వార్షిక సర్వసభ్య సమావేశంలో, వేదాంత లిమిటెడ్ ఛైర్మన్, అనిల్ అగర్వాల్ మాట్లాడుతూ, "మా వ్యాపారాల విభజన 6 బలమైన కంపెనీల సృష్టికి దారి తీస్తుంది, ప్రతి ఒక్కటి దాని స్వంత హక్కులో వేదాంత. ఇది భారీగా తెరుస్తుంది. ప్రతి డీమెర్జ్ ఎంటిటీ వారి స్వంత కోర్సును నిర్దేశిస్తుంది, అయితే వేదాంత యొక్క ప్రధాన విలువలను, దాని ఔత్సాహిక స్ఫూర్తిని మరియు ప్రపంచ నాయకత్వాన్ని అనుసరిస్తుంది అని అన్నారు.

వేదాంత తన వాటాదారులకు బలమైన రాబడిని అందించిన ట్రాక్ రికార్డ్ను కలిగి ఉంది. 30 జూన్'24 నాటికి, 5 సంవత్సరాలలో వేదాంత యొక్క మొత్తం వాటాదారుల రాబడి 276% వద్ద ఉంది, అయితే 5 సంవత్సరాల సగటు డివిడెండ్ రాబడి 65% వద్ద ఉంది, ఇది వాటాదారులకు గణనీయమైన విలువను అందిస్తుంది.

## రద్దీ తగ్గించేలా ఊబర్ షటిల్ బస్సులు



గుర్గావ్ : ఢిల్లీ నివాసితులు తమ రోజువారీ ప్రయాణానికి ఉబెర్ షటిల్ బస్సును ఎంచుకోవడానికి సిద్ధంగా ఉన్నందున, రద్దీని పరిష్కరించడంలో చాలా దూరం వెళ్లగల షేర్డ్ రైడ్ ఉత్పత్తిపై అవగాహన పెంచడానికి ఉబెర్ చఊబర్ రైడ్స్ అనే నవల ప్రచారాన్ని ప్రారంభించింది. రోడ్లు. ఎలక్ట్రిక్ ఊబర్ షటిల్ బస్సుల కొత్త సముదాయం రైడర్లను వారి రైడ్ల సమయంలో చదవడానికి ప్రోత్సహించడానికి పెంగ్విన్ రాండమ్ హౌస్ ఇండియా నుండి ప్రసిద్ధ పుస్తకాలు మరియు అత్యధికంగా అమ్ముడైన శీర్షికలతో వస్తుంది. ఊబర్ రైడ్స్ క్యాంపెయిన్ రైడర్లు ఎయిర్ కండిషన్డ్ ఈవి బస్సుల్లో ముందుగా బుక్ చేసిన సీట్లతో సౌకర్యవంతంగా కూర్చోవడానికి మరియు వారి ఎంపిక చేసుకున్న బెస్ట్ సెల్లర్ల నుండి తమకు ఇష్టమైన టైటిల్ను ఎంచుకోవడానికి రూపొందించబడింది – లాంగ్ రైడ్ల సమయంలో స్మార్ట్ఫోన్లలో డూమ్స్క్రోలింగ్ చదవడాన్ని ప్రోత్సహించడం. ఈ ఫీచర్పై వ్యాఖ్యానిస్తూ, ఉబెర్ ఇండియా మరియు సౌత్ ఏషియా హై కెపాసిటీ వెహికల్స్ హెడ్ అమిత్ దేశ్పాండే ఇలా అన్నారు, "ఉబర్ షటిల్ ఎక్కువ మంది ప్రజలు తక్కువ వాహనాల్లో ప్రయాణించేలా చేయడంలో సహాయం చేస్తుంది, ఉబెర్ రోజువారీ ప్రయాణానికి అందించిన సౌకర్యం, సౌకర్యం మరియు భద్రత. మా ప్రచారం చఊబర్ రైడ్ అనేది మనందరికీ అందుబాటులో ఉన్న ఎంపికల వైపు దృష్టిని ఆకర్షించడానికి ఒక ప్రత్యేకమైన మార్గం, ఇది మేము విస్మరించడానికి ఎంచుకుంటాము అన్నారు.

సూర్య
విజయవాడ
బుధవారం
31 జూలై 2024



# ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్న కమలా హారిస్



వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష పోటీకి సిద్ధమవుతున్న ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ప్రచారంలో దూసుకు పోతున్నారు. మాజీ అధ్యక్షుడు ట్రంప్ను ఎదుర్కొనేందుకు డెమోక్రాట్ల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. ఇప్పటికే భారీ మొత్తంలో విరాళాలు వెల్లువెత్తుతుండగా.. ప్రచార పర్వంలో తాజాగా 3.60 లక్షల మంది వాలంటీర్లు చేరడం విశేషం. దేశ అధ్యక్షుడు జో బైడెన్ రేసు నుంచి వైదొలిగిన అనంతరం.. కమలా హారిస్కు డెమోక్రటిక్ పార్టీ నుంచి పోటీకి మార్గం సుగమమైంది. దీంతో షికాగోలో వచ్చే నెల జరగనున్న పార్టీ జాతీయ సమావేశంలో ఆమె అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటించనున్నారు. ఈ క్రమంలో పార్టీలో ఆమెకు మద్దతు కూడా పెరుగుతోంది. ప్రచారం ప్రారంభించిన వారం వ్యవధిలోనే దాదాపు 20 కోట్ల డాలర్లను ఆమె బృందం సేకరించడం గమనార్హం. వీటిలో ఎక్కువ మొత్తం కొత్త మద్దతుదారుల నుంచే అందినట్లు తెలుస్తోంది. కమలా హారిస్ ప్రచారంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. రోజు రోజుకు విశేష ఆదరణ లభిస్తోంది.

ఒక వారంలోనే 200 మిలియన్ల డాలర్ల విరాళాలు సేకరించాం. అయితే.. ఇందులో మూడింట రెండు వంతుల విరాళాలు కొత్త మద్దతుదారుల నుంచే అందాయి. ప్రచార పర్వంలో తాజాగా 3.60 లక్షల మంది భాగమయ్యారు అని హారిస్ ఫర్ ప్రెసిడెంట్ బాటిల్గ్రౌండ్ స్టేట్స్ డైరెక్టర్ డాన్ కన్నినెన్ వెల్లడించారు. కాగా.. అమెరికాలో అధ్యక్ష ఎన్నికలకు 100 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రత్యర్థి డొనాల్డ్ ట్రంప్ను ఎదుర్కొనేందుకు కమలా హారిస్ తీవ్రంగా యత్నిస్తున్నారు. దేశవ్యాప్తంగా ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశారు.

# రైతుల సంతోషం చూస్తుంటే నా జన్మ ధన్యం



● రుణమాఫీ రెండో విడత నిధుల విడుదల ● లక్షన్నరలోపు 6.40 లక్షల రైతులకు మాఫీ
● అసెంబ్లీ ప్రాంగణం నుంచే రైతుల ఖాతాల్లో జమ ● రైతుల సంతోషం చూస్తుంటే నా జన్మ ధన్యమైంది ● సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఆగస్ట్ నెలలోనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని.. ఈ ఏడాది ఆగస్టులోనే తెలంగాణలోని రైతులందరూ రుణ విముక్తులయ్యారని, రెండు లక్షల రుణ భారం తీరటంతో నిజమైన స్వేచ్ఛను పొందారని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. ఈ జులై, ఆగస్ట్ నెలలు దేశ చరిత్రలోనే లిఖించదగ్గ నెలలని అభివర్ణించారు. కేవలం 12 రోజుల్లోనే రూ.12 వేల కోట్ల రుణం మాఫీ చేసిన ఘనత తమ ప్రభుత్వం చిత్తశుద్ధికి అద్దం పట్టిందని అన్నారు. రైతుల సంక్షేమ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధిని ఎవరు శంకించలేరని, తమ ప్రభుత్వ ప్రణాళికలను ఎవరూ ప్రశ్నించలేరంటూ సవాలు విసిరారు. ఏకకాలంలో రూ.31 వేల కోట్లు కేటాయించి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ దేశ చరిత్రలోనే కొత్త రికార్డు సృష్టించిందని అన్నారు. స్వతంత్ర భారతంలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రం కూడా ఇంత పెద్ద మొత్తంలో రైతు రుణమాఫీ చేయలేదని అన్నారు. సాధారణంగా ఎన్నికలు వచ్చినప్పుడే కొన్ని పార్టీల నేతలకు రైతులు గుర్తుకు వస్తారని సీఎం అన్నారు. కానీ ఇప్పుడేం ఎన్నికల్లేవని, ఓట్లు లేవని.. రాజకీయ ప్రయోజనాలు కాదు.. తమకు రైతుల ప్రయోజనాలే ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగా.. మంగళవారం మధ్యాహ్నం అసెంబ్లీ ప్రాంగణం నుంచే రైతు రుణమాఫీ రెండవ విడుత నిధుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, కౌన్సిల్ ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలందరి సమక్షంలో పలువురు రైతులకు చెక్కులు పంపిణీ చేసి సంబురాలు నిర్వహించారు. ఇదే వేదిక నుంచి రెండో విడతగా రాష్ట్రంలో లక్షన్నర లోపు పంట రుణాలున్న రైతులందరి రుణాలను మాఫీ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. మొత్తం 6.40 లక్షల మంది రైతుల రుణ ఖాతాల్లో రూ.6198 కోట్లు జమ చేస్తున్నామని చెప్పారు. రుణవిముక్తి పొందిన లక్షలాది రైతులు తమ ఇండ్లలో పండుగ చేసుకుంటుంటే తమ జన్మ ధన్యమైందని అన్నారు. రైతు రుణమాఫీ పథకంలో భాగంగా జులై 18న తొలి విడతగా లక్ష రూపాయల లోపు రుణాలున్న రైతుల రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది. రాష్ట్రంలో మొత్తం 11 లక్షల మంది రైతులకు రూ.6098 కోట్లు మాఫీ చేసింది. పన్నెండు రోజుల వ్యవధిలోనే రెండో విడతగా మరో రూ.6198 కోట్లు విడుదల చేసింది. అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికార పార్టీ ఎమ్మెల్యేలతో పాటు సీపీఐ, బీజేపీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. పార్టీలకు అతీతంగా ఈ వేడుకలో పాలుపంచుకున్న నేతలందరికీ ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. వ్యవసాయం దండుగ కాదు.. పండుగ చేసి చూపిస్తామని 2022 మే 6వ తేదీన కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్ చేసిందని సీఎం గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులు సంతోషంగా ఉండాలని అధికారంలో చేపట్టిన ఎనిమిది నెలల్లోనే రైతు రుణమాఫీ అమలు చేశామని చెప్పారు. దేశంలో కొన్ని కార్పొరేట్ సంస్థలు బ్యాంకుల నుంచి అప్పులు తీసుకొని, దివాళా తీసినట్లు మోసం చేశాయని అన్నారు. గడిచిన పదేండ్లలో బ్యాంకులకు దాదాపు రూ. 14 లక్షల కోట్లు ఎగవేశాయని అన్నారు. పది మందికి అన్నం పెట్టే రైతులు మాత్రం పంట దిగుబడి రాక, గిట్టుబాటు ధర లేక అప్పులు చెల్లించలేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఆత్మ గౌరవం దెబ్బతిని కొందరు రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డ విషాద ఘటనలు చోటు చేసుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే రైతుల కుటుంబాల్లో విషాదం ఉండకుండా ఆనందం నింపాలని రూ.రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం రూ.లక్ష రైతు రుణమాఫీ కూడా సరిగ్గా చేయలేక పోయిందని, మొదటి సారి అధికారంలో ఉన్నప్పుడు నాలుగు విడతల్లో మాఫీ చేస్తే.. రైతులు తమ అప్పుకు మించి మిత్తీలు కట్టాల్సిన పరిస్థితి వచ్చిందని గుర్తు చేశారు. రెండో సారి అదే హామీతో అధికారంలో వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.19 వేల కోట్లు ఇస్తామని చెప్పి, రూ.12 వేల కోట్లు విడుదల చేసిందని అన్నారు. దాదాపు రూ.7 వేల కోట్లు రైతులకు రుణ మాఫీ చేయకుండా ఎగవేసిందని అన్నారు. అప్పుల్లో కూరుకుపోయిన తెలంగాణ ప్రభుత్వం ఎలా రుణమాఫీ చేస్తుందని కొందరు తమను అవహేళన చేశారని అన్నారు. శాపనార్థాలు పెట్టారని గుర్తు చేశారు. కానీ తమ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆగస్ట్ నెలలోగా రుణమాఫీకి ప్రణాళిక ప్రకారం



నిధులను సమీకరించిందని చెప్పారు. ఇది తమ ప్రభుత్వం చిత్తశుద్ధి, నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. జవహర్ లాల్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి దేశంలోనే హరిత విప్లవం తీసుకు వచ్చారని, జైజవాన్, జై కిసాన్ నినాదాలతో దేశ భద్రత, ఆహార భద్రతకు అనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిచ్చిందని గుర్తు చేశారు. రైతులకు మేలు చేసేందుకే భాక్రానంగల్ నుంచి నాగార్జునసాగర్ ప్రాజెక్టులు నిర్మించిందని, పేద రైతులకు తక్కువ వడ్డీలకు రుణాలు ఇచ్చేందుకు ఇందిరమ్మ బ్యాంకుల జాతీయికరణ చేసిందని, , సోనియా గాంధీ నేతృత్వంలోని మన్ మోహన్ సింగ్ ప్రభుత్వం ఆహార భద్రత చట్టం తెచ్చిందని, రూ.72 వేల కోట్ల రుణాలు మాఫీ చేసి రైతులను ఆదుకుందని గుర్తు చేశారు. విత్తనాలు, ఎరువుల సబ్సిడీ, ఉచిత విద్యుత్తు, పంటల బీమా, మద్దతు ధరలను అందించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. అప్పుడు .. ఇప్పుడు ఎప్పుడూ కాంగ్రెస్ రైతు పక్షపాతి అని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం నెల రోజుల్లోనే లక్షన్నర లోపు రైతు రుణాలను మాఫీ చేశామని, అగస్టులోగా రూ.2లక్షల రుణమాఫీ పూర్తి చేసి రైతులను రుణ విముక్తులను చేస్తామని భరోసా ఇచ్చారు.

# అఖిలేశ్ యాదవ్ వర్సెస్ అనురాగ్ ఠాకూర్

● లోక్‌సభలో మాటల యుద్ధం ● అగ్నిపథ్ పథకంపై వాడివేడి చర్చ
● అఖిలేష్ విమర్శలకు అనురాగ్ కౌంటర్
● అగ్నివీరులకు సర్కార్ అండగా నిలుస్తుందన్న ఠాకూర్



ఢిల్లీ: లోక్సభలో బడ్జెట్పై చర్చలో భాగంగా అగ్నిపథ్ పై తీవ్ర చర్చ జరిగింది. దీనిపై సమాజ్వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ ( ), మాజీ కేంద్రమంత్రి, భాజపా ఎంపీ అనురాగ్ ఠాకూర్ మధ్య మాటల యుద్ధం జరిగింది. అఖిలేశ్ మాట్లాడుతూ మోదీ సర్కార్పై విమర్శలు గుప్పించారు. ఆయన వ్యాఖ్యలపై స్పందించిన అనురాగ్ కౌంటర్ ఇచ్చారు. కేంద్రం ప్రవేశపెట్టిన అగ్నిపథ్ పథకాన్ని ప్రస్తావిస్తూ.. అఖిలేశ్ తీవ్ర విమర్శలు చేశారు. దేశం కోసం ఆర్మీలో చేరాలనుకునే ఏ ఒక్కరూ దీన్ని అంగీకరించేందుకు సిద్ధంగా లేరు. అయితే.. ఇది మంచి పథకం కాదని కేంద్రానికీ తెలుసు.. అందుకే అగ్నివీరులకు ఉద్యోగ కోటా ఇవ్వాలని బీజేపీ పాలిత రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తోంది అని విమర్శించారు.

**100 శాతం హామీ..** అఖిలేశ్ వ్యాఖ్యలకు బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ స్పందిస్తూ.. దేశ తొలి పరమవీర చక్ర అవార్డు గ్రహీత, మేజర్ సోమనాథ్ శర్మ జన్మభూమి హిమాచల్ ప్రదేశ్ నుంచే నేనూ వచ్చాను. కార్గిల్ యుద్ధంలో అమరులైన అనేకమంది ఈ రాష్ట్రానికి చెందిన వారు. చాలా కాలంగా పెండింగ్లో ఉన్న వన్ ర్యాంక్.. వన్ పెన్షన్ డిమాండ్ను నెరవేర్చింది మోదీ సర్కార్. అగ్నివీరులకు ఉపాధికి 100 శాతం హామీ ఉంటుంది అని పేర్కొన్నారు.

# మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

### బీఆర్ఎస్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



తెలంగాణ బ్యూరోప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం బంగారు తెలంగాణ సాధనే లక్ష్యంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. కానీ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మండిపడ్డారు. శాసనసభలో బడ్జెట్ పద్దులపై చర్చ సందర్భంగా అనిల్ జాదవ్ మాట్లాడారు. ప్రస్తుత ప్రభుత్వంలో మా సమస్యలు ఎవరి దగ్గర చెప్పుకోవాలో అర్థం కావడం లేదు. ఎస్సీ, ఎస్టీ శాఖలకు మంత్రి లేకపోవడం.. వారి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి రాష్ట్ర ప్రజలకు అర్థమైతుంది. చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నో హామీలు ఇచ్చింది. కానీ వాటి అమలుకు బడ్జెట్లో కేటాయింపులు లేవు. 40 వేల దళిత కుటుంబాలకు 10 లక్షల చొప్పున కేసీఆర్ ఆర్థిక సాయం అందించాం. కాంగ్రెస్ పార్టీ దళితబంధు కింద 12 లక్షలు అందిస్తామని చెప్పి బడ్జెట్లో కేటాయింపులు చేయకుండా మోసం చేసింది. విద్యా జ్యోతి పథకం పేరుతో 10 పాసైన విద్యార్థులకు 10 వేలు, 12 పాసైన విద్యార్థులకు 15 వేలు, డిగ్రీ పాసైన విద్యార్థులకు 25 వేలు, పీజీ పాసైన విద్యార్థులకు రూ. లక్ష, పీహెచ్డీ పాసైన విద్యార్థులకు రూ. 5 లక్షలు ఇస్తామని చెప్పి కేటాయింపులు చేయలేదు. ఈ పథకాలను ఏ విధంగా అమలు చేస్తారో చెప్పాలి. 15 ఏండ్లు నిండిన విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామన్నారు. వాటికి కేటాయింపులు లేవు అని అనిల్ జాదవ్ తెలిపారు. ఎస్టీలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామన్నారు. వాటి ఊసే లేదు. కార్పొరేషన్లకు 25 లక్షల చొప్పున నిధులు ఇస్తామన్నారు. కానీ నిధులు కేటాయించలేదు. ఐటీడీఏ కేంద్రాల్లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ఆడపిల్ల పెళ్లి చేయాలంటే గిరిజన ఆదివాసీ బిడ్డలకు ఎంతో కష్టమని చెప్పి కల్యాణలక్ష్మి కింద లక్ష కట్నం అందించి కేసీఆర్ ఆదుకున్నారు. ఈ పథకానికి అదనంగా తులం బంగారం ఇస్తామని అధికారంలోకి వచ్చి 8 నెలలైనా అమలు చేయలేదు అని అనిల్ జాదవ్ గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపే కుల గుణన చేసి మైనార్టీలకు కూడా సంక్షేమ పథకాల్లో రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు. మైనార్టీ బడ్జెట్ 4 వేల కోట్లకు పెంచి సబ్ ప్లాన్ అమలు చేస్తామని చెప్పారు. కానీ 2258 కోట్లు మాత్రమే ప్రతిపాదించారు బడ్జెట్లో. మైనార్టీల అభివృద్ధి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు అని ఆయన పేర్కొన్నారు. జూన్ 2న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పారు. కానీ అతిగతీ లేదు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ప్రస్తావన లేదు. గ్రూప్-1లో 1:100 నిష్పత్తిలో పిలుస్తామన్నారు. గ్రూప్- 2లో 2 వేలు, గ్రూప్- 3లో 3 వేల పోస్టులు పెంచుతామన్నారు. కానీ అమలు చేయడం లేదు. ఉద్యోగాల్లో కేసీఆర్ 95 శాతం రిజర్వేషన్లు అమలు చేశారు. ఎస్టీ రిజర్వేషన్లు కూడా కేసీఆర్ పెంచారు. స్పోర్ట్స్ స్కూల్స్లో స్టాఫ్ కొరతను అధిగమించేలా చర్యలు తీసుకోవాలి. అన్ని గురుకులాలు, మోడల్స్ స్కూల్స్లో అదనపు గదులను నిర్మాణం చేయాలి అని ప్రభుత్వాన్ని అనిల్ జాదవ్ కోరారు.

# వల్లకాడుగా వయనాడ్

● 123కి చేరిన మృతుల సంఖ్య.. 600 మంది గల్లంతు ● ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్ సాయంతో రెస్క్యూ ఆపరేషన్ ● భారీ వర్షంతో సహాయక చర్యలకు అంతరాయం
● రెండు రోజులు సంతాప దినాలుగా ప్రకటించిన ప్రభుత్వం



వయనాడ్: కేరళలో భారీ వర్షాలు విలయాన్ని సృష్టించాయి. ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడడంతో వంద మందికిపైగా విగతజీవులుగా మారగా.. వందలమంది శిథిలాల్లో చిక్కుకుపోయారు. మరికొంత మంది ఆచూకీ లేకుండా పోయింది. 600మందికి పైగా గల్లంతు కావడానికి తోడు శిథిలాల కింద ఉన్న వారి ఆర్తనాదాలతో ఆ ప్రాంతమంతా మరుభూమిలా మారింది. సైన్యం, ఎన్డీఆర్ ఎఫ్ దళాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టగా.. ఎడ తెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలు సహాయక చర్యలకు అంతరాయం కలిగిస్తోంది.

**అరేబియా వేడెక్కడమే కారణమా ?**

ఇంతటి భారీ విషాదానికి దారితీయడానికి అరేబియా సముద్రం వేడెక్కడమూ ఓ కారణమని నిపుణులు అంచనా. స్వల్ప వ్యవధిలోనే దట్టమైన మేఘాలు ఏర్పడటం, తద్వారా అతిభారీ వర్షాలకు కారణ మయ్యిందని వాతావరణ శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో వరుస కొండచరియలతో కేరళ వణికిపోతోంది. అనేక జిల్లాల్లో 24 గంటల వ్యవధిలో 10 సెం.మీ వర్షపాతం రికార్డ య్యింది. కొట్టాయం..తదితర జిల్లాల్లో 8 సెం.మీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. గత రెండు వారాలుగా కొంకణ్ ప్రాంతంలో రుతుపవనాలు చురుకుగా ఉండటం, ఉపరితల ద్రోణి కారణంగా కాసార్గోడ్, కన్నూర్, వయనాడ్, కొయ్కోడ్, మలప్పురం జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదవుతోందని కొచ్చి యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీకి చెందిన రాడార్ పరిశోధన కేంద్రం డైరెక్టర్ అభిలాష్ పేర్కొన్నారు.



**2019 మాదిరిగానే..**

రెండు వారాలుగా కురుస్తున్న వర్షాలతో నేల మొత్తం తేమగా మారింది. ఇదే సమయంలో వేడిగాలుల కారణంగా అరేబియా తీరంలో దట్టమైన మేఘాల వ్యవస్థ ఏర్పడింది. సుదీర్ఘ సమయం పాటు ఉరుములు, మెరుపులతో కూడిన ఈ మేఘాల కారణంగా వయనాడ్, కొలికోడ్, మలప్పురం, కన్నూర్లలో భారీ వర్షాలు కురిశాయి. దీంతో కొండచరియలు విరిగిపడ్డాయి అని అభిలాష్ వెల్లడించారు. 2019లో రాష్ట్రంలో వరదలకు కారణమైన దట్టమైన మేఘాల మాదిరిగానే ఇవి ఉన్నాయన్నారు.

**ముందే గుర్తించిన శాస్త్రవేత్తలు..**

అరేబియా సముద్ర తీరంలో ఈ తరహా దట్టమైన మేఘాల ధోరణిని శాస్త్రవేత్తలు ముందుగానే గుర్తించారని అభిలాష్ పేర్కొన్నారు. ముఖ్యంగా ఆగ్నేయ అరేబియా వేడెక్కుతుందని, దీంతో కేరళ సహా ఈ ప్రాంతం ఉష్ణగతికంగా అస్థిరమైందిగా మారినట్లు తమ పరిశోధనలో తేలిందన్నారు. ఇలా వాతావరణంలో అస్థిరతే దట్టమైన మేఘాలు ఏర్పడటానికి కారణమన్నారు. ఈ రకమైన వర్షపాతం గతంలో ఉత్తర కొంకణ్ ప్రాంతంలో సాధారణంగా కనిపించేదంటున్నారు.



**సహాయక శిబిరంపైనా బండరాళ్లు..**

పశ్చిమ కనుమల నడుమ ఆహ్లాదంగా ఉండే కేరళలోని వయనాడ్ జిల్లాలోని మెప్పాడి, ముండక్కై, చురల్మల ప్రాంతాల్లో ఇప్పుడు ప్రకృతి ప్రకోపంతో అతలాకుతలంగా మారింది. తొలుత అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ముండక్కై ప్రాంతంలో కొండచరియలు విరిగిపడ్డాయి. సమాచారమందుకున్న రెస్క్యూ సిబ్బంది వెంటనే అక్కడకు వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. కొంతమంది బాధితులను సమీపంలోని చురల్మల స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన సహాయక శిబిరానికి పంపించారు. అయితే ప్రమాదవశాత్తూ తెల్లవారుజామున 4 గంటలకు ఈ స్కూల్ సమీపంలో మరోసారి కొండచరియలు పడ్డాయి. దీంతో శిబిరం సహా చుట్టుపక్కల ఇళ్లు, దుకాణాలు బురదలో కొట్టుకుపోయాయి.

**గల్లంతైన 600మంది కోసం తీవ్ర గాలింపు**

వయనాడ్ విలయంలో దాదాపు 600 మంది వలస కార్మికుల జాడ గల్లంతైంది. వారి కోసం గాలింపు చర్యలు తీవ్రం చేశారు. అనేక మంది శిథిలాల కింద చిక్కుకుని సాయం కోసం ఆర్తనాదాలు చేస్తున్నారు. వీరిని కాపాడేందుకు సహాయక బృందాలు రంగంలోకి దిగాయి. ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్ సాయంతో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. అయితే ఎడతెరిపి లేని వర్షం కారణంగా సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. ముండక్కైలో ఈ మధ్యాహ్నం మరోసారి కొండచరియలు విరిగిపడినట్లు సమాచారం. వరద, బురద ప్రవాహంతో వందల మంది కొట్టుకుపోయినట్లు సమాచారం. వారి ఆచూకీ కోసం సహాయక బృందాలు గాలింపు చేపడుతున్నారు. డ్రోన్లు, జాగిలాలతో అన్వేషణ సాగిస్తున్నారు. మరోవైపు, వయనాడ్ విపత్తు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రేపటి నుంచి రెండు రోజులు సంతాపదినాలుగా ప్రకటించింది.

**వెల్లడవుతున్న ఆందోళనకర విషయాలు**

సహాయక చర్యలు ముందుకుసాగే కొద్దీ ఆందోళనకర విషయాలు వెల్లడవుతున్నాయి. 600 మంది వలస కార్మికుల ఆచూకీ గల్లంతు కావడానికి తోడు స్థానికంగా మొబైల్ ఫోన్ నెట్వర్క్ కూడా దెబ్బతినడం సమస్యను మరింత తీవ్రంగా మార్చింది. ముండక్కై ప్రాంతంలో ఉన్న తేయాకు, కాఫీ, యాలకుల తోటల్లో పనిచేసేందుకు పశ్చిమ బెంగాల్, అస్సాం నుంచి వందల మంది కార్మికులు వస్తుంటారు. ఇక్కడి హారిసన్ మలయాళీ ప్లాంటేషన్ లిమిటెడ్లో పనిచేయడానికి దాదాపు 600 మంది వచ్చారు. వీరంతా ముండక్కైలోనే నివాసం ఉంటున్నారు. తాజాగా కంపెనీ జనరల్ మేనేజర్ బెనిల్ జోన్స్ మాట్లాడతూ మా కార్మికులతో ఇప్పటి వరకు సంప్రదించలేకపోయాం. దీనికి తోడు మొబైల్ ఫోన్ నెట్వర్క్లు కూడా పనిచేయడంలేదు అని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. స్థానికుల కథనం ప్రకారం ఈ ప్రాంతంలోని నాలుగు వీధుల్లో 65 కుటుంబాలు నివాసం ఉండే ప్రాంతాలపై నిన్న కొండ చరియలు () విరిగిపడ్డాయి. ఆ మొత్తం ఇళ్లు ధ్వంసమైనట్లు చెబుతున్నారు.

**చలియార్ నదిలో తేలియాడుతున్న మృతదేహాలు..**

మరోవైపు వయనాడ్లో కొండచరియలు విరిగిపడిన ఘటనకు సంబంధించి చాలా మృతదేహాలు మల్లప్పురం చలియార్ నదిలో తేలియాడుతున్నట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఘటనా స్థలానికి కిలోమీటర్ల దూరంలో దాదాపు 11 మృతదేహాలను స్వాధీనం చేసుకొన్నారు. వీటిల్లో చాలా వాటికి శరీర భాగాలు లేవు. ఈ రకంగా కొట్టుకొచ్చిన మూడేళ్ల పాప మృతదేహం స్థానికులను కలచివేసింది. అటవీ ప్రాంతంలోకి ఐదు మృతదేహాలు కొట్టుకు వచ్చినట్లు స్థానిక ఆదివాసీలు తెలిపారు. ఎమ్మెల్యే ఐసీ బాల కృష్ణన్ కూడా నదిలో అనేక శవాలు తేలుతున్నట్లు ధ్రువీకరించారు. కాల్పెట్టా ఎమ్మెల్యే టి సిద్ధిఖీ మాట్లాడుతూ ముండక్కై గ్రామంలో పరిస్థితి ఊహించిన దానికన్నా భయానకంగా ఉండొచ్చని పేర్కొన్నారు. బాధితులకు సాయం చేయడానికి నౌకాదళానికి చెందిన 30 మంది గజ ఈతగాళ్లను రప్పించారు. మరోవైపు రెండు ఎయిర్ఫోర్స్ హెలికాప్టర్లను రంగంలోకి దించారు.

# హావ్ మోర్ టీ, నో మోర్ పఫ్స్‌కు విశేష స్పందన



అమరావతి బ్యూరో, ప్రతినిధి: పొగాకు వినియోగం వల్ల కలిగే విషపూరిత ప్రభావాలను గురించి నొక్కిచెప్పడానికి ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రోత్సహించడానికి హావ్ మోర్ టీ, నో మోర్ పఫ్స్ అనే పేరుతో ఒక ఆసక్తికరమైన ఇంటరాక్టివ్ హెల్త్ క్యాంపెయిన్ను వైజాగ్ లోని హెచ్సిజి క్యాన్సర్ సెంటర్ నిర్వహించింది. టీ స్టాల్స్లో టీ, సిగరెట్లు తాగడానికి గుమిగూడే వినియోగదారులకు హావ్ మోర్ టీ, నో మోర్ పఫ్స్ అనే ఆకర్షణీయమైన నినాదంతో టీకప్పులను హెచ్సిజి క్యాన్సర్ సెంటర్, వైజాగ్ పంపిణీ చేసింది. ఆరోగ్యకరమైన జీవనశైలితో టీని అనుబంధించేటప్పుడు పొగాకు యొక్క హానికరమైన ప్రభావాలను ప్రజలకు గుర్తు చేయాలనే ఆలోచనతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా నగరవాసులపై శాశ్వత ముద్రను సృష్టించడం, వారి అలవాట్లను పునఃపరిశీలించుకోమని ప్రోత్సహించడం మరియు వారి శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడం, చివరికి క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రచారానికి విశేషమైన రీతిలో సానుకూల స్పందన లభించింది.హెల్త్కేర్ గ్లోబల్ ఎంటర్ప్రైజెస్ లిమిటెడ్, రీజినల్ బిజినెస్ హెడ్ ఏపీ అండ్ ఈస్ట్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించాలనే మా నిబద్ధతలో భాగంగా, హెచ్సిజి క్యాన్సర్ సెంటర్, వైజాగ్, హావ్ మోర్ టీ, నో మోర్ పఫ్స్ ప్రచారాన్ని ప్రారంభించింది. స్థానిక టీ స్టాల్స్లో ఆకర్షణీయమైన నినాదంతో కూడిన టీ కప్లను పంపిణీ చేయడం ద్వారా, పొగాకు యొక్క హానికరమైన ప్రభావాలను మన కమ్యూనిటీకి గుర్తుచేయాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము.

అదే సమయంలో సిగరెట్ లేకుండా టీని ఆస్వాదించమని వారిని ప్రోత్సహించాము. ఈ కార్యక్రమానికి లభించిన అపూర్వమైన సానుకూల ప్రతిస్పందన, చిన్నవే అయినప్పటికీ ఆలోచనాత్మక చర్యలు ప్రజారోగ్యం మరియు శ్రేయస్సుపై గణనీయమైన ప్రభావాన్ని చూపగలవని మాకు తెలిపింది. పొగాకు ప్రభావం పై చర్చను ప్రేరేపించినందుకు మేము గర్విస్తున్నాము మరియు తమ అలవాట్లను పునరాలోచించుకోవడానికి చాలా మందిని ప్రేరేపించాము, తద్వారా ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు దోహదపడుతున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను గురించి వైజాగ్లోని హెచ్సిజి క్యాన్సర్ సెంటర్ సిఒఒ డాక్టర్ ఆదిత్య కౌరా వెల్లడిస్తూ పొగాకు వినియోగం రహిత నగరంగా వైజాగ్ నగరాన్ని మార్చాలనే మా ప్రయత్నానికి వైజాగ్లోని ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మద్దతునివ్వడం తో పాటుగా 'హావ్ మోర్ టీ, నో మోర్ పఫ్స్' ప్రచారాన్ని ఉత్సాహంగా స్వీకరించారు. వైజాగ్లోని హెచ్సిజి క్యాన్సర్ సెంటర్, మెడికల్ ఆంకాలజీహేమటాలజీ కన్సల్టెంట్ డాక్టర్ సంకేత్ కోట్నే మాట్లాడుతూ, మా హావ్ మోర్ టీ, నో మోర్ పఫ్స్' ప్రచారం ద్వారా వైజాగ్ ప్రజల దృష్టినిఅన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలి ని ప్రేరేపించడం హెచ్సిజి క్యాన్సర్ సెంటర్, వైజాగ్ ప్రచారం లక్ష్యంగా పెట్టుకుంది. వైజాగ్లో 'హావ్ మోర్ టీ, నో మోర్ పఫ్స్' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమం ద్వారా పొగాకు యొక్క హానికరమైన ప్రభావాల గురించి తెలుసుకున్న తర్వాత వైజాగ్ వాసులు ఆరోగ్యకరమైన అలవాట్లను స్వీకరించడానికి ప్రతిజ్ఞ చేశారు.

# పెన్షన్ జాప్యంపై సుప్రీం ఆగ్రహం

● కేంద్రానికి రూ.2లక్షల ఫైన్ ● నవంబర్ 14లోగా సమస్యను పరిష్కరించాలని ఆదేశం ● లేదంటే
లేదంటే తామే ఆదేశాలు ఇవ్వాల్సి వస్తుందన్న సుప్రీం
● ఇదే ప్రభుత్వానికి లాస్ట్ ఛాన్స్ అంటూ వార్నింగ్



ఢిల్లీ: భారత సైన్యంలో రిటైర్డ్ రెగ్యులర్ కెప్టెన్లకు చెల్లించే పెన్షన్కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకోకపోవడంపై భారత సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. వన్ ర్యాంక్ వన్ పెన్షన్ పథకం ప్రకారం పింఛను చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఈ ప్రక్రియలో ఏళ్లతరబడి జాప్యం చేస్తోందని మండిపడింది. ఈ క్రమంలో కేంద్రానికి రూ.2 లక్షల జరిమానా విధించింది. ప్రభుత్వానికి చివరి అవకాశం ఇచ్చిన సర్వోన్నత న్యాయస్థానం.. నవంబర్ 14లోగా సమస్యను పరిష్కరించాలని ఆదేశించింది. లేదంటే పెన్షన్ పెంపుపై తామే ఆదేశాలు ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరించింది. పదవీవిరమణ పొందిన అధికారుల పింఛనుకు సంబంధించి నెలకొన్న సమస్యలపై దాఖలైన పిటిషన్లను జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఆర్.మహదేవన్లతో కూడిన సుప్రీం ధర్మాసనం విచారించింది. ఈ క్రమంలో ఏళ్లతరబడి ప్రభుత్వం ఓ నిర్ణయానికి రాకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

ఎన్నాళ్లు ఇది కొనసాగుతుంది? 2021 నుంచి ఈ వ్యవహారంపై చర్చ జరుగుతోంది. అయినా నిర్ణయం తీసుకోలేదు అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. నవంబర్ 14లోగా తుది నిర్ణయం తీసుకోకుంటే రిటైర్డ్ రెగ్యులర్ కెప్టెన్లకు 10శాతం పెన్షన్ పెంచేలా తామే ఆదేశాలు ఇస్తామని హెచ్చరించింది. కేంద్రం తరఫున హాజరైన అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భట్టీ వాదిస్తూ.. క్షమాపణలు మాత్రమే చెప్పగలను. మాకు మరో అవకాశం ఇవ్వండి. ఈ విషయంపై నిర్ణయం తీసుకుంటాం. మూడు నెలల గడువు ఇవ్వండి అని విజ్ఞప్తి చేశారు. ఇందులో ఆరు సమస్యలున్నాయని.. వీటిని పరిశీలించాల్సి ఉందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని, ఇందుకోసం మరో అవకాశం ఇవ్వాలని కోరారు. తొలుత అందుకు న్యాయస్థానం నిరాకరించినప్పటికీ.. చివరగా ఓ అవకాశం ఇస్తున్నట్లు పేర్కొంది.



# తెలంగాణ విద్యుత్ కమిషన్ ఛైర్మన్‌గా జస్టిస్ లోకూర్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ విద్యుత్ కమిషన్ కొత్త చైర్మన్గా జస్టిస్ మదన్ భీమ్ రావు లోకూర్ని రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నాడు నియమించింది. లోకూర్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పలు కీలక కేసుల్లో తీర్పును వెలువరించారు. 1953, డిసెంబర్ 31న జన్మించారు. 1977, జూలై 28న న్యాయవాద వృత్తిని ఆయన ప్రారంభించారు. 2010%-%12 మధ్యకాలంలో గువాహటి, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నిధులు నిర్వర్తించారు. 2012 జూన్లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా లోకూర్ను నియమించారు. భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ)తో కలిసి 47 కేసుల్లో కీలక తీర్పులు ఇచ్చారు. అప్పటి సీజేఐ జస్టిస్ దీపక్ మిశ్రా వ్యవహారశైలికి వ్యతిరేకంగా మీడియా సమావేశం ఏర్పాటు చేసిన నలుగురు జడ్జీల్లో జస్టిస్ లోకూర్ ఒకరు. బీఆర్ఎస్ హయాంలో విద్యుత్ కొనుగోలు, ప్లాంట్ల నిర్మాణంలో జరిగిన అవకతవకలను బయటపెట్టేందుకు రేవంత్ సర్కార్ వేగంగా చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా విద్యుత్ కమిషన్కు కొత్త చైర్మన్ను నియమించింది. కేసీఆర్ ప్రభుత్వంలో జరిగిన విద్యుత్ ఒప్పందాలు, యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంట్ల అవకతవకలపై జ్యుడీషియల్ విచారణను ప్రభుత్వం వేగవంతం చేసింది. అయితే, లోకూర్ మళ్లీ మొదటి నుంచి మొదటి నుంచి పలు కీలక అంశాలపై విచారణ జరిపే అవకాశం ఉంది. ఏ ఏ అంశాలపై జస్టిస్ నరసింహారెడ్డి విచారణ జరిపారో ఆయా అంశాలపై విచారణనె లోకూర్ కొనసాగించనున్నారు. మరోవైపు, నిన్న అసెంబ్లీలో విద్యుత్ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగింది. అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధం తారా స్థాయికి చేరింది. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్లో రూ.15 వేల కోట్ల దోపిడీ జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆరోపించారు. భద్రాద్రి పవర్ ప్రాజెక్టులోనూ మెగావాట్కు రూ.రెండున్నర కోట్ల చొప్పున అంచనా పెంచి.. మొత్తంగా రూ.రెండున్నర వేల కోట్లు అక్రమాల లెక్కతేలాలని అన్నారు. దొరికిపోతామని అర్థమైనందునే.. మాజీ సీఎం కేసీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లి విచారణ కమిషన్ను రద్దు చేయాలంటూ కోరారని ఆరోపించారు. కానీ, విచారణ అనంతరం సుప్రీంకోర్టు కమిషన్ను కొనసాగించాల్సిందిగా స్పష్టం చేసిందని తెలిపారు. సోమవారం అసెంబ్లీలో చర్చ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ, "మాజీ మంత్రి ఆవేదన చూస్తుంటే ఇప్పటికే చర్లపల్లి జైల్లో ఉన్నట్లుంది. జ్యుడీషియల్ విచారణ మేము అనలేదు. ఇదే సభలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి కొన్ని అంశాల్ని ప్రస్తావించినప్పుడు మా నిజాయితీని మేం నిరూపించుకుంటాం.. విచారణకు ఆదేశాలివ్వాలని కోరారు.

# నేడు తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణస్వీకారం



తెలంగాణ బ్యూరోప్రతినిధిఃఐ తెలంగాణ గర్నవర్గా నియామకమైన జిష్ణుదేవ్ వర్మ బుధవారం పదవీ ప్రమాణస్వీకారం చేయనున్నారు. రాజ్‌భవన్‌లో బుధవారం సాయంత్రం 5.03 గంటలకు ఆయన గవర్నర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టనున్నట్లు రాజ్‌భవన్ పేర్కొంది. రెండురోజుల కిందట కేంద్ర ప్రభుత్వం 9 రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించిన విషయం తెలిసిందే. జిష్ణుదేవ్ వర్మ 2018 నుంచి 2023 వరకూ త్రిపుర రాష్ట్ర డిప్యూటీ సీఎంగా పని చేశారు. 1957 ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున జిష్ణుదేవ్ వర్మ జన్మించారు. అంతేకాదు గతంలో బాడ్మింటన్ అసోషియేషన్ ఆఫ్ ఇండియాకు అధ్యక్షుడిగా సేవలందించారు. ఈయన త్రిపుర రాజ కుటుంబానికి చెందిన కాగా.. రామ జన్మభూమి ఉద్యమ సమయంలో పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో పార్టీలో 1990లో చేరారు. ఆయన అప్పటి నుంచి ఆ పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ వచ్చారు. త్రిపుర ప్రభుత్వంలో ఆయన మంత్రిగా విద్యుత్, గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్, ఆర్థిక, ప్రణాళిక, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణ శాఖల బాధ్యతలను నిర్వర్తించారు.

# కొలిక్కొచ్చిన టీపీసీసీ చీఫ్ ఎంపిక ప్రక్రియ

## 15 రోజుల్లో పీసీసీ చీఫ్ ఎంపిక



తెలంగాణ బ్యూరోప్రతినిధిః : తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిపై దాదాపుగా స్పష్టత వచ్చింది. సామాజిక సమీకరణాల ఆధారంగా ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. 15 రోజుల్లో కొత్త పీసీసీ చీఫ్ అభ్యర్థి పేరును ప్రకటించే అవకాశం ఉంది. టీ పీసీసీ పోస్ట్ కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన కీలక నేతలు జోరుగా లాబీయింగ్ చేశారు. కొద్దిరోజులు ఢిల్లీలోనే మకాం వేశారు. చివరికి హైకమాండ్ ఎస్టీ నేత వైపు మొగ్గుచూపారని విశ్వసనీయ సమాచారం. అభ్యర్థి ఎవరనే అంశం కొద్దిరోజుల్లో తేలనుంది.పీసీసీ చీఫ్ ఎంపిక కోసం ఇటీవల పలుమార్లు సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లారు. హైకమాండ్ పెద్దలతో మాట్లాడారు. మంత్రులు, కీలక నేతల సూచనలను కూడా అధిష్ఠానం పరిగణలోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. ఎస్టీ (లంబాడ) సామాజిక వర్గానికి చెందిన నేతకు పదవి ఇచ్చేందుకు సుముఖంగా ఉంది. మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అతని అభ్యర్థిత్వంపై సీఎం రేవంత్ సహా మంత్రులు, కీలక నేతలు సానుకూలంగా ఉన్నారని సమాచారం. అందరి అభిప్రాయం తీసుకునే బలరాం నాయక్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారని, ప్రకటించడమే మిగిలి ఉందని కాంగ్రెస్ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతుంది. పీసీసీ చీఫ్ అభ్యర్థిత్వం కన్ఫామ్ అయ్యింది. సీఎం రేవంత్ రెడ్డి వచ్చేనెల 2వ తేదీ నుంచి విదేశాలకు వెళుతున్నారు. ఫారిన్ టూర్ ముగించుకొని 14వ తేదీన స్వదేశం తిరిగొస్తారు. ఆయన రాష్ట్రానికి వచ్చిన తర్వాత పీసీసీ చీఫ్ను ప్రకటిస్తారు. సీఎం రేవంత్ రాష్ట్రంలో ఉండకపోవడంతో పీసీసీ చీఫ్ అభ్యర్థి ప్రకటన వాయిదా పడింది. వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిపై స్పష్టత వచ్చిందని కాంగ్రెస్ నేతల్లో చర్చ జరుగుతోంది. బీసీ సామాజిక వర్గానికి చెందిన నేతకు కార్యనిర్వహక అధ్యక్ష పదవి ఇచ్చే అవకాశం ఉంది. గత 8 నెలల నుంచి రేవంత్ రెడ్డి సీఎం పదవితోపాటు పీసీసీ చీఫ్గా వ్యవహరిస్తున్నారు. రేవంత్ పీసీసీ చీఫ్గా అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లి, పార్టీని విజయతీరాలకు చేర్చారు. రేవంత్ను సీఎం పదవి వరించింది. ముఖ్యమంత్రి పదవి చేపట్టినప్పటికీ పీసీసీ చీఫ్ను హైకమాండ్ ఎంపిక చేయలేదు. వివిధ కారణాలతో ఎంపిక ప్రక్రియ వాయిదా పడింది. వెంటనే లోక్ సభ ఎన్నికలు, ఇతర అంశాలతో అగ్ర నేతలు తీరిక లేకుండా గడిపారు. దాంతో పీసీసీ చీఫ్ అభ్యర్థి అంశం పెండింగ్లో ఉంది. ఇన్నాళ్లకు అభ్యర్థిని ఖరారు చేశారు. ౧రోజుల్లో పేరు ప్రకటిస్తామని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.

# అసెంబ్లీని ముట్టడించిన సమగ్ర శిక్ష ఉద్యోగులు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్రంలోని విద్యాశాఖలో సమగ్ర శిక్ష అభియాన్ పథకంలో పనిచేస్తున్న దాదాపు 19 వేల మంది మినిమమ్ టైమ్ స్కేల్ (ఎంటీఎస్) ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అసెంబ్లీని ముట్టడించారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన సమగ్ర శిక్ష ఉద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వారిని పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు తక్షణమే మినిమం టైం స్కేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు వరంగల్ వేదికగా తమకు న్యాయం చేస్తామని, బేసిక్ పే అమలు చేస్తామని సీఎం రేవంత్రెడ్డి హామీ ఇచ్చారని, ఇంతవరకు హామీపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు మల్లేశం మండిపడ్డారు. సీఎం రేవంత్రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేసే దాకా ప్రభుత్వంపై నిరసన తెలుపుతామని చెప్పారు. సీఎం రేవంత్రెడ్డి ద్వంద్వ వైఖరిని ఎక్కడికక్కడ ఎండగడుతామని స్పష్టం చేశారు.

# మేం తప్పకుండా సహకరిస్తాం



తెలంగాణ బ్యూరోప్రతినిధి: సోమవారం ఉదయం 10 గంటలకు శాసనసభ ప్రారంభం కాగా, మంగళవారం తెల్లవారుజామున 3 గంటల వరకు సభ కొనసాగిన నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కీలక సూచన చేశారు. మంగళవారం ఉదయం 10 గంటలకు సభ ప్రారంభమైన వెంటనే స్పీకర్ అనుమతితో కేటీఆర్ ఈ సూచన చేశారు. ఒకే రోజు 19 పద్దులపై చర్చ జరిపి అప్రూవ్ చేసుకోవాలనే ఉద్దేశంతో మంగళవారం తెల్లవారుజామున 3 గంటల వరకు సభను నడిపారు. సుదీర్ఘ ప్రసంగాలు చేయొద్దన్న శాసనసభ వ్యవహారాల మంత్రి ప్రతిపాదనను అంగీకరిస్తున్నాము. కానీ ఈ సభలో 57 మంది కొత్త సభ్యులు ఉన్నారు.. వారందరూ మాట్లాడాలని అనుకుంటున్నారు. ఇలా రోజుకు 19 పద్దులపై చర్చ పెట్టకుండా.. రోజుకు 2 లేదా 3 పద్దులపైన చర్చ పెట్టాలని కోరుతున్నాం. రేపు ద్రవ్య వినిమయ బిల్లు పెడుతున్నారు. ఈ సమావేశాలు అయిపోయాయి. కానీ వచ్చే అసెంబ్లీ, బడ్జెట్ సమావేశాల్లో రోజుకు 19 పద్దులు పెట్టకుండా, 2 లేదా 3 పద్దులపై సావధానంగా చర్చ జరిగేలా చర్యలు తీసుకోవాలి. మంత్రులు కూడా సుదీర్ఘ వివరణ ఇచ్చే అవకాశం ఉంటుంది. వచ్చే సెషన్ను అవసరమైతే 20 రోజులు పెట్టాలి. మా వైపు నుంచి తప్పకుండా కో ఆపరేషన్ చేస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# తెలంగాణాలో అల్పపీడనం ప్రభావం మరో రెండ్రోజులు భారీ వర్షాలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణాలో మరో రెండు రోజులు భారీ వర్షాలు కొనసాగుతాయని తాజాగా వాతావరణ శాఖ ప్రకటించింది. ఉత్తర ఛత్తీస్గఢ్ వద్ద అల్పపీడనం ఏర్పడి, తూర్పు మధ్యప్రదేశ్ మీదుగా కొనసాగుతుందని తెలిపింది. దీని ప్రభావంతో ఉత్తర తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, నిజామాబాద్, మెదక్, కామారెడ్డి, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో ఆ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలో వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. కాగా, రాష్ట్రవ్యాప్తంగా జూన్ 1వ తేదీ నుంచి గురువారం వరకు సాధారణం కంటే 30 శాతం అధిక వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ తెలిపింది. గురువారం వరకు 312.2 మి.మీ. సాధారణ వర్షపాతం నమోదవ్వాల్సి ఉండగా.. ఇప్పటివరకు 407.3 మి.మీ. వర్షపాతం నమోదైంది.

# రన్నింగ్ కామెంట్రీ తగదు

## ఆర్టీసీ కార్మికుల బాధ్యత ప్రభుత్వానిదే: పొన్నం



తెలంగాణ బ్యూరోప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ 70వ దశకంలోనే నవోదయ, గురుకులాలను ప్రారంభించిందని, అందులో చదివిన వాళ్లు ఇవాళ చాలా మంది ఉన్నతాధికారులయ్యారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అసెంబ్లీలో ఉద్వేగభరితంగా మాట్లాడిన ఆయన.. భారాస హయాంలో జరిగిన ఆర్టీసీ టెండర్లకు సంబంధించి ప్రశ్నించారు. జీవచ్ఛవంగా మారిన ఆర్టీసీని ఈరోజు క్రమంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. 'ఆర్టీసీ పయ్యా నహీ చలేగా' (ఆర్టీసీ చక్రం నడవదు) అని చెప్పిన భారాస.. ఇవాళ ఆర్టీసీపై మొసలి కన్నీరు కారుస్తోందని మండిపడ్డారు. ఆర్టీసీ కార్మికులంతా తెలంగాణ ఉద్యమ కారులనేన్న పొన్నం.. వారిని కాపాడుకునే బాధ్యత తమ ప్రభుత్వానిదేనన్నారు. అటు శాంతిభద్రతల విషయంలోనూ భారాస సభ్యులు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ను దెబ్బతీసేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రన్నింగ్ కామెంట్రీ చేయడం సభ మర్యాద కాదన్న పొన్నం.. ప్రతిపక్ష నాయకులు అమూల్యమైన సూచనలు, సలహాలు ఇవ్వాలని సూచించారు.

# రేవంత్ లాంటి వారివల్లే తెలంగాణ బలిదానాలు

## హరీష్ రావు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రేవంత్రెడ్డి వంటి నాయకుల కారణంగానే తెలంగాణ కోసం బలిదానాలు జరిగాయని మాజీ మంత్రి, బీఆర్ ఎస్ సీనియర్ నేత హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉద్యమ సమయంలో అనేక సార్లు కేసీఆర్ రాజీనామాలు చేశారని..కానీ, రేవంత్రెడ్డి వంటివారు.. నకిలీ రాజీనామాలు కూడా చేయలేదని.. అందుకే తెలంగాణ వస్తుందో రాదో అనే బెంగతో ఎంతో మంది బలిదానాలు చేశారని .. దీనికి కారణం ఇలాంటి వారేనని చెప్పారు. రేవంత్రెడ్డికి ఇప్పుడు పదవులు దక్కడం.. కేసీఆర్ పుణ్యమేనని హరీశ్రావు చెప్పారు. ఆయన తెలంగాణ తీసుకురాకుండా ఉండి ఉంటే.. ఇప్పుడు పీసీసీ చీఫ్ కానీ, ముఖ్యమంత్రి కానీ అయి ఉండేవారా? అని ప్రశ్నించారు. కేసీఆర్ పూనుకొని ఉద్యమాలు, దీక్షలు చేయబట్టే.. తెలంగాణ తీసుకురాబట్టే.. ఇప్పుడు పదవులు అనుభవిస్తున్నారని చెప్పారు. తెలంగాణ రాకపోయి ఉంటే.. రేవంత్ రెడ్డి ఇంకా చంద్రబాబు చెంతనే ఉండేవారని వ్యాఖ్యానించారు. "తెలంగాణ కోసం ఉద్యమిస్తున్నవారిపై రైఫిల్ దూసింది ఎవరో అందరికీ తెలుసు" అని హరీష్ అన్నారు. తెలంగాణ ఛాంపియన్నని తనకు తానే సర్టిఫికేట్లు ఇచ్చుకోవడం అంటే రేవంత్ రెడ్డి దయ్యాలు వేదాలు వల్లించినట్టేనని వ్యాఖ్యా నించారు. ఈ సందర్భంగా దివంగత జైపాల్ రెడ్డిని కూడా హరీశ్రావు విమర్శించారు. తెలంగాణ సాధన కోసం ఆయన ఎవరినైనా ఒప్పించారా? అని ప్రశ్నించారు. కేసీఆర్ ఏకంగా జాతీయ ప్రాంతీయ పార్టీలైన 36 పార్టీలను ఒప్పించారని తెలిపారు. తెలంగాణ ఏర్పాటు ఖాయమని అనుకున్నాకే.. రేవంత్ రెడ్డి తెలంగాణకు అనుకూలంగా మాట్లాడారని దుయ్యబట్టారు. బీఆర్ ఎస్ పని అయిపోలేదు! బీఆర్ ఎస్ పని అయిపోయిందని కొందరు వ్యాఖ్యలు చేస్తున్నారని.. కానీ.. ఆ పార్టీ సజీవమని హరీష్ చెప్పారు.కాంగ్రెస్ రెండు సార్లు ఓడిపోయిందని.. మరి ఆ పార్టీ పని అయిపోయిందని అనుకోవాలా? గతంలో ఒకసారి ప్రతిపక్ష హోదా కూడారాలేదని.. ఈ విషయాలు గుర్తు పెట్టుకోవాలని సూచించారు. జాతీయ పార్టీగా ఉన్న కాంగ్రెస్ ఒకప్పుడు 18 రాష్ట్రాల్లో కనీసం గెలవలేదన్నారు. ఇండియా కూటమి 28 పార్టీలతో ఏర్పడిందన్న హరీశ్రావు.. ఇప్పుడు కాంగ్రెస్ గెలిచింది కేవలం 99 సీట్లేనని.. బీఆర్ ఎస్ పని అయిపోలేదని, పుంజుకుంటామని తేల్చి చెప్పారు.

# పరిశ్రమలకు ఇచ్చే రాయితీలు వ్యవసాయరంగానికీ ఇవ్వాలి

## కూనంనేని



తెలంగాణ బ్యూరోప్రతినిధి: వ్యవసాయానికి రాష్ట్ర బడ్జెట్లో రూ.72 వేల కోట్లు కేటాయించడం సంతోషంగా ఉందని కొత్తగూడెం సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. రైతులు పండించే పంటపై ఆధారపడే ప్రతి ఒక్కరూ జీవనం సాగిస్తున్నారని చెప్పారు. నిరాదరణకు గురై అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పారు. వ్యవసాయ రంగాన్ని పరిశ్రమగా భావించాలని, పరిశ్రమలకు ఇచ్చే రాయితీలను వ్యవసాయ రంగానికి ఇవ్వాలని కోరారు. నీటిపారుదల శాఖకు రూ.వేల కోట్లు ఖర్చుపెడుతున్నా.. రైతులకు నీరు అందడం లేదన్నారు. ప్రతి ఎకరాకు నీళ్లు వచ్చే విధంగా శ్రద్ధ తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా 158 మంది ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తు చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు.పౌర సరఫరాల శాఖ కార్పొరేషన్కు రైస్ మిల్లర్లు రూ.53 వేల కోట్లు బకాయిలు ఉన్నట్లు చెప్పిన సంబంధిత శాఖ మంత్రి, రూ 3 వేల కోట్లు రికవరీ చేస్తున్నామని అంటున్నారని సిర్పూర్ బీజేపీ ఎమ్మెల్యే హరీశ్బాబు అన్నారు. ఈ అంకెల గారడీ మధ్య మతలబు ఏంటో అర్థం కావడం లేదన్నారు. దక్షిణ తెలంగాణలోని ప్రాజెక్టులపై ఉన్న శ్రద్ధ ఉత్తరతెలంగాణ మీద కూడా చూపాలని డిమాండ్ చేశారు. వార్ధా లేదా తుమ్మిడిహట్టీ వద్ద ప్రాజెక్టును నిర్మించవచ్చని, దీనికి కేంద్రం కూడా సహకరిస్తుందని చెప్పారు. అవసరమైతే 8 మంది భాజపా ఎమ్మెల్యేలంతా వచ్చి ఒప్పిస్తామన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోనే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాపై కక్ష కట్టారని, జిల్లాకు నిధులు కేటాయించని పక్షంలో మహారాష్ట్రలో కలపాలని హరీశ్బాబు డిమాండ్ చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డికి ఝలక్

## సొంత గూటికి చేరుకున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు భారీ షాక్ తగిలింది. ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తన మనసు మార్చుకున్నారు. మళ్లీ సొంతగూటికి చేరుకున్నారు గద్వాల ఎమ్మెల్యే. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ను అసెంబ్లీలో కలిసి గులాబీ పార్టీలో కొనసాగుతానని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి స్పష్టం చేశారు. ఇక కేటీఆర్ను కలిసిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఈ ఏడాది జులై 6వ తేదీన ఎమ్మల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి.. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్కర్నూల్ ఎంపీ మల్లు రవి పాల్గొన్నారు. అయితే ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ప్రధాన కారణం అని జూపల్లి కృష్ణారావు అని వార్తలు వినిపించిన సంగతి తెలిసిందే.

# రెండో విడత రుణమాఫీ చాలా సంతోషాన్ని ఇచ్చింది :మల్లు భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరోప్రతినిధిః లక్షన్నర రూపాయల వరకు రెండో విడత రుణమాఫీని ఇవాల మధ్యాహ్నం అసెంబ్లీ ప్రాంగణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. రెండో దశలో దాదాపు 7 లక్షల మంది రైతులకు రూ.7 వేల కోట్ల రుణమాఫీ చేస్తున్నారు. రుణమాఫీని మూడు విడతల్లో పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈనేపథ్యంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రెండో విడత రుణమాఫీ చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ అవుతున్నాయన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ లో చెప్పినట్టు మాఫీ చేస్తున్నామన్నారు. డిక్లరేషన్ ప్రకటించినప్పుడు చాలామంది అనుమానాలను వ్యక్తం చేశారని తెలిపారు. సాధ్యం కాదనుకున్నవాళ్లకి మేం రుణమాఫీ చేసి చూపిస్తున్నామని తెలిపారు. 1580 కోట్లు రైతు బీమా కింద ప్రభుత్వమే కడుతుందన్నారు. క్రాఫ్ ఇన్సూరెన్స్ 1350 కోట్లు చేయబోతున్నామన్నారు. రాష్ట్ర రైతులకు ఇవాళ పండగ రోజని తెలిపారు. బీఆర్ఎస్ లక్ష రూపాయల రుణమాఫీ నాలుగు విడతల చేసిందని గుర్తు చేశారు. చివరి విడత సగం వదిలేసిందని తెలిపారు. సాధ్యం కాదనుకున్న వాళ్ళకి రుణమాఫీ చేసి చూపిస్తున్నామన్నారు. తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. దేశ రాజకీయాల్లో ఇది చారిత్రక ఘట్టమని తెలిపారు. ఆనాడు మన్మోహన్ సింగ్ నాయకత్వంలో దేశవ్యాప్తంగా రుణమాఫీ..అదే తరపలో రేవంత్ అధ్యక్షతన 31,000 కోట్ల రుణమాఫీ చేస్తున్నారని తెలిపారు. అప్పులో ఉన్న రాష్ట్రాన్ని సరిదిద్దుకుంటూనే ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామన్నారు. ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణాలు మాఫీ చేస్తామన్నారు. పంటల బీమాని పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు. పంటల బీమాని కొనసాగిస్తున్నామని.. ఎన్ని ఇబ్బందులు ఉన్న రైతు భరోసాని కూడా అమలు చేస్తామన్నారు. త్వరలోనే రైతు భరోసా విధి విధానాలు ప్రకటిస్తామన్నారు. ఆయిల్ ఫార్మ్ పంటను ప్రోత్సహించాలని కోరారు.

# అడవిని ఆధారంగా చేసుకుని బతికే కుటుంబాలు మావి

## మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ ప్రభుత్వం పోడు భూముల చట్టాల ద్వారా ఎస్టీలకు 2006లో లబ్ధి చేకూర్చిందని మంత్రి సీతక్క తెలిపారు. శాసనసభలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆమె మాట్లాడారు. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస నేతలు ఎస్టీలకు ఏమీ చేయలేదని విమర్శించారు. పదేళ్ల పాలనలో ఎస్టీలకు ఎన్ని ఉద్యోగాలిచ్చారో... ఎంత మందికి ఇళ్లు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. తమ బడ్జెట్లో అందరికీ న్యాయం చేస్తున్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఎస్టీలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదని సీతక్క విమర్శించారు. సీతక్క తల్లిదండ్రుల పోడుభూములపై సభలో భారాస ఎమ్మెల్యే ప్రశ్నించగా ఆమె స్పందించారు. చట్టప్రకారమే వారికి పోడుభూముల హక్కు వచ్చిందన్నారు. ఈరోజు కూడా తన తండ్రి అడవిలో పని చేసుకుంటున్నారని చెప్పారు. అడవిని ఆధారంగా చేసుకుని బతికే కుటుంబాలు తమవని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎంతో మంది ప్రజాప్రతినిధులు రైతుబంధు తీసుకుంటున్నారని చెప్పారు. కానీ తాను ఒక ఆదివాసీ అయినందుకే తన తల్లిదండ్రుల పోడుభూముల హక్కులపై భారాస నేతలు పదేపదే ప్రశ్నిస్తున్నారని విమర్శించారు.

# లక్షన్నర రుణ మాఫీ చేయడం శుభ పరిణామం

## బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః లక్షన్నర రుణ మాఫీ చేయడం శుభ పరిణామమని బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన అసెంబ్లీలో మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. తొందర్లోనే మిగతా వారికి కూడా రుణ మాఫీ చేయాలన్నారు. రైతులకు ఇబ్బంది కలుగకుండా ధాన్యం కళ్ళాల వద్దే కొనాలని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో రెవెన్యూ డిపార్ట్మెంట్ చాలా దరిద్రంగా తయారైందని, ధరణి వల్ల భూముల్లో గందరగోళం ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. అందులో మార్పులు చేయాలంటే కలెక్టరేట్ దగ్గరికి వెళ్ళాలని, ధరణి సమస్యను తొందర్లోనే కొలిక్కి తేవాలన్నారు వెంకటరమణ రెడ్డి. రిటైర్మెంట్ కి దగ్గరలో ఉన్న కుటుంబ సభ్యులకు తిరిగి ఉద్యోగం ఇవ్వాలని, పంచాయతీల్లో కింది స్థాయి ఉద్యోగులు చాలా కీలకమన్నారు. అంతేకాకుండా..'గ్రామీణ ప్రాంతాల్లో కింది స్థాయి ఉద్యోగులను నియమించాలి. ప్రభుత్వ స్కూల్స్ కి కొత్త బిల్డింగ్స్ కట్టాలి. ప్రయివేట్ స్కూల్స్ దీటుగా ప్రభుత్వ స్కూల్స్ ను తీర్చి దిద్దాలి. నాకు ఒక ప్రైవేట్ స్కూల్ అవసరమైతే దాన్ని మూసివేసేందుకు నేను సిద్ధం. సీఎం కుమారుడి నుంచి బంట్రోతు కొడుకు వరకు ప్రభుత్వ స్కూల్స్ లో చదవాలనే ఆలోచన వచ్చే విధంగా ప్రభుత్వ స్కూల్స్ తయారు చేయాలి. 317, 46 జీవో లపై ప్రభుత్వం పునరాలోచన చేయాలి. మాజీ ఎమ్మెల్యే లకు సెక్యూరిటీ తీసేశారు. వారికి తిరిగి గన్ మెన్ లను కేటాయించాలి. రాజకీయాలకు అతీతంగా ఉద్యమకారులకు కూడా సెక్యూరిటీ ఇవ్వాలి. అసెంబ్లీ మార్గదర్శకంగా నడవాలి. అసెంబ్లీ నడుస్తుంటే సభ సంస్కారాలు పాటించాలి. సభ్యుడు చెప్పేది అందరూ వింటే మాట్లాడే వ్యక్తికి ఉత్సాహం వస్తది. నేను ఎంఎల్ఏ అవ్వడం కాస్త ఆలస్యం అయ్యింది. నేను వంకర తోవలో గెలవాలి అంటే ఎప్పుడో ఎంఎల్ఏ అయ్యేవాడిని. సైటైర్లు నేను కూడా వేయగలను. కానీ అది నా సంస్కృతి కాదు. ఇక్కడ మాట్లాడే అవకాశం రానందున మీడియాలో పాయింట్ లో సభ గురించి మాట్లాడాను.' అని ఎమ్మెల్యే వెంకట రమణరెడ్డి అన్నారు.

# సుదీర్ఘ ప్రసంగాలు వద్దు సూటిగా సబ్జెక్ట్ చెప్పండి

## స్పీకర్ గడ్డం ప్రసాద్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ బడ్జెట్ సమావేశాలు మంగళవారం తిరిగి ప్రారంభమయ్యాయి. స్కిల్ యూనివర్సిటీ బిల్లును మంత్రి శ్రీధర్బాబు శాసనసభలో ప్రవేశపెట్టారు. మరో 19 పద్దులపై చర్చ కొనసాగుతోంది. వ్యవసాయం, సహకార, నీటిపారుదల, ఆర్‌అండ్బీ, పంచాయతీరాజ్, రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, గృహనిర్మాణం, పౌర సరఫరాలు, పశుసంవర్ధక, పర్యాటక, క్రీడాశాఖల పద్దులపై చర్చిస్తున్నారు. సోమవారం నాటి సమావేశాలు మంగళవారం ఉదయం 3.15 గంటల వరకు జరిగాయని ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్కుమార్ ప్రస్తావించారు. నిన్నటిలా సుదీర్ఘ ప్రసంగాలు చేయవద్దని సభ్యులకు విజ్ఞప్తి చేశారు. సబ్జెక్టునే మాట్లాడాలని కోరారు. సోమవారం విద్యుత్ అంశంపై శాసనసభలో వాడీవేడి చర్చ జరిగిన విషయం తెలిసిందే.



# ఇద్దరూ.. ఇద్దరే



- మా రూటే సపరేటు అంటున్న అధినేతలు
- ఒక్కరోజు.. తళుక్కున మెరిశారు.. మాయమయ్యారు
- సభ బయటే హడావుడి.. రచ్చరచ్చ
- మరో 6 నెలల వరకు సభకు రానట్టేనా..?

తెలుగు రాష్ట్రాల్లో ప్రతిపక్ష అధినేతల వ్యవహార శైలి పొలిటికల్ సర్కిళ్లలో హాట్ టాపిక్‌గా మారింది. మొక్కుబడిగా ఒకరోజు అలా వచ్చి.. ఇలా వెళ్లిపోవడం.. వెనుక ఏదైనా వ్యూహం ఉందా.. లేక అధికార పక్షాన్ని ఎదిరించడం కష్టమని మొహం చాటేశారో గాని.. ఇంటా బయటా.. దీనిపై దుమారం రేగుతోంది. అధికార పక్షం సభ్యులు సంధిస్తున్న ప్రశ్నలకు కౌంటర్లు వేయలేక ఏపీలో వైసీపీ, తెలంగాణలో బీఆర్ఎస్ శ్రేణులు అయోమయంలో దిక్కులు చూస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. పార్టీ శ్రేణుల్లో జవసత్వం నిలిపేలా చర్యలు తీసుకోవాల్సిన అధినేతలు.. సభకు హాజరు కాకుండా.. మీడియాకే పరిమితం కావడం ప్రతిపక్ష శ్రేణుల్లో నైరాశ్యంలో పడేస్తుండగా.. అధికార పక్షం శ్రేణుల్లో దూకుడు పెంచుతోంది. తమ శ్రేణులు లక్ష్మణ రేఖ దాటకుండా కళ్లెం వేయాల్సిన దిశలో అధికార పక్షాలు ఆలోచిస్తున్నట్లు కనిపిస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ పరిస్థితులపై సూర్య ప్రత్యేక కథనం..

## చీల్చి చెండాడుతానని.. దుమ్మా కొట్టిన కేసీఆర్

అసెంబ్లీలో బడ్జెట్పై చర్చకు కేసీఆర్ దుమ్మా కొట్టారు. ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతానని గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ప్రకటించిన ఆయన.. అటు తర్వాత సభకే రాలేదు. ఇంటికే పరిమితమయ్యారు. కేసీఆర్ తీరును అధికారపక్ష నేతలు కడిగిపారేశారు. చీల్చి చెండాడుతానని చెప్పిన ఆయన సభకు రాకుండా ఎక్కడకుపోయారని హరీశ్రావు, కేటీఆర్ను అధికారపక్షం నేతలు నిలదీశారు. కేసీఆర్ మమ్మల్ని ఎట్ల చీల్చి చెండాడుతాడో చూద్దామని సభకు పొద్దుగల్ల 9 గంటలకే వచ్చి కూర్చున్న అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి సెటైర్ వేశారు. సభకు రాకుండా కేసీఆర్ ఎక్కడ దాక్కున్నారని ఆయన నిలదీశారు. చీల్చి చెండాడుతానని హెచ్చరికలు చేసిన ప్రతిపక్ష నేత ఏడ పడుకున్నారని విప్ బీర్ల ఐలయ్య ప్రశ్నించారు. లాబీల్లో మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు కూడా కేసీఆర్ తీరుపై సెటైర్లు వేశారు. దీంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ముఖ్యంగా బడ్జెట్ చర్చలో పాల్గొన్న హరీశ్రావు ఒకింత ఇబ్బందికి గురయ్యారు.

### రాక రాక ఒక్కరోజు వచ్చి..!

అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినప్పటి నుంచి కేసీఆర్ సభకు రావడమే మానేశారు. ప్రతిపక్ష నేత అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని సీఎం రేవంత్, మంత్రులంతా పలుమార్లు ప్రశ్నించడంతో ఎట్టకేలకు గురువారం కేసీఆర్ అసెంబ్లీకి హాజరయ్యారు. దీంతో బీఆర్ఎస్ నేతలు గతంలో మాదిరిగా హడావుడి చేశారు. బడ్జెట్ ప్రసంగం తర్వాత మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన కేసీఆర్.. బడ్జెట్ అంతా గ్యాస్, ట్రాష్ అని విమర్శించారు. ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతానని హెచ్చరించారు. ఆ తర్వాత ఇంటికే పరిమితమయ్యారు. తిరిగి అసెంబ్లీ సమావేశాలు శనివారం ప్రారంభమైనా కేసీఆర్ మాత్రం హాజరు కాలేదు. ప్రభుత్వాన్ని చీల్చిచెండాడుతానని చెప్పిన కేసీఆర్ మాటలు విని బీఆర్ఎస్ నేతలు కూడా.. ఇకపై తమ సారు రెగ్యులర్గా వస్తారని ఆశలు పెట్టుకున్నారు. కానీ, ఆయన కనిపించకపోయేసరికి తెల్లముఖం వేశారు. సభలో ప్రతిపక్ష నేతగా కేసీఆర్ స్థానంలో హరీశ్రావు మాట్లాడడంతో మంత్రులు, అధికార పక్ష ఎమ్మెల్యేలకు కూడా హరీశ్రావే టార్గెట్ అయ్యారు.

### మళ్లీ ఆరు నెలల దాకా కేసీఆర్ సభలో కనిపించరా?

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ది వన్డే అసెంబ్లీ ముచ్చటేనా? బడ్జెట్ రోజున సభలో కూర్చుని మమ అనిపించిన కేసీఆర్ ఇక ఇప్పట్లో సభ వైపునకు తొంగిచూడబోరా? కేవలం సాంకేతిక అవరోధాల్ని అధిగమించడానికే ఆ ఒక్క రోజు ఆయన అసెంబ్లీకి వెళ్ళారా? అంటూ కేసీఆర్ దుమ్మా కొట్టడంపై రకరకాల ఊహాగానాలు జరుగుతున్నాయి. పదేళ్ళు అధికారంలో ఉండి అంతా తానై నడిపించిన కేసీఆర్ మొదటి సారి ప్రతిపక్ష నేత హోదాలో అసెంబ్లీలో అడుగు పెట్టారు. అసలాయన సభకు వస్తారా? రారా? అన్న అనుమానాల మధ్య మొదటిసారి బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనడానికి రావడంతో సభ ప్రాంగణంలో కాస్త హడావుడి కనిపించింది. బీఆర్ఎస్ ఓడిపోయాక, కొత్త ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారానికి ముందే ఆయన ఫామ్హౌస్ జారిపడటంతో తుంటి ఎముకకు శస్త్ర చికిత్స జరిగింది. ఆ కారణంగానే కేసీఆర్ ఇంతకు ముందు సమావేశాలకు హాజరవలేదని చెప్పుకుంటూ వచ్చారు బీఆర్ఎస్ నేతలు. మొదటగా ప్రమాణ స్వీకార సెషన్కు రాలేదు, తర్వాత జరిగిన రెండవ సమావేశానికి కూడా హాజరవలేదు ప్రతిపక్ష నేత. దీంతో ఈసారి అసెంబ్లీ వైపు రారేమోనన్న డౌట్స్ కూడా వచ్చాయి కొందరికి. అసెంబ్లీ సమావేశాలకు ఈసారి కూడా రారేమోనన్న అనుమానాలను క్లియర్ చేస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టే రోజున హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగాన్ని సభలోనే కూర్చుని పూర్తిగా ఫాలో అయ్యారు. చివరి పేజీ ప్రసంగ సమయంలో బయటకు వచ్చి నేరుగా మీడియా పాయింట్ కు వెళ్లి మాట్లాడారు. ఆ తర్వాత ఇక సభవైపు చూడలేదు విపక్ష నేత. దీంతో ఆయనదంతా వన్డే ముచ్చటేనా అన్న చర్చ జరుగుతోంది రాజకీయ వర్గాల్లో.

### సినిమాలో ఒకరోజు సీఎం కాన్సెప్ట్ లా..

ఓ సినిమాలో వన్డే సీఎం కానెస్ప్టగా ఈయన కూడా వన్డే అపోజిషన్ లీడరా అన్న సెటైర్స్ సైతం పొలిటికల్ సర్కిల్స్లో వినిపిస్తున్నాయి. బడ్జెట్ రోజు సభకు రావడం ద్వారా ఒక్కసారి కూడా సభకు వెళ్లలేదన్న విమర్శలు లేకుండా చేసుకోవాలనుకున్నారా? బడ్జెట్ ప్రసంగం కాబట్టి నేరుగా తాను చేయాలనుకున్న విమర్శలు చేసేసి వెళ్ళిపోతే ఓ పనైపోతుందని అనుకున్నారా అన్న చర్చ మొదలైంది. అదే సమయంలో మరో వాదనా వినిపిస్తోంది. ఆ రోజున కేవలం బడ్జెట్ ప్రసంగమే ఉంటుంది కాబట్టి సభలో విమర్శలకు తావుండదని, అదే పూర్తిగా చర్చ జరిగే మిగతా రోజుల్లో హాజరైతే గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పొప్పులపై మాట్లాడాల్సి ఉంటుందని, తాను కూడా సమాధానం చెప్పాల్సి వస్తుంది కాబట్టి ముఖం చాటేస్తున్నారా? అన్న ప్రశ్నలు సైతం వస్తున్నాయి.

### అందుకే అసెంబ్లీకి కేసీఆర్ వచ్చారా?

ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతానన్న కేసీఆర్ మాటలు కేవలం ప్రకటనలకే పరిమితమా? సభకు వచ్చి నేరుగా ప్రభుత్వాన్ని నిలదీసే అవకాశం లేనట్టేనా అని రాజకీయ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. అందరూ ఇలా ఆలోచిస్తున్నారు గానీ అసలాయన జస్ట్ టెక్నికాలిటీ కోసమే ఒక్కరోజు సభకు వచ్చి వెళ్ళారన్న ఇంకో వాదన కూడా వినిపిస్తోంది. రూల్స్ ప్రకారం చూస్తే ప్రతి సభ్యుడు ఆరు నెలల్లో ఒక్కసారి అయినా అసెంబ్లీకి హాజరవ్వాలి. లేదంటే అందుకు తగిన సహేతుకమైన కారణాలను చూపించాల్సి ఉంటుంది. ఇప్పుడు కేసీఆర్ కూడా ఆ సాంకేతికమైన అవరోధాన్ని అధిగమించడం కోసమే ఒక్క రోజు ఇలా వచ్చి అలా వెళ్లారా అని విశ్లేషించే వాళ్ళు సైతం ఉన్నారు. ఇప్పుడాయన ఒక్కసారి వచ్చి వెళ్లారు కాబట్టి మరో ఆరు నెలల పాటు వెసులుబాటు ఉంటుంది. మరి ఆయన ఆ వెసులుబాటును వాడుకుంటారా? లేక సభకు వచ్చి చర్చల్లో పాల్గొని ప్రజా సమస్యలపై గళం విప్పుతారా అని ఆసక్తిగా చూస్తున్నాయి రాజకీయ వర్గాలు.



ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ తన ప్రమాణ స్వీకారం తరువాత వరుసగా అసెంబ్లీకి దుమ్మా కొట్టారు. సోమవారం ప్రారంభమైన ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తొలి రోజు వచ్చి.. హడావుడి చేసిన జగన్.. తర్వాత..నుంచి రాలేదు. ఆ వెంటనే ఢిల్లీలో ధర్నా ఉందంటూ.. అక్కడకు వెళ్లిపోయారు. తనతో పాటు తన పార్టీ ఎమ్మెల్యేలను కూడా తీసుకువెళ్లిపోయారు. ఢిల్లీలో కార్యక్రమాన్ని ముగించుకుని.. గురువారం ఉదయమే తాడేపల్లికి చేరుకున్నా ఆయన సభకు రాకపోవడం గమనార్హం. సభలో శాంతి భద్రతలపై శ్వేత పత్రం విడుదల చేస్తారన్న విషయం తెలిసి కూడా.. తన వారిని కూడా పంపించకుండా.. కాలక్షేపం చేశారన్న అపప్రద మూటగట్టుకున్నారు. తాడేపల్లిలోని తన నివాసంలో పార్టీ నాయకులతో భేటీ అయిన.. జగన్.. ధర్నా జరిగిన విధానంపై చర్చించారు. మున్ముందు చేపట్టే కార్యక్రమాలపై వారితో సూచనలు, సలహాలు పంచుకున్నారు మినహా ఎక్కడా అసెంబ్లీ విషయంపై కనీస ప్రస్తావన లేకపోవడం హాట్ టాపిక్ గా మారింది. జగన్ కనుక సభకు వచ్చి ఉంటే.. ఆయన వాయిస్ వినిపించేందుకు అవకాశం ఉండేది. మరోవైపు.. ప్రభుత్వం కూడా శ్వేతపత్రాలతో హడావుడి చేస్తున్న నేపథ్యంలో జగన్ సభకుదుమ్మా కొట్టడం.. తన వారిని కూడా.. దుమ్మా కొట్టించడంతో సభలో చెబుతున్నవన్నీ కూడా.. వాస్తవాలేనని ప్రజలు విశ్వసించే అవకాశం మెండుగా ఉంటుంది. మరి.. ఇదే జరిగి.. ప్రజలు వాటిని విశ్వసిస్తే.. జగన్కు సొంత ఇమేజ్ మరింత దెబ్బతినే అవకాశం పెరుగుతుందని అంటున్నారు పరిశీలకులు. మరోవైపు శాసన మండలిలో బలం ఎక్కువగా ఉన్నప్పటికీ.. వైసీపీ ఎమ్మెల్సీలు మండలికి కూడా రావడం లేదు. తొలి రోజు మాత్రమే వచ్చిన ఎమ్మెల్సీలు మరుసటి రోజు నుంచి గుడ్ బై చెప్పినట్టుగా వ్యవహరిస్తున్నారు. దీంతో వీరు కూడా.. లేక మండలి బోసిపోయినట్టు అయిపోయింది. ఉన్న 15 మంది ఎమ్మెల్సీలతోనే మండలి నడుస్తోంది. మంత్రులు తమ ప్రసంగాలను వారికే వినిపిస్తున్నారు. ఇలా అటు శాసన సభకు, ఇడు మండలికీ రాకపోవడంతో వైసీపీ ప్రాభవం మరింత తగ్గే ప్రమాదం ఉందని అంటున్నారు పరిశీలకులు. అధికారపక్షంతో పోల్చుకుంటే విపక్షాలకు ఈ సమావేశాలు మంచి అవకాశంగా భావించాల్సి ఉంటుంది. రాష్ట్రప్రభుత్వ పాలనపై తమకున్న అభ్యంతరాలు, రాష్ట్రంలో సమస్యలను సభ దృాష్టికి తీసుకురావడంతో పాటు.. గవర్నర్ ప్రసంగంలోని అంశాలపై తమ అభ్యంతరాలను తెలియజేయవచ్చు. కానీ వైసీపీ అధినేత జగన్ ఈ సమావేశాలకు దుమ్మా కొట్టేందుకు ప్లాన్ చేసుకుని రాలేదన్న ప్రచారం జరుగుతోంది.

### వ్యూహంలో భాగమా..? వద్దనుకున్నారా..?

ప్రజల సమస్యలను చర్చించి.. పరిష్కారా మార్గాలు కనుక్కోవడం, ప్రజలకు నష్టం చేసే నిర్ణయాలను ఉపసంహరించుకుని.. రాష్ట్రం, దేశానికి ప్రయోజనం చేకూర్చే నిర్ణయాలను తీసుకునే వేదికలు చట్టసభలు.. ప్రజలు ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా ఎన్నుకుని తమ ప్రతినిధులుగా చట్టసభలకు పంపిస్తారు. ప్రజలకు సంబంధించిన ప్రతి సమస్యను ప్రభుత్వం దృాష్టికి తీసుకెళ్లేందుకు విపక్షాలకు అసెంబ్లీ సమావేశాలు ఎంతగానో ఉపయోగపడతాయి. రాష్ట్రం మొత్తం అసెంబ్లీ సమావేశాల్లో ఏం జరుగుతోంది.. తమ ఎమ్మెల్యే ఏం మాట్లాడుతున్నారనేది ఎంతో ఆసక్తిగా చూస్తూ ఉంటారు. వాస్తవానికి ఇటీవల కాలంలో అసెంబ్లీలో ప్రజాసమస్యల కంటే ప్రభుత్వం చేసిన గొప్పలు చెప్పుకుని.. తమ రాజకీయ ప్రత్యర్థులను తిట్టడానికి అసెంబ్లీని వేదికగా చేసుకోవడం గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కనిపించింది.

విపక్షాలను గౌరవించకపోవడం, ప్రజల సమస్యలను ప్రస్తావిస్తే మైక్ కట్ చేయడం వంటి సందర్భాలు గతంలో ఏపీ అసెంబ్లీలో ఉన్నాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో టీడీపీ కూటమి భారీ మెజార్టీ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. అధికారపక్షానికి మినహిస్తే ఏ పార్టీకి కనీసం ప్రతిపక్ష హోదా దక్కలేదు. విపక్షాన్ని గౌరవించాలనే ఉద్దేశంతో టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రతిపక్ష హోదా లేకపోయినా.. వైసీపీ అధినేత జగన్ను గౌరవించాలని.. ఎట్టి పరిస్థితుల్లో వైసీపీ ఎమ్మెల్యేలను సభలో అవమానించవద్దని సీఎం చంద్రబాబు తన పార్టీ ఎమ్మెల్యేలకు సూచించారు. అయినప్పటికీ వైసీపీ అధినేత జగన్ ప్రస్తుతం జరుగుతున్న ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో మొదటి రోజు కనిపించారు. తరువాత సభకు హాజరుకాలేదు.

### ప్రతిపక్ష హోదా కోసం కోర్టులో జగన్ పిటిషన్.. విచారణ వాయిదా

ప్రతిపక్ష హోదా కోసం కోర్టులో జగన్ పిటిషన్.. విచారణ వాయిదా ఏపీ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత హోదా కోసం వైకాపా అధ్యక్షుడు జగన్ వేసిన పిటిషన్పై విచారణను హైకోర్టు మూడు వారాలకు వాయిదా వేసింది. ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలని ఇప్పటికే స్పీకర్ను కోరినట్లు జగన్ తరఫు న్యాయవాది కోర్టుకు వివరించారు. ఈ మేరకు వివరాలు ఇవ్వాలని స్పీకర్ కార్యదర్శి, అసెంబ్లీ కార్యదర్శికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది.

### ఆన్ రికార్డుల్లో వదిలేసి.. మీడియా కోసం హడావుడి

ఈనెల 22న అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం రెండు విలువైన బిల్లులపై చర్చ జరిగింది. అయితే సభలో వైసీపీ ఎమ్మెల్యేలు కనిపించలేదు. ఆంధ్రప్రదేశ్లో శాంతి, భద్రతలు క్షీణించాయంటూ ఢిల్లీలో ధర్నాకు వెళ్లిపోయారు. ఏదైనా సమస్యను ప్రభుత్వం దృాష్టికి తీసుకెళ్లాలన్నా, నిరసన రూపంలో తెలియజేయాలంటే అసెంబ్లీ సమావేశాలను వేదికగా చేసుకోవచ్చు. సమావేశాలకు హాజరై ఏదైనా ఒక అంశంపై తాము నిరసన తెలుపుతున్నామని స్పీకర్కు తెలియజేసి సభ నుంచి వాకౌట్ చేయ్యొచ్చు. ఇది సభ రికార్డుల్లో నమోదవుతుంది. అలా కాకుండా అందివచ్చిన అవకాశాన్ని వదులుకుని జగన్ ఢిల్లీలో ధర్నా చేయడంపై సొంత పార్టీ నేతల్లోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. రాష్ట్రంలో శాంతి,భద్రతలపై చర్చించాలని వైసీపీ సభలో స్పీకర్ను కోరవచ్చు. వివిధ మార్గాల ద్వారా తమకు ఉన్న హక్కులను ఉపయోగించుకుని సభ ముందుకు ఆ విషయాన్ని తీసుకురావచ్చు. ప్రశ్నోత్తరాల సమయంలో సంబంధిత శాఖ మంత్రులను అడగవచ్చు. కానీ అసెంబ్లీలో చర్చించకుండా జగన్ సమావేశాలకు దూరంగా ఉండిపోయారు.

### తప్పించుకున్నారా..

అసెంబ్లీలో ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు, విజయవాడ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు బిల్లులపై చర్చ జరిగింది. అధికారంలోకి వస్తే రద్దు చేస్తామని ఎన్నికల సమయంలో టీడీపీ హామీ ఇచ్చింది. అదే సమయంలో వైసీపీ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ను సమర్థించుకుంది. శాసనసభలో వైసీపీ తన వాదనను వినిపించడానికి వచ్చిన అవకాశాన్ని ఓ విధంగా జారవిడుచుకున్నట్లైంది. వైసీపీ శాసనసభ్యులు అసెంబ్లీకి హాజరైతే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దును సమర్థిస్తున్నారో.. వ్యతిరేకిస్తున్నారో తెలియజేయాల్సి ఉండేది.

విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో, 9391618181



సూర్య
విజయవాడ
బుధవారం
31 జూలై 2024





# భారత హాకీ జట్టుకు రెండో విజయం

● ఒలంపిక్స్‌లో భారత పురుషుల హాకీ జట్టు సంచలనం ● 2-0 గోల్స్ తేడాతో ఐర్లాండ్‌ను ఓడించిన భారత్ ● పెనాల్టీ కార్నర్, పెనాల్టీ స్ట్రోక్‌లను గోల్స్‌గా మలచి.. ● కీలక విజయాన్ని అందించిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్

పారిస్: పారిస్ ఒలంపిక్స్ లో భారత పురుషుల హాకీ జట్టు రెండో విజయాన్ని నమోదు చేసింది. 2-0 గోల్స్ తేడాతో ఐర్లాండ్ను ఓడించింది. దీంతో పూల్-బిలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంది.

పెనాల్టీ కార్నర్, పెనాల్టీ స్ట్రోక్లను గోల్స్గా మలచి.. కెప్టెన్ హర్మన్ప్రీత్ సింగ్ జట్టుకు కీలక విజయాన్ని అందించాడు. తొలి మ్యాచ్లో భారత్.. న్యూజిలాండ్ను 2-1తో ఓడించిన సంగతి తెలిసిందే. రెండో మ్యాచ్ను అర్జెంటీనాతో 1-1తో డ్రాగా ముగించింది. తదుపరి మ్యాచులు బెల్జియం, ఆస్ట్రేలియాతో ఆడనుంది.

# భారత్ ఖాతాలో మరో పతకం

● పారిస్‌లో రెండో పతకం సాధించిన మను బాకర్ ● ఒకే ఒలంపిక్స్‌లో 2 మెడల్స్‌తో సరికొత్త చరిత్ర సృష్టించిన మను బాకర్ ● స్వాతంత్ర్యం తర్వాత ఘన చరిత్ర సాధించిన తొలి భారత అథ్లెట్ మను ● 13 సిరీస్‌లు సాగిన ఉత్కంఠ పోరులో మను-సరబ్‌జ్యోత్ జోడీ పైచేయి

పారిస్: పారిస్ ఒలింపిక్స్లో మను భాకర్ చరిత్ర సృష్టించింది. ఆమె పిస్టల్ నుంచి పేల్చిన బుల్లెట్ భారత్కు మరో పతకం సాధించడంలో సహాయపడింది. దీంతో భారత్ పతకాల సంఖ్య 2కి పెరిగింది. ఒకే ఒలింపిక్స్లో రెండు పతకాలు సాధించిన తొలి భారతీయ అథ్లెట్గా కూడా మను భాకర్ నిలిచింది. మను భాకర్ తన భాగస్వామి సరబ్జోత్ సింగ్తో కలిసి భారత్కు రెండో పతకాన్ని అందించింది. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్ టీమ్ ఈవెంట్ కాంస్య పతక పోరులో మను-సరబ్జోత్ 16-10తో కొరియా జోడీని ఓడించారు.

**ఒకే ఒలింపిక్స్లో 2 పతకాలు సాధించిన తొలి భారతీయురాలిగా రికార్డ్..** అంతకుముందు, జులై 28న పారిస్ ఒలింపిక్స్లో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ సింగిల్స్ ఈవెంట్లో మను భాకర్ కాంస్య పతకాన్ని అందుకుంది. పారిస్లో సాధించిన తొలి కాంస్యంతో మను పతకాల పట్టికలో భారత్ ఖాతా తెరిచింది. పారిస్లో తొలి విజయం సాధించిన 48 గంటల తర్వాత ఇప్పుడు మను భాకర్ మరో కాంస్యం సాధించి చరిత్ర సృష్టించింది. అలాగే మొత్తంగా రెండు ఒలింపిక్ పతకాలు సాధించిన మూడో భారత అథ్లెట్గా ఘనత సాధించింది. రెజ్లర్ సుశీల్, షట్లర్ సింధు గతంలో రెండు ఒలంపిక్ మెడల్స్ సాధించారు. స్వాతంత్ర్యానికి ముందు భారత్ తరవున నార్మన్ ప్రిచార్డ్ ఒకే ఒలంపిక్స్లో రెండు పతకాలు సాధించాడు. 1900 ఒలంపిక్స్లో 200 మీటర్ల పరుగు, 200 మీటర్ల హార్డిల్స్లో నార్మన్ రజతాలు దక్కించుకున్నాడు. అయితే నార్మన్ బ్రిటన్కు చెందిన పౌరుడు. మనుతో కలిసి మిక్స్ టీమ్ విభాగంలో కాంస్యం దక్కించుకున్న సరబ్జోత్ సింగ్కు ఇదే తొలి ఒలింపిక్ మెడల్. వీరిద్దరూ కలిసి దక్షిణ కొరియా ద్వయాన్ని నిలువరించారు. 13 సిరీస్లు పాటు సాగిన ఈ పోరు ఉత్కంఠ రేపింది. మొదట్లో దక్షిణ కొరియా పైచేయి సాధించింది. ఆ తర్వాత భారత షూటర్లు పుంజుకున్నారు. కాంస్య పతకం సాధించారు.

**పారిస్లో మను-సర్బోత్ జోడీ అద్భుతం..** జులై 29న జరిగిన 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్ టీమ్ ఈవెంట్ కాంస్య పతక మ్యాచ్కు మను భాకర్, సరబ్జోత్ సింగ్ అర్హత సాధించారు. వీరిద్దరూ క్వాలిఫికేషన్ రౌండ్లో 20 పర్ఫెక్ట్ షాట్లు చేసి 580 పాయింట్లు సాధించారు.

**టోక్యో వైఫల్యానికి పారిస్లో చెక్ పెట్టేసిన మను భాకర్..** మను భాకర్ పారిస్లో రెండో ఒలింపిక్స్ ఆడుతోంది. అంతకుముందు ఆమె టోక్యోలో ఒలింపిక్ అరంగేట్రం చేసింది. అక్కడ ఖాళీ చేతులతో తిరిగి రావాల్సి వచ్చింది. టోక్యోలో మను భాకర్ వైఫల్యానికి కారణం ఆమె పేలవమైన ఆట కాదు. తన పిస్టల్లో సాంకేతిక లోపంతో విఫలమైంది. టోక్యోలో వైఫల్యం తర్వాత, మను చాలా విమర్శలను ఎదుర్కోవలసి వచ్చింది. కానీ, మను భాకర్ పారిస్ నుంచి ఖాళీ చేతులతో తిరిగి రాకపోవడం విశేషం. తనతో పాటు పారిస్ ఒలింపిక్స్లో భారత్కు పతక ఖాతా తెరిచింది.





## ఫుట్‌బాలర్ అవుదామని కలలుకన్నా

● షూటింగ్‌లో ఒలంపిక్ పతకం కొట్టిన సరబ్‌జ్యోత్ సింగ్ ● 3రోజుల క్రితం ఓటమితో కుంగదీసినా పోరాటం వీడని సరబ్‌జ్యోత్ ● గగన్నారంగ్, విజయ్ కుమార్ తర్వాత పతకం సాధించిన మూడో భారత షూటర్ ● గగన్ పతకం సాధించిన 12 ఏళ్ల తర్వాత అదే తేదీన విజయం సాధించిన సరబ్‌జ్యోత్

పారిస్: మూడ్రోజుల క్రితమే ఒలింపిక్ 10 మీటర్ల ఎయిర్ పిస్తోల్ విభాగం తుది పోరులో బెర్త్ను వెంట్రుక వాసిలో కోల్పోయాడు.. కానీ, పోరాటపటిమ వీడలేదు. అవకాశం ఉన్న మిక్స్ విభాగంపై పూర్తిగా దృష్టిపెట్టాడు. చివరికి అనుకున్నది సాధించాడు. నేడు మను-సరబజ్యోత్ జోడీ దక్షిణ కొరియా జట్టును 16-10 తేడాతో ఓడించి భారత్కు రెండో పతకాన్ని అందించింది. సరబ్జ్యోత్ సింగ్ ఈ విభాగంలో గగన్నారంగ్, విజయ్ కుమార్ తర్వాత పతకం సాధించిన మూడో భారత షూటర్గా నిలిచాడు. కచ్చితంగా గగన్ నారంగ్ కాంస్య పతకం గెలిచిన 2012 జులై 30 నాటి నుంచి 12 ఏళ్ల తర్వాత అదే తేదీన విజయం సాధించడం విశేషం.

**ఫుట్బాలర్ అవుదామని..** హరియాణలోని అంబాలా సమీపంలోని ధేన్ గ్రామానికి చెందిన జతీందర్ సింగ్-హర్దీప్ కౌర్ దంపతులకు సరబ్జ్యోత్ సెప్టెంబర్ 2001న జన్మించాడు. తండ్రి రైతు. చిన్నప్పటి నుంచి ఫుట్బాలర్ కావాలని సరబ్జ్యోత్ కలలు కన్నాడు. కానీ, అతడి లక్ష్యాలు వేగంగా మారిపోయేవి. 13 ఏళ్ల వయస్సులో ఒక సారి సమ్మర్ క్యాంప్లో పిల్లలు పేపర్ టార్గెట్లను గురిపెట్టడం చూసి పిస్తోల్ షూటింగ్పై ఆసక్తి పెంచుకొన్నాడు. ఆ తర్వాత మెల్లగా ఆ దిశగా మళ్లాడు. తొలుత ఇది ఖరీదైన క్రీడ కావడంతో తల్లిదండ్రులు ప్రోత్సహించేందుకు సంకోచించారు. కానీ, సరబ్జోత్ వారికి నచ్చజెప్పాడు. ఇక వారు బిడ్డ ఆసక్తిని కాదనలేకపోయారు. తొలుత జిల్లా స్థాయిలో రజత పతకం సాధించడంతో కుమారుడిలో ప్రతిభ ఉందని గుర్తించారు. ఈ విజయం అతడి జీవితాన్ని మార్చింది. అభిషేక్ రాణా పర్యవేక్షణలో ప్రొఫెషనల్ కోచింగ్ మొదలైంది. చండీగఢ్ డీఏవీ కళాశాలలో సరబ్జ్యోత్ చదువుకొన్నాడు. అతడి శిక్షణ మొత్తం అంబాలాలోని ఏఆర్ షూటింగ్ అకాడమీలో జరిగింది. 2019 జూనియర్ వరల్డ్ ఛాంపియన్ షిప్లో స్వర్ణ పతకం సాధించడంతో సీనియర్ ర్యాంకింగ్స్లోకి అడుగుపెట్టాడు. అంతేకాదు వ్యక్తిగత విభాగం, మిక్స్ టీమ్ విభాగంల్లో రజత పతకాలను అందుకొన్నాడు. అదే ఏడాది దోహాలో జరిగిన ఆసియా ఛాంపియన్ షిప్లో కూడా బంగారు పతకం లభించింది.

## షూటింగ్ వదిలేద్దామనుకున్నా

● టర్నింగ్ పాయింట్ చెప్పిన మను బాకర్
● కోచ్ చెప్పిన మాటలు బలమైన ప్రభావం చూపాయి
● స్కోర్ కోసం స్క్రీన్ వైపు ఎప్పుడూ చూడలేదు
● మనసంతా షూటింగ్ పైనే లగ్నం చేసి చివరి వరకు పోరాడా
● మా ప్రదర్శన పట్ల గర్వంగా ఉంది: మను బాకర్



పారిస్: పారిస్ ఒలింపిక్స్లో స్టార్ షూటర్ మనుబాకర్ మరవురాని విజయాలను దక్కించుకుంది. ఇందుకు ఆమెను నిత్యం మోటివేట్ చేసిన మాటలేంటో చూద్దామా..! పారిస్ ఒలింపిక్స్ వేదికగా 124 ఏళ్ల రికార్డును తిరగరాస్తూ.. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత, మిక్స్ టీమ్ విభాగాల్లో పతకాలను సొంతం చేసుకొని భారత్కు మధుర విజయాన్ని అందించింది మను బాకర్. ఈ రోజు టీమ్ విభాగంలో సరబ్జోత్ సింగ్తో కలిసి కాంస్య పతకం సొంతం చేసుకున్న తర్వాత.. తన ప్రదర్శన పట్ల ఎంతో ఆనందంగా ఉందని పేర్కొంది. ఇలా రెండు రోజుల వ్యవధిలో రెండు పతకాలు సాధించిన మను ఒక దశలో షూటింగ్ను వదిలేద్దామనుకుందట. 2023 వరకు అదే ఆలోచనలో ఉందట. ఆ రోజు నా జీవితంలో టర్నింగ్ పాయింట్. 2023లో ఒకరోజు కోచ్ నాతో మాట్లాడుతూ.. జీవితంలో ఏం చేద్దామనుకుంటున్నావని అడిగారు. వెంటనే తెలియదని సమాధానం ఇచ్చాను. ఒకట్రెండు సంవత్సరాల్లో షూటింగ్ను వదిలేసి పై చదువుల కోసం విదేశాలకు వెళ్లొచ్చు అని అన్నాను. దానికి కోచ్ నుంచి వచ్చిన స్పందన ఎంతగానో మోటివేట్ చేసింది అని మనువెల్లడించారు. నవ్వు ప్రపంచస్థాయి బెస్ట్ షూటర్వని నమ్ముతున్నాను. ఇక తర్వాత నీ ఇష్టం. నిర్ణయం నీదే అని ఆ రోజు కోచ్ చెప్పిన మాటలు మనుపై బలమైన ప్రభావం చూపాయి. తొలి కాంస్యం గెలిచిన తర్వాత ఈ స్టార్ షూటర్ మీడియాతో మాట్లాడుతూ చెప్పిన మాటలివి. మరి మీరు నా స్థానంలో ఉంటే ఏం చేస్తారు..? అంటూ ఆమె వెంటనే కోచ్ను అడిగేసింది. అప్పుడు కోచ్ చెప్పిన మాటలు ఆమెలో మరింత కసిని పెంచాయి. ఒలింపిక్స్ పతకమా, ఇంకోటా అని చూడకుండా, వెనక్కి తిరిగి చూడటం మానేసి.. నా కల నెరవేరేవరకు ఈ స్థానంలో ఉండేందుకు నిర్విరామంగా శ్రమిస్తాను అని బదులిచ్చారట. ఇక పతక పోరులో మను అసలు స్కోర్ గురించి పట్టించుకోలేదు. అసలు ఆ స్క్రీన్ వైపే చూడలేదు. వచ్చేది గోల్డ్ మెడలా లేకపోతే ఎలిమినేట్ అవుతానా..? ఏదైనా కానీ అంగీకరించాలి. నాకు వచ్చిన అవకాశం పట్ల కృతజ్ఞతతో ఉండాలి.. అంటూ ఆట ఆడుతున్నంతసేపు ఆలోచన ఇలాగే ఉందని చెప్పింది మను.

**చివరివరకు పోరాడదామని అనుకున్నాం:** మను బాకర్ తాజాగా పతకం గెల్చిన తర్వాత మను బాకర్ మాట్లాడుతూ.. చాలా ఆనందంగా ఉంది. ప్రత్యర్థుల ఆటతీరును నియంత్రించలేం. మన చేతిలో ఉన్నదాని వరకే చేయ్యగలం. వంద శాతం ప్రయత్నం చేద్దాం.. చివరివరకు పోరాడదామని నిర్ణయించుకొని సరబ్జోత్, నేను బరిలో నిలిచాం. మా ప్రదర్శన పట్ల గర్వంగా ఉంది అని వెల్లడించింది. భారత దేశం బ్రిటిష్ పాలనలో ఉన్నప్పుడు 1900 ఒలింపిక్స్ అథ్లెటిక్స్లో నార్మన్ ప్రిచర్డ్ రెండు రజత పతకాలు సాధించాడు. బ్రిటీష్-ఇండియన్ అథ్లెట్ అయిన ఇతడు 1900 ఒలింపిక్స్లో భారత్కు ప్రాతినిథ్యం వహించాడు. ప్రిచర్డ్ తర్వాత ఏ భారత క్రీడాకారుడు కూడా ఒకే ఒలింపిక్స్లో రెండు పతకాలు సాధించలేదు. ఇప్పుడు ఆ ఘనతను మను సొంతం చేసుకుంది. ఇదిలా ఉంటే.. రెజ్లింగ్లో సుశీల్ కుమార్, బ్యాడ్మింటన్లో పీవీ సింధు.. వరుస ఒలింపిక్స్లో రెండు పతకాలు దక్కించుకున్నారు.



# గురి తప్పని యంగ్ బుల్లెట్

● ప్రపంచ క్రీడా వేదికపై మను బాకర్ సంచలనం ● టెన్నిస్, స్కేటింగ్, బాక్సింగ్ వంటి క్రీడలపై మక్కువ ● 14ఏళ్ల వయసులో షూటింగ్ ఎంచుకున్న మను ● షూటింగ్‌నే గురిపెట్టి సత్తా చాటిన మను బాకర్

ఢిల్లీ: టీనేజీలోనే సంచలన ప్రదర్శనతో ప్రపంచ మేటి షూటర్లలో ఒకరుగా ఎదిగిన యువ క్రీడాకారిణి మను బాకర్ ప్రపంచ క్రీడా వేదికపైనా సత్తా చాటింది. టెన్నిస్, స్కేటింగ్, బాక్సింగ్ వంటి క్రీడలపై మక్కువ ఉన్నప్పటికీ షూటింగ్పైనే దృష్టి సారించిన ఆమె.. తన నిర్ణయం విషయంలో గురి తప్పలేదని మరోసారి నిరూపించుకుంది. పారిస్ ఒలింపిక్స్లో మొన్న వ్యక్తిగత విభాగంలో కాంస్య సాధించిన మను.. తాజాగా మిక్స్ టీమ్ విభాగంలో సరబ్జోత్ సింగ్తో కలిసి భారత్కు మరో కాంస్య పతకాన్ని అందించింది. దీంతో స్వాతంత్ర్యం తర్వాత ఒకే ఒలింపిక్స్లో రెండు పతకాలు సాధించిన భారత అథ్లెట్గా ఆమె రికార్డు సృష్టించింది. బాక్సర్లు, రెజ్లర్లకు ప్రసిద్ధి చెందిన హరియాణాలో ఫిబ్రవరి 18, 2002న మను జన్మించింది. తండ్రి రామ్కిషన్ బాకర్.. వాణిజ్యనౌకలో చీఫ్ ఇంజినీర్. పాఠశాల విద్య సమయంలో టెన్నిస్, స్కేటింగ్, బాక్సింగ్లో రాణించిన మను.. మార్షల్ ఆర్ట్స్ ప్రావీణ్యం పొందింది. ఆయా విభాగాల్లో పతకాలు సాధించింది. 14 ఏళ్ల వయసులో అనూహ్యంగా షూటింగ్ను ఎంచుకుంది. 2016లో రియో ఒలింపిక్స్ ముగిసిన కొన్ని రోజులకే ఆ నిర్ణయం తీసుకుంది. వెంటనే తండ్రి రామ్కిషన్కు చెప్పిన ఆమె.. షూటింగ్ పిస్టల్ కావాలని కోరింది. మను వెన్నంటే నిలిచే ఆయన.. అంగీకరించి తక్షణమే షూటింగ్ పిస్టల్ కొనిచ్చారు. ఈ క్రమంలోనే 2017 ఆసియా జూనియర్ ఛాంపియన్షిప్లో రజతం సాధించి.. మను తొలిసారి అంతర్జాతీయ పోటీల్లో పతకం అందుకుంది.



**పతకాల పంట..** 2017లో కేరళలో నిర్వహించిన జాతీయ షూటింగ్ ఛాంపియన్షిప్లో ఏకంగా తొమ్మిది స్వర్ణాలు సాధించింది. ఒలింపియన్, మాజీ ప్రపంచ నంబర్ 1 హీనా సిద్ధూనూ ఓడించింది. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఫైనల్లో హీనా నెలకొల్పిన రికార్డు (240.8 పాయింట్లు)ను చెరిపేసి, 242.3 పాయింట్లతో తిరగరాసింది. అంతర్జాతీయ వేదికపై.. 2018 మెక్సికోలో అంతర్జాతీయ స్పోర్ట్ షూటింగ్ ఫెడరేషన్ () ప్రపంచ కప్లో అరంగేట్రం చేసింది. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఫైనల్లోకి ప్రవేశించేందుకు ఉద్దేశించిన అర్హత రౌండ్లలో జూనియర్ ప్రపంచ రికార్డును బద్దలు కొట్టింది. ఫైనల్లో ఒలింపిక్స్లో బంగారు పతక విజేత అన్నా కొరకాకి, మూడుసార్లు ప్రపంచ కప్ గెలిచిన సెలిన్ గోబెర్విల్లే, స్థానిక ఫేవరెట్ అలెజాండ్రా జవాలా వంటి హేమాహేమీలతో తలపడి.. 237.5 పాయింట్లతో స్వర్ణాన్ని చేజిక్కించుకుంది. కేవలం 16 ఏళ్లలోనే ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ కప్లో బంగారు పతకాన్ని గెలుచుకున్న అతి పిన్న వయస్కురాలిగా నిలిచింది. అదే పోటీల్లో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్ టీమ్ విభాగంలో ఓం ప్రకాశ్ మిథర్వాల్తో కలిసి రెండో స్వర్ణాన్ని గెలుచుకుంది. ఆస్ట్రేలియాలో జరిగిన 2018 కామన్వెల్త్ గేమ్స్లో మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ స్వర్ణాన్ని కైవసం చేసుకుంది. ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ ప్రపంచ కప్లో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్లో మరో స్వర్ణాన్ని గెలుచుకుంది. మిక్స్ టీమ్ ఈవెంట్లో కాంస్యం సాధించింది. అయితే.. 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్లో మాత్రం త్రుటిలో పతకం చేజారింది. 2018 ఆసియా క్రీడల్లో ఆమెకు పతకం రానప్పటికీ.. అర్జెంటీనాలోని బ్యూనస్ ఎయిర్స్లో జరిగిన 2018 యూత్ ఒలింపిక్స్ గేమ్స్లో చరిత్ర సృష్టించింది. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో స్వర్ణాన్ని గెలుచుకుని.. యూత్ ఒలింపిక్స్లో స్వర్ణం సాధించిన మొదటి భారతీయ షూటర్గా, భారత్ నుంచి మొదటి మహిళా అథ్లెట్గా నిలిచింది. 2019లో జరిగిన మూడు ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ కప్లలో మిక్స్ టీమ్ విభాగంలో బంగారు పతకాలను గెలుచుకుంది. చైనాలో జరిగిన వరల్డ్ కప్లో వ్యక్తిగతంగా, మిక్స్ టీమ్ విభాగంలోనూ స్వర్ణం సాధించింది. 2019 మ్యూనిక్ ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ కప్లో నాల్గో స్థానంలో నిలిచి.. టోక్యో ఒలింపిక్స్లో చోటుదక్కించుకుంది. 2021 దిల్లీ ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ కప్లో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్లో బంగారు, రజత పతకాలు, 25 మీటర్ల ఎయిర్ పిస్టల్లో కాంస్యం వచ్చింది. అదే ఏడాది జరిగిన టోక్యో ఒలింపిక్స్లో నిరాశే ఎదురైంది. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ క్వాలిఫికేషన్ మధ్యలో ఆమె పిస్టల్ మరమ్మతులకు గురికావడంతో.. పోటీ నుంచి బయటకు రావాల్సివచ్చింది. మరమ్మతుల అనంతరం తిరిగివచ్చినప్పటికీ..దీంతో ఫైనల్కు చేరుకోలేకపోయింది. 10 మీటర్ల పిస్టల్ మిక్స్లో ఏడో స్థానంలో నిలిచింది. 25 మీటర్ల పిస్టల్లో ఫైనల్కు చేరుకోలేకపోయింది. 2021 లిమాలో ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ వరల్డ్ ఛాంపియన్షిప్లో పతకాల పంట పండించింది. నాలుగు స్వర్ణాలు, ఒక కాంస్యం సాధించింది. 2022 కైరో ప్రపంచ ఛాంపియన్షిప్లో మహిళల 25 మీటర్ల పిస్టల్లో రజతం, 2023 హాంగ్జౌలో జరిగిన ఆసియా క్రీడల్లో స్వర్ణం గెలుచుకుంది.



**భోపాల్లో నిర్వహించిన ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్ కప్లో మహిళల 25 మీటర్ల పిస్టల్లో కాంస్యం వచ్చింది:** దక్షిణ కొరియాలో ఆసియా షూటింగ్ ఛాంపియన్షిప్స్-2023లో మహిళల 25 మీటర్ల పిస్టల్లో అయిదో స్థానంలో నిలిచి.. భారత్ తరవున పారిస్ ఒలింపిక్స్కు అర్హత సాధించింది. తాజాగా 10మీ ఎయిర్పిస్టల్లో కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది.

## కొడుకు బర్త్ డే..
## హార్దిక్ ఎమోషనల్ విషెస్

● కుమారుడితో కలిసి ఉన్న వీడియోను షేర్ చేసిన పాండ్య ● నా ప్రేమను మాటల్లో చెప్పలేను అని క్యాప్షన్ జోడించిన పాండ్య



ఢిల్లీ: టీమ్ఇండియా ఆల్రౌండర్ హార్దిక్ పాండ్య తన కుమారుడు అగస్త్యకు ఎమోషనల్గా బర్త్ డే విషెస్ చెప్పాడు. హార్దిక్, నటాషా స్టాంకోవిచ్లకు జులై 30 2020న అగస్త్య జన్మించాడు. కుమారుడితో కలిసి ఉన్న వీడియోను హార్దిక్ సోషల్ మీడియాలో పంచుకున్నాడు. దానికి ప్రతిరోజు నన్ను నీతోనే ఉంచుకో. అల్లరిలో నా భాగస్వామికి పుట్టినరోజు శుభాకాంక్షలు. నా మనసంతా నువ్వే ఉన్నావు. నా ప్రేమను మాటల్లో చెప్పలేను అనే క్యాప్షన్ జోడించాడు. ఈ వీడియోలో తండ్రీకొడుకులు చాలా ఆనందంగా కనిపించారు. హార్దిక్ ఏరకమైన యాక్షన్స్ చేశాడో వాటిని అగస్త్య అనుకరించాడు. తాము విడాకులు తీసుకోనున్నట్లు ఇటీవల హార్దిక్ పాండ్య, నటాషా స్టాంకోవిచ్ సామాజిక మాధ్యమాల వేదికగా ప్రకటించిన సంగతి తెలిసిందే. నటాషా కుమారుడు అగస్త్యతో సెర్బియాలో ఉంటోంది.

## హ్యాట్రిక్ పతకంపై మను బాకర్ కన్ను

● ఆగస్టు 2న 25 మీటర్ల ఎయిర్ పిస్టల్ షూటింగ్ ఈవెంట్ ● మను బాకర్‌పై భారీ అంచనాలు ● బలమైన పోటీదారుగా పరిగణిస్తున్న అథ్లెట్లు



పారిస్: ఒలంపిక్స్లో భారత మహిళా షూటర్ మను బాకర్ రికార్డు సృష్టించింది. ఒకే ఒలింపిక్స్లో 2 పతకాలు సాధించిన తొలి భారతీయ అథ్లెట్ గా మను బాకర్ చరిత్ర పుటల్లోకి ఎక్కింది. మొదట మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో భారత్కు కాంస్య పతకాన్ని అందించిన ఆమె మంగళవారం (జులై 29) సరబ్జోత్ సింగ్తో కలిసి టీమ్ ఈవెంట్లో మరో కాంస్య పతకాన్ని సాధించింది. మను భాకర్ సాధించిన విజయానికి దేశం మొత్తం సంబరాలు చేసుకుంటోంది. ప్రధాని నరేంద్ర మోదీతో సహా పలువురు ప్రముఖులు ఈ షార్ప్ షూటర్ కు అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇదిలా ఉంటే మను బాకర్ ముచ్చటగా మూడో పతకం సాధించేందుకు సిద్ధమైంది. మను బాకర్ మొత్తం 3 ఈవెంట్లలో పారిస్ ఒలింపిక్స్కు అర్హత సాధించింది. ఇప్పటికే రెండు ఈవెంట్లలోనూ కాంస్య పతకంతో మెరిసిన ఆమె హ్యాట్రిక్ పతకంపై కన్నేసింది. ఆగస్టు 2న 25 మీటర్ల ఎయిర్ పిస్టల్ షూటింగ్ ఈవెంట్లో మనూ తలపడనుంది. ఆగస్టు 2న మధ్యాహ్నం 12:30 గంటలకు ఈ కీలక మ్యాచ్ ప్రారంభంకానుంది. ఈ ఈవెంట్లోనూ పతకం గెలవడానికి మను బలమైన పోటీదారుగా పరిగణిస్తున్నారు. ఒకవేళ ఇందులోనూ పతకం సాధించడంలో మనూ సఫలమైతే భారతావనికి అంతకన్నా ఆనందం మరొకటి ఉండదు.

# కళ్యాణ్ రామ్ చిత్రంలో వెయ్యి మంది ఆర్టిస్టులుతో ఇంటెన్స్ క్లైమాక్స్



హీరో నందమూరి కళ్యాణ్ రామ్ సినిమా క్లైమాక్స్ షూటింగ్ తాజాగా పూర్తయింది. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్న సినిమాలోని ఈ క్రూషియల్ పార్ట్ హైదరాబాద్ శివార్లలో ప్రత్యేకంగా వేసిన సెట్‌లో ముప్పై రోజుల పాటు చిత్రీకరించారు. ఈ కీలక సన్నివేశానికి అవసరమైన డ్రమటిక్, లీనమయ్యే వాతావరణాన్ని క్రియేట్ చేయడానికి మేకర్ భారీగా ఇన్వెస్ట్ చేశారు. ఒక్క క్లైమాక్స్‌కే రూ.8కోట్లు ఖర్చు చేశారు. ఇది ఇప్పటివరకు కళ్యాణ్ రామ్ కెరీర్‌లో హయ్యస్ట్ ఖర్చు పెట్టిన క్లైమాక్స్. ఇది గ్రాండియర్, హ్యూజ్ స్కేల్ లో వుండబోతోంది. అద్భుతమైన సెట్స్ రూపొందించడంలో పేరున్న బ్రహ్మ కడలి మ్యాసీవ్ సెట్ డిజైన్ చేశారు. యాక్షన్ కొరియోగ్రఫీని రామకృష్ణ పర్యవేక్షించారు. యాక్షన్ సన్నివేశాలు, స్టంట్లు బ్రెత్ టేకింగ్ ఎక్స్ పీరియన్స్ ని అందించనున్నాయి. క్లైమాక్స్ సీక్వెన్స్‌లో ప్రముఖ తారాగణం మాత్రమే కాకుండా దాదాపు 1000 మంది ఆర్టిస్టులు షూటింగ్‌లో పాల్గొన్నారు. ఈ ఎపిసోడ్ ఫైనాన్సియల్, క్రియేటివ్ సోర్స్ లో గ్రేట్ ఇన్వెస్ట్ మెంట్ సూచిస్తోంది. సినిమా నెరేటివ్ లో ఈ పార్ట్ హైలైట్ గా వుండబోతోంది. హై-ఆక్టేన్ యాక్షన్‌తో కూడిన ఈ చిత్రంలో విజయశాంతి ఐపిఎస్ ఆఫీసర్‌గా కమాండింగ్ క్యారెక్టర్ లో తన డైనమిక్ ప్రెజెన్స్ తో ఆకట్టుకోనున్నారు.

# త్వరలో గద్దర్ అవార్డ్



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలుగు చలన చిత్ర పరిశ్రమ తీరుపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. రాష్ట్రప్రభుత్వం గద్దర్ అవార్డు ప్రతిపాదన చేసినా పరిశ్రమ నుంచి ఎటువంటి స్పందన లేకపోవ డంతో ముఖ్యమంత్రి అసహనం చెందారు. జనవరిలో ప్రతిష్ఠాత్మక నంది అవార్డులను గద్దర్ అవార్డులతో భర్తీ చేయాలనే కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని ఆయన ప్రకటించారు. ఈ కొత్త కార్యక్రమాన్ని ఎలా సమర్థవంతంగా అమలు చేయాలనే దానిపై అభిప్రాయాన్ని, సూచనలను అందించాలని రేవంత్ రెడ్డి తెలుగు చిత్ర పరిశ్రమను కోరారు. "సినీ పరిశ్రమ మౌనంగా ఉంది. తెలుగు చిత్ర పరిశ్రమలో చేసిన కృషికి, విజయాలకు గౌరవంగా గద్దర్ అవార్డులను ప్రకటించాం. సినీ పరిశ్రమ పెద్దల నుంచి ఎలాంటి స్పందన లేకపోవటం బాధాకరం" అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రముఖ తమిళ రచయిత, ఉద్యమకారుడు శివశంకర్‌కి 'విశ్వంభర డాక్టర్ సి. నారాయణరెడ్డి జాతీయ సాహిత్య పురస్కారం' ప్రదానం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఈ కామెంట్స్ చేశారు.తెలంగాణ మహాకవి జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత స్వర్గీయ డాక్టర్ సి. నారాయణ రెడ్డి జయంతి సందర్భంగా రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సినారె రచించిన "సమన్వితం" పుస్తకాన్ని ఆవిష్కరించారు.

# తిరగబడరసామీ కంటెంట్ బావుంటుంది

యంగ్ అండ్ ప్రామెసింగ్ హీరో రాజ్ తరుణ్ హీరోగా, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎ ఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'తిరగబడరసామీ'. మాల్వి మల్హోత్రా కథానాయికగా నటిస్తోంది. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్ పై మల్కాపురం శివకుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. యూత్ ని ఆకట్టుకునే రోమాన్స్ తో పాటు ఫ్యామిలీని ఆకర్షించే సెంటిమెంట్, మాస్ ని అలరించే హై వోల్టేజ్ యాక్షన్, ఎమోషనల్ ఎలిమెంట్స్ తో ఈ చిత్రాన్ని రూపొందించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, పాటలు మంచి బజ్ క్రియేట్ చేసి సినిమాపై క్యూరియాసిటీని పెంచాయి. ఈ చిత్రం ఆగస్ట్ 2న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో నిర్మాత మల్కాపురం శివకుమార్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు. ఈ ప్రాజెక్ట్ 2023లో స్టార్ట్ అయ్యింది. డైరెక్టర్ ఎ ఎస్ రవికుమార్ గారు కథ చెప్పగానే నచ్చింది. సింగిల్ సిట్టింగ్ లో ఓకే చేశాను. ఈ కథకు రాజ్ తరుణ్ యాప్ట్ గా ఉంటుందని ముందే అనుకున్నాం.



ఎవరైనా సిట్యుయేషన్ బట్టే బిహేవ్ చేస్తారు. సైలెంట్‌గా వున్న పర్సన్ ని వైలెంట్ గా మార్చేది సిట్యుయేషనే. ఈ కథలో కూడా అలాంటి సిట్యుయేషన్ వుంటుంది. ఒక మామూలు కుర్రాడిని తన లైఫ్ లో వచ్చే సిట్యుయేషన్స్ ఎలా మార్చాయనేది చాలా ఆసక్తికరంగా వుంటుంది. కథని ప్రకారమే వైలెన్స్ వుంటుంది. రాజ్ తరుణ్ చాలా అద్భుతంగా పెర్ఫార్ చేశారు. భార్య భర్తలు మూడు ముళ్ళ బంధానికి ఏ విధంగా కట్టుబడి ఉండాలన దానికి నిదర్శనం ఈ సినిమా. కంటెంట్ చాలా బావుంటుంది. అందరికీ నచ్చుతుంది. ఇందులో మన్నారా నెగిటివ్ ఫీమేల్ లీడ్ చేస్తుంది. సినిమా అంతా వుంటుంది. ఈ పాత్రకు తనకు యాప్ట్. ఆ పాత్రని చాలా అద్భుతంగా పోషించింది.

# 'కాలం రాసిన కథలు' రిలీజ్ డేట్ పోస్టర్

ఎం ఎం వి సాగర్ స్వీయ దర్శకత్వంలో నిర్మించిన ఆసక్తికరమైన చిత్రం కాలం రాసిన కథలు. ఈ చిత్రం రిలీజ్ డేట్ పోస్టర్ని హీరో శివాజీ గారు విడుదల చేశారు. పోస్టర్ విడుదల చేసిన అనంతరం, శివాజీ గారు మాట్లాడుతూ "ఈ చిత్రం టైటిల్ మరియు కాన్సెప్ట్ చాలా బాగున్నాయి. ఈ




చిత్రం ఘన విజయం సాధిస్తుంది" అని అభిలాషిస్తూ టీమ్ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. దర్శక నిర్మాతలు ఎం ఎం వి సాగర్ మాట్లాడుతూ, "మచిలీపట్నం పెడన పరిసర ప్రాంతాల్లో ఈ చిత్ర సింహ భాగం షూటింగ్ జరిగింది. యూత్ ఫుల్ లవ్ మరియు ఫ్యామిలీ ఎంటర్టైనర్ గారు రూపొందిన మా చిత్రం ద్వారా నూతన నటీనటులు చిత్ర పరిశ్రమకు పరిచయం అవుతున్నారు. ముఖ్యంగా ఐదు జంటల మధ్య జరిగే అద్భుతమైన సంఘర్షణలతో అన్ని వర్గాల ప్రేక్షకుల్ని మెప్పించే ట్విస్టులు ఈ సినిమాలో ఉన్నాయి. అంతే కాకుండా, సెకండ్ హాఫ్‌లో శివుడి మీద ఉండే సన్నివేశాలు ప్రేక్షలులని రక్తి కట్టిస్తాయి. ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్ మరియు సాంగ్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి.

# "లూసీ" ఫస్ట్ లుక్



ఆండాలమ్మ పిక్చర్స్ మరియు నియోన్ క్రియేషన్స్ పతాకంపై చరణ్ గోపరాజు, శశాంక్ బాలు, ప్రశాంతి ముఖ్య పాత్రధారులుగా మహదేవ్ చిరంజీవి దర్శకత్వంలో, ఆశిష్, కిరణ్, ప్రవీణ్ ఆమంచ లు సంయుక్తంగా నిర్మించిన సైకలాజికల్ త్రిల్లర్" లూసీ.' అన్ని హంగులు పూరి చేసుకున్న ఈ చిత్ర ఫస్ట్ లుక్ ను రీసెంట్ గా హైదరాబాదులో చిత్ర యూనిట్ ఆవిష్కరించింది. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొని సంయుక్తంగా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మహదేవ్ చిరంజీవి మాట్లాడుతూ " ఈ సినిమాకు నేను డైరెక్షన్ అండ్ రైటింగ్‌తో పాటు కెమెరా మెన్‌గా కూడా వ్యవహరించాను. మా సినిమాకు అన్ని చక్కగా కుదిరాయి.మా నిర్మాతలు ఆశిష్, కిరణ్ అండ్ ప్రవీణ్ ఆమంచ లు నన్ను నమ్మి, నాకు సహక రించినందుకు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. అతి త్వరలోనే టీజర్ లాంచ్ చేయడానికి సలహాలు చేస్తున్నాం. అని అన్నారు. ఆ చిత్ర నిర్మాతలు ఆశిష్ కిరణ్ ని మాట్లాడుతూ" చిరంజీవి మహదేవ్ గారు కష్టపడే తత్వం ఉన్న వ్యక్తి. సో అందుకే మేము ఆయనతో జర్నీ స్టార్ట్ చేసాం.

# 'శివం భజే'
## అన్ని అంశాలతో ఆకట్టుకుంటుంది

గంగా ఎంటర్‌టైన్మంట్స్ బ్యానర్ మీద అప్సర్ దర్శకత్వంలో అశ్విన్ బాబు హీరోగా, దిగంగనా సూర్యవంశీ హీరోయిన్‌గా నటించిన చిత్రం 'శివం భజే'. ఈ చిత్రం ఆగస్టు 1న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కానుంది. ఈ క్రమంలో ప్రమోషన్స్ స్పీడ్ పెంచారు. ఇప్పటికే రిలీజ్ చేసిన ట్రైలర్ అందరిలోనూ అంచనాలను పెంచేసింది. తాజాగా చిత్ర నిర్మాత మహేశ్వర్ రెడ్డి మూలి మీడియాతో ముచ్చటిస్తూ ఎన్నో విషయాలను పంచు కున్నారు. ఆయన చెప్పిన చిత్ర సంగతులివే.. హీరో అశ్విన్ బాబు బర్త్ డే సందర్భంగా అని ఏమీ ఈ సినిమాను ఆగస్ట్1న రిలీజ్ చేయడం లేదు. మేం ఒక డేట్ అనుకున్నాం.. అది ఆయన బర్త్ డే అయింది. అంతే కానీ మేమేదో కావాలని పుట్టిన రోజు స్పెషల్‌గా రిలీజ్ చేయాలని అయితే ప్లాన్ చేయలేదు. శివం భజే కథను ముందుగా నేను విన్నాను. నాకు చాలా నచ్చింది. విన్న వెంటనే అడ్వాన్స్ ఇచ్చాను. ఆ తరువాత ఈ కథను అశ్విన్ దగ్గరకు తీసుకెళ్లాం. ఆయనకు కూడా వెంటనే నచ్చింది. ఐదు నిమిషాల్లోనే ఓకే చెప్పేశారు.



అలా ప్రాజెక్ట్ ముందుకు కదిలింది. కథను పూర్తిగా రివీల్ చేయలేను. చాలా లేయర్స్ ఉంటాయి. ఇది ఒక జానర్‌కు మాత్రమే పరి మితం అవుతుందని కూడా చెప్పలేను. ఐదారు జానర్లు కలిసి తీసిన సిని మాలా ఉంటుంది. అన్ని రకాల అంశాలుంటాయి. అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. ట్విస్టులను అయితే ఇప్పుడు రివీల్ చేయలేను. నేను శివుడి భక్తుడ్ని కాబట్టి.. ఈ సినిమాను తీయలేదు. కథ చాలా బాగుంటుంది. శివం భజే చిత్ర విడుదలకు ఇదే సరైన సమయం అని భావించాను. డిస్ట్రిబ్యూటర్‌గానూ ఆలోచించాను. అందుకే ఈ డేట్‌ను ఫిక్స్ చేశాం. ఇక ముమ్మందు పెద్ద సినిమాలు రాబోతోన్నాయి. క్వాలిటీ, కంటెంట్ కోసం అనుకున్న దాని కంటే కాస్త ఎక్కువే బడ్జెట్ పెట్టాను. మ్యూజిక్ డైరెక్టరే ఈ చిత్రానికి హీరో. హిడింబ చూశాక ఆయన్ను తీసుకోవాలని అనుకున్నాం. అద్భుతమైన పాటలు, ఆర్‌ఆర్ ఇచ్చారు. ఈ మూవీని హైద్రాబాద్ చుట్టూనే తీశాం. కథ కూడా పూర్తిగా ఇక్కడే తిరుగుతుంది.

# 'విరాజి' తగ్గించిన టికెట్ రేట్లు



మహా మూవీస్ మరియు ఎమ్ 3 మీడియా పతాకంపై వరుణ్ సందేశ్ ప్రధాన పాత్రలో ఆద్యంత్ హర్ష దర్శకత్వంలో మహేంద్ర నాథ్ కూండ్ల నిర్మించిన చిత్రం "విరాజి". ఈ చిత్రం ఆగస్టు 2న విడుదల కానుంది. మరింత మంది ప్రేక్షకులను ఆకర్షించేందుకు అందుబాటు టికెట్ రేట్లతో "విరాజి" థియేటర్స్ లో ప్రదర్శితం కానుంది. సింగిల్ స్క్రీన్ లో 99 రూపాయలు, మల్టీప్లెక్సుల్లో 125 గా టికెట్ రేట్లు పెడుతున్నట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ వారు రెండు తెలుగు రాష్ట్రాలలో విడుదల చేస్తున్నారు. తాజాగా ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత మహేంద్రనాథ్ కూండ్ల మాట్లాడుతూ - "విరాజి" మూవీ టైటిల్ అనౌన్స్ మెంట్ జూలై 2న చేశాం. ఆగస్టు 2న రిలీజ్ అని ఆ రోజే చెప్పాను. సరిగ్గా నెల రోజులు ప్రమోషన్స్ కు పెట్టుకున్నాం. ఒక మంచి మూవీ చేశామనే నమ్మకం మా టీమ్ అందరిలో ఉంది. ఈ సినిమా ప్రమోషన్స్ కోసం విజయవాడ, గుంటూరు, రాజమండ్రి, కాకినాడ, విశాఖపట్నం వెళ్లాం. అక్కడ కాలేజీలకు వెళ్లి పబ్లిసిటీ చేశాం. స్టూడెంట్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. వైజాగ్ బీచ్ లో ప్రమోషన్స్ చేశాం. అక్కడి మీడియాతో ఇంటరాక్ట్ అయ్యాం. అందరి దగ్గర నుంచి గుడ్ ఫీడ్ బ్యాక్ రిసీవ్ చేసుకున్నాం. మన దగ్గర కూడా ఇంటర్వ్యూస్, ప్రెస్ మీట్స్ తో సినిమాకు కావాల్సినంత ప్రమోషన్ చేస్తున్నాం. ఈ మొత్తం క్రమంలో నాకు వరుణ్ గారు ఇస్తున్న సపోర్ట్ కు థాంక్స్ చెబుతున్నా. హీరో అంటే నటించి వెళ్లడమే కాదు నిర్మాతగా నా పక్కన వరుణ్ ఉంటున్నారు.

# 'మిస్టర్ బచ్చన్'లో క్యారెక్టర్ కు డబ్బింగ్ చెప్పిన భాగ్యశ్రీ బోర్సే

మాస్ మహారాజా రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్ శంకర్ మాస్ బ్లాక్ బస్టర్ కాంబినేషన్‌లో మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'మిస్టర్ బచ్చన్' ప్రేక్షకులని అల్టిమేట్ ఎంటర్ టైన్మెంట్ అందించడానికి రెడీగా ఉంది. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన పాటలు, షో రీల్, టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. తాజాగా హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే డబ్బింగ్‌ని కంప్లీట్ చేశారు. తన క్యారెక్టర్‌కు సొంతంగా డబ్బింగ్ చెప్పారు. తెలుగు తన మాతృభాష కాకపోయినప్పటికీ కష్టపడి నేర్చుకొని తన పాత్రకు సొంతంగా డబ్బింగ్ చెప్పడం అందరినీ సర్‌ప్రైజ్ చేసింది. ఆమె డెడికేషన్, ప్రొఫెషనలిజంను అందరూ ప్రశంసిస్తున్నారు.



ఇప్పటికే విడుదలైన సితార్, రెప్పల్ డప్పుల్ సాంగ్స్, టీజర్ లో తన బ్యూటీఫుల్ స్క్రీన్ ప్రజెన్స్ తో ఆడియన్స్ ని మెస్మరైజ్ చేశారు భాగ్యశ్రీ. ఇప్పుడు ఎక్కడ చూసిన భాగ్యశ్రీ ఫోటోలే వైరల్ అవుతున్నాయి. ఆమెను టాలీవుడ్ అప్ కమింగ్ క్రేజీ హీరోయిన్ అంటున్నారు. భాగ్యశ్రీ పెర్ఫార్మెన్స్ ని బిగ్ స్క్రీన్ పై చూడటానికి ఆడియన్స్ ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు.

# "తుఫాన్" స్నీక్ పీక్
## ఆగస్టు 2న థియేట్రికల్ రిలీజ్

హీరో విజయ్ ఆంటోనీ నటిస్తున్న లేటెస్ట్ మూవీ "తుఫాన్". ఈ సినిమాను ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్ పై కమల్ బోరా, డి.లలితా, బి. ప్రదీప్, పంకజ్ బోరా నిర్మిస్తున్నారు.



ఈ సంస్థ గతంలో విజయ్ ఆంటోనీ హీరోగా రాఘవన్, హత్య సినిమాలను నిర్మించింది. పొయెటిక్ యాక్షన్ ఎంటర్ టైనర్ జానర్ లో "తుఫాన్" సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు విజయ్ మిల్టన్. "తుఫాన్" సినిమాను ఆగస్టు 2న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నారు. ఈరోజు మేకర్స్ ఈ సినిమా స్నీక్ పీక్ రిలీజ్ చేశారు. "తుఫాన్" సినిమా స్నీక్ పీక్ హై వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్ తో ఆకట్టుకుంది. పోలీస్ ఆఫీసర్ ఓ హోటల్ నిర్వహిస్తున్న యువకుడిని, అతని మదర్ ను డాలీ అనే వ్యక్తి గురించి, మాల్ లో జరిగిన సంఘటన గురించి ఇంటరాగేట్ చేస్తాడు. ఆ మాల్ లో తప్పు చేస్తున్న కొందరిని కొట్టిన వ్యక్తి గురించి ప్రశ్నిస్తాడు. పోలీస్ ఆఫీసర్ తో పాటు పదుల సంఖ్యలో విలన్స్ ఆ హోటల్ కు వస్తారు. వీళ్లంతా తెలుసుకోవాలనుకుంటున్న వ్యక్తి వారి ఎదుటే నిలబడతాడు. పోలీస్ ఆఫీసర్ ముందే ఆ విలన్స్ తో ఫైట్ చేస్తాడు హీరో. స్నీక్ పీక్ లోని ఈ యాక్షన్ సీక్వెన్స్ "తుఫాన్" సినిమాలో హైలైట్ కానుంది.

# వందేమాతరం... అని అందాం ఇండియా ఫైల్స్

నిన్న హైదరాబాద్ లో బొమ్మకు మురళి గారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఇండియా ఫైల్స్ అనే సినిమా నుండి జై ఇండియా సాంగ్ విడుదల చేసారు చిత్ర యూనిట్. ఈ సినిమాలో ప్రముఖ రాజకీయ నేత అద్దంకి దయాకర్, సితార, ఇంద్రజ, సుమన్. శుభలేఖ సుధాకర్, హిమజ, రవి ప్రకాష్, జీవన్ కుమార్ వంటి నటీనటులు నటిస్తుండగా బొమ్మకు క్రియేషన్స్ బ్యానర్ పై ఈ సినిమాను బొమ్మకు మురళి గారే స్వయంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు ఆస్కార్ అవార్డు విన్నర్ ఎమ్ ఎమ్ కీరవాణి గారు సంగీతం అందిస్తుండగా, జై ఇండియా అనే సాంగ్‌కి మాత్రం ప్రముఖ సంగీత దర్శకుడు రాజ్ కిరణ్ సంగీతం అందించి, స్వరాన్ని సమకూర్చారు. ఈ వేడుకకి హాజరయిన అతిరథమహారథులు ఈ చిత్ర యూనిట్ కి తమ బెస్ట్ విషెస్ తెలిపి, పాట ఎంత పెద్ద హిట్టు అయిందో ఈ సినిమా కూడా అంత పెద్ద ఘనవిజయం సాధించాలి అని అన్నారు. ముందుగా లిఈ సినిమా కార్యనిర్వాక నిర్మాత కనక దుర్గ నాగులపల్లిలి గారు మాట్లాడుతూ, జై ఇండియా సాంగ్ వింటుంటే గూస్బుమ్స్ వస్తున్నాయి, మాకు ఈ అదృష్టం కల్పించిన రాజ్ కిరణ్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు. ఈ సినిమా కథ గద్దర్ అన్న 70 ఏళ్ల రీసెర్చ్. ఆయన జ్ఞానం అంతా ఈ సినిమా కథ ద్వారా చెప్పాలి అనుకున్నారు. దయగారు హీరో అనగానే వద్దు అన్న ప్రతి ఒక్కరు, నివ్వెర పోయేలా దయాకర్ గారు నటించారు. మౌనశ్రీ మల్లిక్ గారు చాలా గొప్ప సాహిత్యం అందించారు. కీరవాణి గారు అందించిన సంగీతం ఈ సినిమాకు ప్రాణం అని అన్నారు. బొమ్మకు మురళి గారు సమాజ మార్పు కోసం కన్న కల ఈ సినిమా. ఈ సినిమా చాలా గొప్పగా వచ్చింది. చూస్తున్న ప్రతి ఒక్కరికి నచ్చుతుంది ఖచ్చితంగా అని తెలిపారు.



# "సంతాన ప్రాప్తిరస్తు"
## స్పెషల్ పోస్టర్

విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "సంతాన ప్రాప్తిరస్తు". ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. అల్లు శిరీష్ హీరోగా "ఏబీసీడీ" సినిమా, రాజ్ తరుణ్ తో "అహ నా పెళ్లంట" అనే వెబ్ సిరీస్ రూపొందించిన దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఆయన రీసెంట్ గా మెగాస్టార్ చిరంజీవి నటించిన తెలంగాణ ప్రభుత్వ యాంటీ డ్రగ్ యాడ్ ను రూపొందించి ప్రశంసలు అందుకున్నారు. వెంకటాద్రి ఎక్స్ ప్రెస్, ఎక్స్ ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి చిత్రాలకు స్క్రీన్ ప్లే అందించిన రచయిత షేక్



దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. మ్యూజికల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా తెరకెక్కుతోంది. యంగ్ హీరో విక్రాంత్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు బర్త్ డే విశెస్ తెలియజేస్తూ "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా నుంచి స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. స్పెర్మ్ కౌంట్ పెంచుకునేందుకు హెల్దీ డైట్, మెడిసిన్స్, వ్యాయామం, యోగా, స్ట్రెస్ తగ్గించుకోవడం, బుక్స్ తో ఇన్ఫర్మేషన్ తెలుసుకోవడం..ఇలా వివిధ రకాల ప్రయత్నాలు చేస్తున్న హీరో స్టిల్‌తో డిజైన్ చేసిన పోస్టర్ ఆకట్టుకుంటోంది. ఒక కాంటెంపరరీ ఇష్యూను కథలో చూపిస్తూ వినోదాత్మకంగా "సంతాన ప్రాప్తిరస్తు" సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు సంజీవ్ రెడ్డి. ప్రస్తుతం ఈ సినిమా రెగ్యులర్ చిత్రీకరణ జరుపుకుంటోంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.